Vol. II

Book No. (3)

19th March, 1982

(Friday)

28 Phalgun, 1903 S. E.

# THE ANDHRA PRADESH

# Legislative Assembly Debates

## OFFICIAL REPORT

CONTENTS

| | | Pages |
|---|---|---|
| 1. | Oral answers to questions. ... | 1 |
| 2. | Condolence Motions on the demise of :<br>(1) Sri K. Veeranna, former M.L.A.<br>(2) Sri K. V. Ramesan,. former M.L.A. ... | 30 |
| 3. | Calleng attention matter<br>Re : Illegal allotment of large quantity of Cement to big dealers. ... | 30 |
| 4. | Government Motions :<br>Re : Constitution of the Committees on Public Accounts, Estimates and Public Undertakings. ... | 45 |
| 5. | Presentation of the Budget for 1982 (Vote on Account) ... | 47 |
| 6. | Calling attention matter<br>re Allotment of Cement to big dealers, (Contd.) ... | 76 |
| 7. | Message from the Chairman, Legislative Council. ... | 96 |
| 8. | Announcement Re : Receipt of Cut Motions. ... | 96 |

Printed and Published by the Director of Printing Government of Andhra Pradesh
at Mamatha Printers, Hyderabad.
1987

# THE ANDHRA PRADESH LEGISLATIVE ASSEMBLY DEBATES OFFICIAL REPORT

---

## Third Day of the Eleventh Session of the Andhra Pradesh Legislative Assembly

---

## ANDHRA PRADESH LEGISLATIVE ASSEMBLY

**Friday, the 19th March, 1982.**

The House met at Half Past-Eight of the Clock

(Mr. Deputy Speaker in the Chair)

## ORAL ANSWERS TO QUESTIONS.

### IRREGULAR PROMOTIONS OF DIVISIONAL ENGINEERS IN A. P. S. E. B.

21—

*8339-Sri D. K.Samara Simha Reddi, (Gadwal) :- Will the Minister for Revenue and Power be pleased to state :

(a) Whether it is a fact that juniors have been promoted as Divisional Engineers on extraneous considerations ignoring seniors who are due for promotion in A.P.S.E.B. ;

(b) Whether it is also a fact that the matter has been taken to High Court in W. P. 670/80 and that the High Court has found whole matter to be fishy and directed the A. P. S. E. B. to reconsider ; and

(c) If so, the action taken thereon ?

రెవెన్యూ మరియు విద్యుచ్ఛక్తి శాఖామంత్రి (శ్రీ ఎన్. జనార్దనరెడ్డి) :

ఎ. లేదండి.

బి. అసిస్టెంటు డివిజినల్ ఇంజనీరుగా నేరు నియామకం ద్వారా నియమితుడైన శ్రీ ఎన్.పి.ఆర్. కృష్ణమాచార్యులు ఎలక్ట్రికల్ విభాగము అసిస్టెంటు డివిజినల్ ఇంజనీరుగా పని చేస్తున్నారు. ఆయన ఎలక్ట్రికల్ డివిజినల్ ఇంజనీరుగా ప్రమోషన్‌కోసం ఒక రిట్ అర్జీని దాఖలు చేశారు. డివిజినల్ ఇంజనీరుగా (ఎలక్ట్రికల్) ప్రమోషన్‌కోసం ఆయన కేసుని పరిశీలించమని ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర విద్యుత్ సంస్థను హైకోర్టు 19-3-1981 తేదినాటి తీర్పులో ఆదేశించింది. హైకోర్టు న్యాయ సంబంధమైన వివాదాన్ని నిర్ణయించింది; ఆరోపింపబడిన విధంగా హైకోర్టు ఎట్టి అవకతవకలను కనుకొనలేదు.

---

* An asterisk before the name indicates confirmation by the Member.

సి. శాఖీయ ప్రమోషన్ సంఘపు సిఫారసులను ఆధారం చేసుకొని విద్యుత్ సంస్థ ఆయనకు డివిజినల్ ఇంజనీరుగా (ఎలక్ట్రికల్) ప్రమోషన్ ఇచ్చింది.

శ్రీ ఎన్. చంద్రమౌళి (చీరాల) : ఈ ప్రమోషన్స్ విషయంలో రూల్ ఆఫ్ రిజర్వేషన్ పాటిస్తారా ? న్యాయం జరగనప్పుడు ట్రిబ్యునల్స్‌కు వెడుతున్నారు. ట్రెబ్యునల్ చెప్పినదానికి, హైకోర్టు చెప్పినదానికి వ్యతిరేకం వున్నప్పుడు దేనిని పాటించాలి ?

శ్రీ ఎన్. జనార్ధనరెడ్డి : ప్రత్యేక ప్రశ్న వేయమనండి.

శ్రీ జి. సుందర రామయ్య (అల్లూరు) : అవకతవకలున్నట్లు నిరూపణ అయినదని మంత్రిగారు చెప్పారు. ఇవి వాంటెన్‌గా జరిగాయా, విక్టిమైజింగ్‌గా జరిగాయా ?

శ్రీ ఎన్. జనార్ధనరెడ్డి : సమాధానం సభ్యులు సరిగా వినలేదు. అవకతవక లున్నట్లు హైకోర్టులో కనుక్కోబడలేదు అని చెప్పాను.

## REHABILITATION MEASURES TAKEN FOR CYCLONE VICTIMS OF MALAKAYALANKA VILLAGE. BANDAR TALUK.

22—

***8193-Q - Sarvasri V. Ranga Rao, (Bandar) and S. Jaipal Reddy (Kalwakurthi) : Will the Minister for Revenue and Power be pleased to state :**

**(a) Whether Malakayalanka village of Bandar taluk. Krishna district was inundated by the tidal wave in 1977 ;**

**(b) if so, whether the majority of population in the village had died in the calamity; and**

**(c) whether rehabilitation measures such as community hall, permanent housing scheme, drinking water facilities have not been taken up ?**

రెవిన్యూ శాఖామంత్రి (శ్రీ ఎన్. జనార్ధనరెడ్డి) :

ఎ. అవునండీ.

బి. అవునండీ.

సి. శాశ్వత గృహనిర్మాణం, కమ్యూనిటీహాలు నిర్మాణం, మంచినీటి సౌకర్యం ఏర్పాటు వాటి పునరావాస పనులు చేపట్టడం జరిగింది.

శ్రీ వి. రంగారావు : మంత్రిగారు అవునని సమాధానం ఇచ్చారు. ఎంత మంది చనిపోయారు ? వారి కుటుంబాలకు చేసిన ఏర్పాట్లు ఏమిటి ? ఎన్ని ఇండ్లు కట్టబోతున్నారు? వారిప్పుడు ఎక్కడ వున్నారు. వివరంగా మనవిచేస్తారా ?

శ్రీ ఎన్. జనార్ధనరెడ్డి : అప్పుడు ఆ గ్రామంలో 34 కుటుంబాలు వున్నాయి 1977లో వచ్చిన తుఫానులో 140 మంది చనిపోయారు. తరువాత వారికి ఇచ్చిన సౌకర్యాలు సభ్యులకు తెలుసు. ఆ గ్రామం వారి నియోజకవర్గంలోనిదే. బందరుకు ఈ మాలకాయలంక 13 కిలోమీటర్ల దూరంలో వుంది. ఎన్నిసార్లు టెండర్లు పిలచినా గృహనిర్మాణానికి ఎవరూ ముందుకు రాకపోతే ప్రభుత్వము నామినేషన్ క్రింద ఇచ్చి పూర్తిచేయవలసినదని ఆదేశించడం జరిగింది. 13 కిలోమీటర్ల రోడ్డు సరిగా లేదు. బ్లడ్ బ్యాంక్ నుండి, కచ్చా రోడ్డుమీద నుండి వెళ్లాలి. అక్కడ వుండేది ఫిషర్‌మెన్. వారి లేబర్ కూడా సహకరించడానికి ముందుకు రాకపోతే 10 కిలోమీటర్ల దూరం వున్న చెన్నాయపాలెం నుండి కూలీలను తీసుకువచ్చి పని చేయిస్తున్నారు. కొన్ని ఇండ్లకు ఫౌండేషన్ వేశారు. సైక్లోన్ షెల్టర్‌కు స్లాబ్ వేస్తున్నారు. ఇంజనీరు అక్కడేవుండి పని చేయిస్తున్నారు. జూన్ నాటికి పూర్తి చేయించగలమని హామీ ఇస్తున్నాను.

## SELLING OF PLOTS TO SMALL INDUSTRIALISTS AT ABNORMAL RATES BY A. P. INDUSTRIAL INFRASTRUCTURE CORPORATION

23—

***6454 Q-Sri V. Sobhandreshwara Rao, (Vuyyur)—Will the Minister for Major Industries be pleased to state :**

**Whether it is a fact that the A. P. Industrial Infrastructure Corporation has acquired land at a low cost and is selling plots to the small industrialists at abnormally high rates.**

**THE MINISTER FOR SMALL SCALE INDUSTRIES (Sri V. Venkateswara Rao) :**

**No, Sir. The Corporation is not selling any plots at abnormally high rates.**

శ్రీ ఎం. వెంకయ్యనాయుడు : ఇండస్ట్రియల్ ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ కార్పొరేషన్ స్థలం సేకరించే ధరకూ, తిరిగి అమ్మే ధరకూ ఎంత వ్యత్యాసం వున్నదో చెప్పగలరా? 8-40 a. m.

**SRI V. VENKATESWARA RAO: The cost of the land comprises so many other items. It is not only the cost fixed by the Land Acquisition Officer at the time of acquisition but there are many other factors which have to be included, like the cost of development, water supply etc. So, it looks to be high. But, these costs have to be included before the price is fixed and allotted.**

**SRI M. VENKAIAH NAIDU : So, what is the difference between the cost of acquisition and selling rate ?**

శ్రీ వి. వెంకటేశ్వరరావు : అన్నిచోట్లా ఒకేవిధంగా వుండదు. కల్వర్ట్స్

రోడు అవసరమవుతూ వుంటాయి, ఎంతఖర్చు అయినదో లెక్కవేసి ఆ ప్రకారం రేటు ఫిక్స్ చేస్తారు.

శ్రీ పూల సుబ్బయ్య : వారు ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ సౌకర్యాలు కలుగచేసేటప్పటికి 7,8 సంవత్సరాలు పడుతున్నది. ఈ మధ్యకాలంలో వాటర్ ఛార్జెస్, ఓవర్ హెడ్‌ఛార్జెస్ పెరుగుతున్నాయి. మొదట 4 రూపాయలు వున్నదె 26 రూపాయల వరకూ పెరుగుతున్నది. స్మాల్‌స్కేల్ ఇండస్ట్రీస్‌ను డెవలప్ చేయాలంటే తొందరగా వారికి అందచేయాలి కాని 7, 8 సంవత్సరాల తరువాత ఇచ్చి అప్పటి రేటు వసూలుచేయటం మంచిదికాదు కదా.

శ్రీ వి. వెంకటేశ్వరరావు : 7, 8, సంవత్సరాల తరువాత ప్లాట్స్ ఇవ్వడం జరగడంలేదు,

శ్రీ పూల సుబ్బయ్య : మా ప్రాంతం మార్కాపురంలో 1975లో స్థలం సేకరించారు. ఇప్పటివరకూ నీటి సౌకర్యం కలుగచేయలేదు. అప్పుడు 6 రూపాయలు అయితే ఇప్పటికి 20 అయినది. 26 రూపాయలుకూడా అవుతుందంటున్నారు. మీరు ఎప్పుడైతే స్థలం సేకరించారో అప్పుడువున్న యాక్చువల్ కాస్ట్ తీసుకుంటే స్మాల్ ఇండస్ట్రీస్ డెవలప్ అవుతాయి కనుక అలా ఆలోచిస్తారా ?

శ్రీ వి. వెంకటేశ్వరరావు : ఆ విషయాలు దృష్టిలో పెట్టుకొనే ప్రభుత్వం వ్యవహరించడం జరుగుతున్నది. ల్యాండ్ ఎక్విజిషన్ ఆఫీసర్ ఫిక్స్ చేసిన రేటు పర్మెనెంట్‌గా వుండటంలేదు. చాలా సందర్భాలలో నష్టపరిహారం తక్కువగా వుందని భూమి గలవారు కోర్టుకు వెళ్ళడంవల్ల ఆలస్యం అవుతున్నది. 400 పర్సెంటు కూడా కోర్టు నష్టపరిహారం ఇచ్చిన సందర్భాలు వున్నాయి. ఇవన్నీ దృష్టిలో పెట్టుకొని చేయవలసివుంది. వెనుకబడిన ఏరియాలలో ఇండస్ట్రీస్ డెవలప్ చేయడానికి అండర్ సెల్లింగ్ రేటు ఇచ్చి డెవలప్ ఏరియాస్‌లో కాస్త ఎక్కువగా చేస్తున్నాము. ఏమైనా కార్పొరేషన్‌కు లాభం కావాలనే దృష్టతోకాకుండా సర్వీస్ చేయాలనే దృష్టితోనే కార్పొరేషన్ పని చేస్తున్నది. సబ్సిడైజ్డ్‌రేట్స్‌పై ప్లాట్స్ ఇవ్వడం జరుగుతుంది.

శ్రీ కె.వి. సుబ్బారెడ్డి : నెల్లూరు జిల్లాలో గవర్నమెంటు ల్యాండ్ 10 రూపాయల చొప్పున 50 సంవత్సరాలకు లీజ్‌కు ఇచ్చి ఇప్పుడు 50 రూపాయలు తీసుకోవాలన్నట్లు జి. వో. ఇచ్చినట్లు వింటున్నాము. అది నిజమైతే వెంటనే ఆపుదల చేయిస్తారా ?

శ్రీ వి. వెంకటేశ్వరరావు : నెల్లూరు గురించి ప్రత్యేకంగా నా వద్ద సమాచారం లేదు. కావాలంటే గౌరవ సభ్యులకు అందచేస్తాను.

శ్రీ ఎస్ చంద్రమౌళి : చీరాల తాలూకాలో పదమూడున్నర ఎకరాలు ఎక్వైర్‌చేసి డెవలప్ చేయాలని మేము రిప్రజెంట్ చేశాము. దాని గురించి ఆలోచిస్తారా ?

శ్రీ వి. వెంకటేశ్వరరావు : ఆలోచిస్తాము.

శ్రీ ఎ. వాసుదేవరావు : ఇండస్ట్రియల్ ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ కార్పొరేషన్‌వారు ఎవరెవరికి, ఏ ఏ చోట్ల ఎంతెంత స్థలం సేకరించి ఇచ్చారో ఇవ్వనిచోట్ల ఎంత కాలంలో ఇస్తారో వివరంగా ఈ సమావేశం అయ్యేలోపు పూర్తి వ్రాత పూర్వకంగా సమాధానం ఇస్తారా ?

శ్రీ వి. వెంకటేశ్వరరావు : అధ్యక్షా, తమరు అనుమతిస్తే అందచేస్తాను.

SRI A. VASUDEVA RAO : Sir, this is a very important information and it avoids further questions on this particular subject,

శ్రీ పి. సుబ్బయ్య ; అధ్యక్షా, తమరు అనుమతి ఇవ్వండి.

Mr. DEPUTY SPEAKER : Definitely.

## METHODS ADOPTED IN RECRUITING EMPLOYEES TO VIZAG STEEL PLANT

24—

*9030-Q-Sri M. Adeyya (Payakaraopet.S C)—Will the Minister for Major Industries be pleased to state :

(a) the reasons for adopting various other methods in recruiting employees to the Vizag Steel Plant, instead of through District Employment Exchanges;

(b) the reasons for advertising in the papers and receiving applications for Ist grade posts, inspite of the fact that several unemployed, having the required qualifications are available in the employment exchanges;

(c) the action taken by the Government regarding the failure to give the required priority to the locals in selecting the candidates.

(d) whether there is any proposal to appoint local persons as members on the selection board for recruitment to the posts in case there is any such selection board, who are the members; and

(e) the particulars of the categorywise number of persons appointed till now so far as the steel plant is concerned ?

భారీ పరిశ్రమల శాఖామంత్రి (శ్రీ ఎం. బాగారెడ్డి) :

(ఎ) విశాఖపట్నం ఉక్కు కర్మాగారం కేంద్ర ప్రాజెక్టు, ప్రభుత్వరంగ సంస్థలకు ఉద్యోగులను నియమించడానికి కేంద్రప్రభుత్వం రూపొందించిన విధానాన్ని ఇది అనుసరిస్తుంది. ఆ ప్రకారంగానే నాన్-ఎగ్జిక్యూటివ్ సిబ్బందిని స్థానిక ఎంప్లాయిమెంటు ఎక్ఛేంజిద్వారాను, ఇతరులను ఇతర పద్ధతుల ద్వారాను నియమించడం జరుగుతున్నది.

(బి) కేంద్రప్రభుత్వ ఆదేశాల ప్రకారం ఈ పదవుల నియామకాన్ని ఎంప్లాయి మెంటు ఎక్స్ఛేంజిద్వారా చేయనవసరం లేదు.

(సి) ఈ ప్రశ్నకు తావులేదు.

(డి) నాన్-ఎగ్జిక్యూటివ్ పదవుల ఎంపిక లన్నిటికీ రాష్ట్ర ప్రభుత్వ ప్రతి నిధి ఒకరు సెలక్షను బోర్డు సభ్యులుగా ఉంటున్నారు.

(ఇ) విశాఖపట్నం ఉక్కు కర్మాగారంలో 578 మంది నాన్-ఎగ్జిక్యూటివ్ సిబ్బంది వున్నట్లు కేంద్రప్రభుత్వం తెలియజేసింది. ఇందులో సాధారణ పరిపాలన-స్టోర్స్ (కలాసీలు, మెసెంజర్లు, వాచ్ మెన్, అసిస్టెంట్లు, స్టెనోలు, డ్రైవర్లు స్టోరు కీపర్లు మొదలైనవి)కు చెందిన 274 మంది చేరివున్నారు. మిగిలినవారు క్షేత్రపరమైన సాంకేతిక సిబ్బందికి చెందిన వివిధ వర్గాలవారు.

శ్రీ ఎం. ఆదెయ్య : ఇది ప్రధానమైన విషయం. మంత్రిగారు చెప్పిన సమా ధానంబట్టి కేంద్రప్రభుత్వం నిర్దేశించిన ఉద్యోగాలకు కేంద్రప్రభుత్వం నియమించడం మూడు, నాలుగు క్లాసుల ఉద్యోగులకు మాత్రమే రాష్ట్రప్రభుత్వం నియమించే ఏర్పాటుచేయడం అన్నది ఘోరమైన విషయం. ఏ ఉద్దేశ్యంతో ఉక్కు-ఫ్యాక్టరీ కావా లని కోరామో, దానికి వ్యతిరేకంగా కేంద్రప్రభుత్వం ఇటువంటి విధానం నిర్ణయిం చడం మంచిదికాదు. ఇప్పటికైనా స్థానికులకు ఉద్యోగ అవకాశాలు కలుగచేయాలి. 500 రూపాయలలోపు ఉద్యోగాలకే స్థానికులను తీసుకుంటాము. ఆ పైన జీతంవచ్చే ఉద్యోగాలకు కేంద్రప్రభుత్వం నియమిస్తుందనే పద్ధతివుంటే ఇంతమంది ప్రాణం త్యాగం చేయవలసిన పరిస్థితి, ఉక్కు-ఫ్యాక్టరీకోసం పోరాడవలసిన పరిస్థితి వుండే అవసరం లేదు. కనుక ఢిల్లీ పభుత్వం అటువంటి నిర్ణయం చేయడం మనకు అవ మానకరం. కనుక ఆ పద్ధతి మాని అన్ని ఉద్యోగాలకూ స్థానికంగా వున్నవారిని తీసుకునేట్లు చర్యలు తీసుకుంటారా ?

శ్రీ ఎం. బాగారెడ్డి : ఉక్కు ఫ్యాక్టరి కేంద్రప్రభుత్వం చేపట్టిన ప్రాజెక్టు. ఇది ఒక్కటేకాకుండా ఇటువంటి సెంట్రల్ ప్రాజెక్టులు దేశంలో చాలా వున్నాయి. అక్కడి రిక్రూట్ మెంట్ పాలసి ఎలా వున్నదో ఇక్కడకూడా అదే పాటింపబడు తుంది.

శ్రీ డి. సత్యనారాయణ (పెందుర్తి) : ఇది చాలా ముఖ్యమైన సమస్య. కేంద్రప్రభుత్వం పొందుపరచిన నిబంధనలప్రకారం నియామకాలు జరిగాయన్నారు. కేంద్రప్రభుత్వం పొందుపరచిన నిబంధనలు ఏమిటి? ఆ నిబంధనల మేరకు ఎంత మందికి ఉద్యోగాలు ఇచ్చారు? అలా ఉద్యోగాలు ఇచ్చినవారిలో ఎంతమంది డిస్ప్లేస్ పర్సన్స్ వున్నారు, ఎంతమంది లోకల్ పీపుల్ వున్నారు ? ఎంతమంది పైనుండి వచ్చినవారు వున్నారు? సాంకేతిక నిపుణులు పైనుండి వచ్చినవారు ఎంతమంది వున్నారు. అంతా బయటనుండి వస్తున్నారన్న ప్రజలలో కలుగుతున్న భయాన్ని తొలగించటానికి ప్రభుత్వం తీసుకుంటున్న చర్యలు ఏమిటి ?

శ్రీ ఎం. బాగారెడ్డి : కేంద్రప్రభుత్వ రూల్స్ ప్రకారం 800 రూపాయలకు పైన జీతంగల్గిన వారిని ఎంప్లాయ్‌మెంట్ ఎక్స్‌చేంజ్ ద్వారా రిక్రూట్ చేయవలసిన అవసరం లేదనీ వుంది. ఇది మన ఒక్క ఉక్కు ఫ్యాక్టరీకే కాకుండా వేరే ఉక్కు ఫ్యాక్టరీలు వున్నచోటకూడా వుంది. ఈ ప్రశ్న వచ్చిన తరువాత ఢిల్లీనుండి వివరాలు తెప్పించడానికి ప్రయత్నించాము. 14-12-81 నాడు ప్రశ్న వస్తే 21-12-81నాడు కేంద్రప్రభుత్వానికి లెటర్ వ్రాశాము. దానికి రిమైండర్ 21-2-82న ఇచ్చాము. టెలిగ్రాం 1-3.82 నాడు యిచ్చాము. ఇంకా రాకపోతే 19.2.82 నాడు మా జాయింటు సెక్రటరీ ఫోనుచేసి మాట్లాడినారు. ఇంకొక టెలిగ్రాం 16.3.82 నాడు యిచ్చాము-నా వద్దవున్న యిన్ఫర్మేషను ప్రకారం యిన్‌కంప్లీటు యిన్ఫర్మేషను వచ్చింది. 324 మంది డిస్‌ప్లేస్డ్ పర్సన్సుకు ఎంప్లాయిమెంటు యివ్వబడిందనే యిన్ఫర్మేషను వుంది. అదర్స్ 322 మంది. మొత్తం 646 వుంది. 8-50 a. m.

**Sri P. Subbaiah : (c) the action taken by the Government regarding the failure to give the required priority to the locals in selecting the candidates.**

ఇది చాలా ప్రధానమైనటువంటి విషయం. అక్కడ ఆందోళన ఆ జడి కలిగిస్తున్న విషయం. దాని గురించి మన ప్రభుత్వం ఏ చర్య తీసుకుంటుంది? పర్సనల్ ఆఫీసరు యీ రాష్ట్రానికి చెందినవాడు కాదని అక్కడివారు చెబుతున్నారు. అది వాస్తవం. డిస్‌ప్లేస్ పర్సన్స్‌కు కుటుంబానికి ఒక వుద్యోగము యిస్తామని ముఖ్యమంత్రులు, మంత్రులు వాగ్దానాలు చేశారు. అవి నెరవేరలేదు. కేంద్ర ప్రభుత్వ ఆదేశాల ప్రకారం సాధ్యం కాదుగదా. మరి దానికి ఏమి సమాధానం చెబుతారు?

శ్రీ ఎం. బాగారెడ్డి : సుబ్బయ్యగారు చెప్పినట్లు మేము అన్నివిధాల ప్రయత్నం చేస్తున్నాము. అక్కడ గాజువాక స్పెషల్ ఎంప్లాయిమెంటు ఎక్స్‌చేంజి తెరవడం జరిగింది. సెలక్షన్ కమిటీలో స్టేటు గవర్నమెంటు రిప్రజంటేటివ్ వుండాలని చెప్పి ఏర్పాటుచేయడం జరిగింది. వేయి రూపాయలకంటే ఎక్కువ జీతం వచ్చేవారు గాకుండా...

శ్రీ పూల సుబ్బయ్య : నేను అడిగింది, యిదివరకో కుటుంబానికి డిస్‌ప్లేస్ పర్సన్స్‌కు ఒక వుద్యోగం యిస్తామని గ్యారంటీ యిచ్చినా ఆ హామీ నెరవేరలేదు. కేంద్ర ఆదేశాల ప్రకారం ఎవరు రారు. దానిని మీరు ఏ విధంగా ఓవర్‌కం అయి వారికి జీవనభృతి కల్పించడానికి ఆలోచన చేస్తున్నారు?

శ్రీ ఎం. బాగారెడ్డి : సుబ్బయ్యగారు చెప్పినట్లు ప్రయత్నం చేస్తున్నాము. కేంద్ర ప్రభుత్వానికి వ్రాయడం, పర్సనల్‌గా చెప్పడం యివి అన్ని జరుగుతున్నాయని మనవి చేస్తున్నాను.

శ్రీ ఎం. ఆదెయ్య : చాలా ప్రధానమైనటువంటి సమస్య. ముఖ్యమంత్రిగారు సభలో వున్నారు. కేంద్ర ప్రభుత్వ ఆదేశ సూత్రాల ప్రకారం అక్కడ ఎంప్లాయింటు మెంట్స్ జరగడం, దానివల్ల పై కేటగరీలకు స్థానికులకు వుద్యోగాలు రావడానికి

అవకాశం లేదు. క్లాసు ఫోర్ కంటిన్‌జెన్సీ ఎంప్లాయిస్‌కుతప్ప మిగతా వారికి వీలు లేదు. దాని గురించి ఆలోచన చేయాలని గత సమావేశములో ప్రస్తావించడం జరిగింది. దానికి మంత్రిగారేమో టెలిగ్రామ్స్ యిచ్చాము, ప్రయత్నాలు చేస్తున్నామని చెపుతున్నారు. పై కేటగరీలకు స్థానికులకు యిస్తేనే బాగుంటుంది. క్లాసు ఫోర్, కంటిన్‌జెన్సీ ఎంప్లాయిస్‌కే పరిమితంచేస్తే మంచిదికాదని చెబుతున్నాను.

శ్రీ ఎం. బాగారెడ్డి : ఆదెయ్యగారు చెప్పినప్రకారం, అక్కడ జాయింటు డైరక్టరును ఎంప్లాయిమెంటులో ప్రత్యేకంగా పోస్టింగు చేయడం జరిగింది. ఆయన రాష్ట్రములో వున్న అన్ని ఎంప్లాయిమెంటు ఎక్స్చేంజీలతో కాంటాక్ట్ పెట్టుకొని టెక్నికల్ పోస్టులకు యింటర్‌వ్యూ కాల్‌ఫర్ చేసినప్పుడు అటువంటి క్వాలిఫికేషన్సు వున్న పర్సన్స్‌ను పిలిపించుకునే ఏర్పాటు చేయడానికి ఆ ఆఫీసరు వున్నాడు. ఆ సెలక్షను కమిటీలో కమీషనరు ఫర్ స్టీలు ఆంధ్రప్రదేశ్ ఆఫీసరు ఒక మెంబరుగా వున్నాడు.

శ్రీ పి. రంగారావు : స్టీలు ప్లాంటు కోరింది మన దరిద్రం తీరడానికి, స్థానికుల నిరుద్యోగ సమస్యను తీర్చడానికి ఎంతో పోరాటం జరిపాము. దానికి ఒక పద్ధతి వుంది. అది అమలుపరుస్తున్నారా లేదా? స్థానికంగా చిన్న చిన్న వుద్యోగాలన్నింటికి స్థానిక ఎంప్లాయిమెంటునుండి పిలిచి యిస్తారు. ఏవైతే టెక్నికల్‌గా పెద్ద పెద్ద వుద్యోగాలు వుంటాయో వాటికికూడ మనం పర్సంటేజ్ ఫిక్స్ చేయకపోతే న్యాయం జరుగదు. అందుకని అటువంటి ఏర్పాటు చేస్తారా ? ముఖ్యమంత్రిగారు వున్నారు, వారు కలుగజేసుకొని ఒక విధానాన్ని రూపొందిస్తారా ?

శ్రీ ఎం. బాగారెడ్డి : గౌరవ సభ్యులు చెప్పిన ప్రకారం చిన్న వుద్యోగాలను లోకల్ పీపుల్‌కు యివ్వాలని ఏర్పాటు చేయబడింది. అది గవర్నమెంటు ఆఫ్ ఇండియాలో వుంది. పైన వున్నటువంటి పోస్ట్స్ గురించి యిప్పుడే మనవిచేశాను. జాయింటు డైరక్టరు పోస్టు క్రియేట్‌చేసి అక్కడ పెట్టి వేరే ఎక్స్చేంజీలతో కాంటాక్టు పెట్టుకొని అర్హతవున్న అభ్యర్థులకు అవకాశం కలగజేయడం, కమిటీలోనేమో మన కమీషనరు ఒక సభ్యుడిగా వున్నారు. రంగారావుగారు చెప్పినట్లు యింకా అవసరంవుంటే ప్రభుత్వం ప్రయత్నం చేస్తుంది.

శ్రీ ద్రోణంరాజు సత్యనారాయణ: క్వశ్చన్ ని లో అభ్యర్థులను ఎంపిక చేయుటలో స్థానికులకు తగినంత ప్రాధాన్యము యిచ్చుటలో విఫలమగుటను గూర్చి అని వుంది. తమ దృష్టికి వచ్చింది. బొకారోనుండి 600 మంది కార్మికులను తీసుకు వచ్చారు. దానిమీద లోకల్ పీపుల్‌లో 5 వేల నిర్వాసులైన కుటుంబాలలో పెద్ద ఆందోళన వచ్చింది. రాష్ట్రప్రభుత్వం కేంద్ర ప్రభుత్వ దృష్టికి యీ విషయం తీసుకువచ్చారు పర్యవసానం ఏమిటి? బల్లార్‌షా-విజయవాడ ఎలక్ట్రిక్ లైను గురించి ముఖ్యమంత్రిగారు కేంద్రము దృష్టికి తీసుకువచ్చి చేసిన విధంగా యీ చిన్న చిన్న వుద్యోగాలకుకూడ పైనుండి మనుష్యులను తీసుకువచ్చే విధానానికి స్వస్తిచెప్పడానికి కావలసిన చర్య తీసుకుంటారా ?

Sri M. Baga Reddy: from the beginning He is associated with the problem.

ఆయన ఢిల్లీలో మాట్లాడినప్పుడు కేంద్ర ప్రభుత్వం డెలిగేషనుతో మాట్లాడినప్పుడు. అందులో పాల్గొన్నవారే ప్రభుత్వం ఎవరిని తీసుకోకూడదనే నిశ్చయముతో తీసుకో లేదని మనవి చేస్తున్నాను.

శ్రీ యం వెంకయ్యనాయుడు:- ఆనాడు మంత్రిగావున్న భాట్టంశ్రీరామమూర్తి గారు స్థానికులకు వుద్యోగాలు రాకపోవడానికి కారణం స్టీలు ప్లాంటులో వున్న ఆనాడు వున్న యం. డి. సుబ్రహ్మణ్యం గారు అని ఆరోపణ చేసినట్లు ఢిల్లీ అధికారులకు చెప్పినట్లు మా దృష్టికి వచ్చింది. అది వాస్తవమా? ఇ, కి మంత్రిగారి చేత సమాధానం యిప్పిస్తారా? కేటగరీవైజు నెంబరు ఆఫ్ పర్సన్స్.

శ్రీ యం. బాగారెడ్డి: గౌరవ సభ్యులు సెలవిచ్చిన ప్రకారం అక్కడ వున్నటువంటి యం. డి ని కేంద్ర ప్రభుత్వం ట్రాన్స్‌ఫరు చేసింది. ఆర్డర్సు యిష్యూ అయినవి. కొత్త యం. డి. తొందరగా రావచ్చు. కేటగరీవైజు అంటే డీటేల్డు యిన్ఫర్మేషను రాలేదు. మేము లెటర్సు వ్రాశాము. పర్స్యూ చేస్తున్నాము. రావడము తోనే టేబులుమీద పెడుతాను.

శ్రీ కె. పి. ఆర్ ఎస్. పద్మనాభ రాజు: విశాఖ ఉక్కు కర్మాగారం మీద మనకు గవర్నమెంటు ఆఫ్ యిండియాకు వున్న సంబంధాలు, మిగతా విషయాలకు సంబంధించి ఒక సమగ్రమైనటువంటి రిపోర్టును సభకు అందజేయడానికి అభ్యంతరం వుందా? చిన్న వుద్యోగస్తులు లోకల్ వారు అన్నప్పుడు సాలరీ లిమిటు వుందా? సాలరీ ఏ లిమిటు అయితే లోకల్ వారికి దొరుకుతాయో మంత్రిగారు చెబుతారా?

శ్రీ యం. బాగారెడ్డి 800 రూపాయలకంటే తక్కువ బేసిక్ పే వుంటే లోకల్ ఎంప్లాయిమెంటు నుండి రిక్రూట్ చేయాలి, పైనుండే వారికి లోకల్ వారి నుండే రిక్రూట్‌మెంటు అవసరం లేదనేది వుంది. రెండవది వారు సమగ్రమైనటు వంటి రిపోర్టు కావాలని అడిగారు. ఏ పాయింట్సు మీద కావాలో వారితో మాట్లాడు తాను దాని ప్రకారం రిపోర్టు పెడుతాము.

## CARDIOLOGY EQUIPMENT LYING IDLE IN NIZAMS ORTHOPAEDIC HOSPITAL

25-

*8905- Q- Sri D. L. Raveendra Reddy (Mydukur) Smt. K. Prabhavathathamma, Sarvasri K. Venkataramaiah, and M. Omkar- Will the Minister for Health, Medical and Law be pleased to state?

(a) whether it is a fact that the Cardiology equipmet is lying idle in the Nizams Orthopaedic Hospital

(b) if so what are the reasons and

(c) whether there is any proposal to merge all the Cardiology units in Hyderabad and Secunderabad Cities and locate all the units in Osmania General Hospital for bettter performance?

శ్రీ ఏ బి మదన్‌మోహన్ వైద్యఆరోగ్యశాఖ మంత్రి

ఎ బి. కార్డియాక్ కేథటరైజేషన్ లేబొరేటరీకి ఇంకా పరికరాలు పూర్తిగా అందకుండా, నెలకొల్పడంగాని జరుగలేదు. సర్వసమగ్రమైన రీతిలో ఈ లేబొరేటరీ పని ప్రారంభించే నిమిత్తం కొన్ని అదనపు పరికరాల్ని కొనుగోలు చేసే ప్రతిపాదన పరిశీలనలో వుంది. ఒత్తిడి పరీక్షా ప్రయోగశాల పూర్తి వినియోగంలో వుంది. లోగడ గుండె పోటుకు గురి అయి హృదయ సంబంధమైన వ్యాధులతో బాధపడుతున్నట్లు అనుమతించబడిన వారికోసం ప్రతిరోజు ఒత్తిడి పరీక్షలు జరుపబడుతున్నాయి.

సి. లేదండి.

9-00 a. m. శ్రీ డి. ఎల్. రవీంద్ర రెడ్డి: మంత్రిగారు సమాధానం చెబుతూ ఇంకా కొన్ని పరికరాలు రావలసి ఉన్నందున అది జరుగలేదని చెబుతున్నారు. 1977లో ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ మెడికల్ స్పెసియాలిటీసు ప్రారంభించారు దాదాపు నాలుగు సంవత్సరాలు గడిచిపోయింది. ఏమీ ఇంప్రూవ్‌మెంటు లేదు. మంత్రిగారి బంధువులు మద్రాసు పోయి కార్డియాలజీ చేయించుకున్నారు, ఈ కార్డియాలజీ యూనిట్సు 3 హాస్పిటల్సులో ఉన్నాయి ఇక్కడ, ఈ మూడింటిని విలీనంచేసి నిజాం ఆర్థోపెడిక్ హాస్పిటల్‌లో కాని ఉస్మానియా హాస్పిటల్‌లో కాని పెట్టే ఏర్పాటు చేస్తే బాగుంటుందని నా అభిప్రాయం.

శ్రీ ఎ మదన్‌మోహన్ మేజర్ ఎక్విప్‌మెంటు 979 నుంచి 82 వరకు తీసుకొని వచ్చి ఇన్‌స్టాల్ చేయడం జరిగింది. కా పోతే కొన్ని చిన్న ఎక్విప్‌మెంట్సు దొరకకపోవడంవల్ల --- Small equipments like

| | | Rs |
|---|---|---|
| 1) Cardiac Out put determination equipment | | 75' 000 |
| 2) Macro-Oxymeter | ... | 35, 000 |
| 3) Catheters and Connectors | ... | 75' 000 |
| 4) Defibrillator and Monitor | ... | 50, 000 |
| 5) Cine Photographic film | ... | 10, 000 |

వీటికి కూడా 3 లక్షలు శాంక్షను చేయడం జరిగింది. ఇవి దొరకనందున పుల్ ఎక్విప్‌మెంటు ఇన్‌స్టాల్ చేయలేకపోయాము. మేజర్ ఎక్విప్‌మెంటు has been installed and we are making use of it.

ఒకేచోట లొకేట్ చేయాలనే విషయంలో గవర్నమెంటు ఈ మధ్య ఆలోచించి నిర్ణయం కూడా తీసుకొనడం జరిగింది. రాయవెల్లూరు, హాస్పిటల్‌లో ఉన్నట్లు నిజాం ఆర్థోపెడిక్ హాస్పిటల్‌లో కార్డియాలజీ సర్జరీకి పుల్‌గా ఎక్విప్‌మెంటు ఇన్‌స్టాల్‌చేసి మొత్తం అక్కడ సెంట్రలైజు చేసి చేయాలనే ఆలోచన ప్రభుత్వం ముందు ఉంది.

శ్రీ ఎన్. చంద్రమౌళి: ఈ కార్డియాలజీ విషయంలో రెండు భాగాలు ఉన్నాయి 1. మెడికల్ మేనేజిమెంటు. సర్జికల్ విషయం. మెడికల్ మేనేజిమెంటులో మెషినరీ ఎందుకు ఐడియల్‌గా ఉంటున్నాయంటే అవి సరైన పద్ధతులలో లేకపోవడం వల్ల వాటిని సరిగా ఉపయోగించుకోలేకపోవడంవల్ల అవి చెడిపోతున్నాయి. అవి చెడిపోయి ఏవిధంగాను ఉపయోగ పడకుండా ఉంటున్నాయి. కనుక వాటిని బాగు చేయిస్తారా? సర్జికల్ పొసీజరులో ఆపరేషను చేసే డాక్టర్ల్సయొక్క ఎక్స్‌పర్టయిజును డెవలప్ చెయడమే కాకుండా దానికి సంబంధించినటు వంటినిపుణులను తయారు చేయక పోవడంవల్ల ఆ కార్డియాలజీ యూనిట్సు అన్ని నిరుపయోగంగా ఉన్నాయి. వాటి గురించి చర్య తీసుకుంటారా?

శ్రీ ఎ. మదన్‌మోహన్ : అసలు పని చేయకంలేదనే మాట వాస్తవం కాదు.

I have got the statistics on the cases operated in the Nizams Orthopaedic Hospital and Gandhi Hospital.

దానిని ఫుల్‌గా యుటిలైజు చేయాలనే విషయంలో, యాన్సిలరీ డిపార్టుమెంట్సును డెవలప్ చేయాలనే విషయంలో ఎటువంటి సందేహం లేదు నేను వారితో ఏకీభవిస్తాను. నిజాం ఆర్థోపెడిక్ హాస్పిటల్‌ను వారు చెప్పినట్లు రాయవెల్లూరు హాస్పిటల్ మాదిరిగా ఒక ఉన్నత స్థాయికి పెంచి డెవలప్ చేయాలని ప్రభుత్వం ఇదివరకే నిర్ణయం తీసుకున్నది దానిని అమలు చేయడానికి ప్రయత్నంచేస్తున్నాము.

శ్రీ ఎమ్. ఓంకార్: మంత్రిగారి సమాధానాలు వాస్తవానికి చాలా దూరంగా ఉన్నాయి. ఒకేచోట పెద్ద ఎక్విప్‌మెంటు పెట్టి చేయడానికి అభ్యంతరం లేదు కాని ఇప్పటికి మంగళగిరి, నెల్లూరు, సికారాబాద్ ఎర్రగడ్డ హాస్పిటల్సు దాదాపు 2-10 సంవత్సరాల మధ్య కాలంలో మూసివేసారు. అటువంటప్పుడు ఒకేచోట పెట్టి చేయడంలో అర్థం లేదు. ఈ రోజు దాదాపు లక్ష మంది పోర్టుకు సంబంధించిన వివిధ రకాల సర్జరీ అవసరమై ఉన్నారు. మీరు ఏమి చేస్తున్నార్సు సంవత్సరానికి కనీసం 400 కేసులు చేయవలసి ఉండగా మీరు 200 కేసులను కూడా చేయలేని పరిస్థితులలో ఉన్నారు నిజాం ఆర్థోపెడిక్ హాస్పిటల్‌లో రోజుకు 10 కేసులు చేయవలసి ఉంటే నెలకు కనీసం ఒక కేసును కూడా చేయకుండా ఉంటున్నారు. గాంధి హాస్పిటల్ డాక్టరు రాజగోపాలన్‌గారు ఉన్నప్పుడు సంవత్సరానికి 400 కేసులు చేసారు. రికార్డు ఉంది, చూడండి, ఈ రోజున గాంధీ హాస్పిటల్‌లో మీరు ఏమి చేసారు? 40 బెడెడ్ స్ట్రెంగ్తు ఉంటే దానిని 15కు తగ్గించారు. రోగులు చచ్చిపోతున్నారు, 2.2 కోట్ల విలువ గలిగిన ఏక్విప్‌మెంటు పడి ఉంది. అదేకాకుండా ఇంకా 2కోట్ల విలువ గల ఎక్విప్‌మెంటు అండర్‌యుటిలైజేషనులో ఉంది ఇటువంటి విషయాలు ఉండగా మంత్రిగారు ఈ విధంగా సమాధానం చెప్పడం భావ్యం కాదు. ఈ మొత్తం సమస్యను సమగ్రంగా విచారించి నిపుణుల సలహాలు తీసుకొని జిల్లాలలో మూసి వేసిన హాస్పిటల్సును తిరిగి ఓపెన్ చేయిస్తారా ?

శ్రీ ఎ. మదన్‌మోహన్: గౌరవసభ్యులు చూపించిన ఆవేశం కన్నా ఎక్కువ ఆవేశాన్ని చూపించగలుగుతాను. వారికి ఏ వైప్ లైన్‌వంటి ఫీడ్ అవుతున్నదో

కూడా నాకు తెలుసు. వారు చెప్పే విషయం నేను చెబుదామనుకున్నాను. వారే చెప్పారు సంతోషం. డాక్టరు రాజగోపాలన్‌గారు రిటైర్ అయిన తరువాత తిరిగి అప్పాయింటు మెంటు కావాలని వారు కోరితే ఆనాడు వారికున్నటువంటి పరిస్థితులనుబట్టి ఇది మంచిది కాదేమో శ్రావ్యం కాదేమోనని ఇవ్వలేదు. ఈ విషయం ప్రతిసంవత్సరం. ప్రతి సమావేశంలో ఇక్కడ, అక్కడ వస్తున్నది. డాక్టరు రాజగోపాలన్‌గారి అడ్వైజు తీసుకోవాలనే బాధ ఉంది. ప్రభుత్వం అవసరం అనుకుంటే తప్పకుండా వారితో సమాలోచన జరుపుతుంది, అటువంటి అగత్యం లేదు. ప్రభుత్వానికి మంచి ఉద్దేశం ఉంది. అందుచేత కాన్‌సెంట్రేట్ చేసి ఒక హాస్పిటల్‌ను ఒక ఫోకల్ పాయింటుగాలోకేట్ చేయాలని అనుకొంటున్నాము. వారు చెప్పిన సలహాలన్నింటినీ సానుభూతితో ఆలోచించి పరిశీలించి అమలు పరచడానికి ప్రయత్నం చేస్తాము.

శ్రీ కె. వెంకటరామయ్య: (గుత్తి): నేను ఎస్టిమేట్సు కమిటీ చైర్మన్‌గా ఉన్నప్పుడు ఓపెన్ హార్టు సర్జరీపైన కార్డియాలజీపైన ఎక్స్‌పర్ట్సును ఎగ్జామిన్‌చేసి వారి ఒపినియన్సు తీసుకొనడం జరిగింది. ఐడియల్‌గా ఉన్న ఎక్విప్‌మెంటును నిజాం ఆర్థోపెడిక్ హాస్పిటల్‌లో కేంద్రీకరించి ఓపెన్ హార్టు సర్జరీ కేసులను తీసుకుంటే బాగుంటుందని. ఎక్స్‌పర్ట్సును పెట్టి చేస్తే బాగుంటుందని రిపోర్టు ఇచ్చాము మంత్రి గారికి కూడా చెప్పాము. వారు అంగీకరించారు. ఆచరణలో కొంత నెమ్మదిగా జరుగుతున్నది కనుక ఆందోళన ఎక్కువ అవుతున్నది. ఏక్విప్‌మెంటు ఐడియల్‌గా ఉండడంవల్ల నేను బాధ పడుతున్నాను సాధ్యమైనంత త్వరలో ఓపెన్ హార్టు సర్జరీ. కార్డియోథెరపిక్ సర్జరీ మొదలైన వన్నీ కలిపి నిజాం ఆర్థోపెడిక్ హాస్పిటల్‌లో పెడతామని అన్నారు. తొందరలో పెడితే బాగుంటుంది. దాని విషయంలో ఏమి చెబుతారు?

శ్రీ టి: జనార్ధనరెడ్డి: పాయింట్ ఆఫ్ ఆర్డర్. ఎస్టిమేట్సు కమిటీ రిపోర్టు హౌసు టేబుల్‌మీద పెట్టకముందే చైర్మన్‌గారు ఆ విషయాలు బయట చెప్పకూడదు.

శ్రీ కె. వెంకటరామయ్య: అది గత సమావేశములోనే టేబిల్‌మీద పెట్టారు. వారు చూడలేదనుకుంటాను.

శ్రీ ఎ: మదన్‌మోహన్.- ఎస్టిమేట్సు కమిటీ రిపోర్టు డైరెక్టరు ద్వారా ప్రభుత్వానికి అందిన మాట వాస్తవం వారు నిజంగా మంచి సిఫార్సులు చేశారు. వీటిని దృష్టిలో పెట్టుకునే ఈ నాడు వర్కింగు కండిషన్సు పెరంబూరు రాయవెల్లూరు. దృష్టిలో పెట్టుకుని నిజాం ఆర్థోపెడిక్ హాస్పిటలులో కేంద్రీకరించాలి అనే ఆలోచనతో ఇది జరుగుతూ ఉంది. ఇప్పుడు ఓంకార్ ఏమి అంటున్నారు అంటే అది చేయడం బాగుంటుంది అంటున్నారు. ఇక్కడనే మనకు భిన్నాభిప్రాయాలు వెంకటరామయ్య గారు ఏమి అన్నారు అంటే మేము అంతా ఇన్‌స్పెక్టు చేసి స్టేటుమెంటు రికార్డు చేయించినాము ఒక్క దగ్గరే కాన్‌సెంట్రేట్ చేయాలని చెప్పారు, ప్రభుత్వం రెండు సలహాలు కూడా ఆలోచించి ఒక సమగ్రమైన ఒక నిర్ణయానికి వస్తుంది. ఇప్పుడు డిసైడు చేసింది ఏమిటంటే నిజాము ఆర్థోపెడిక్ హాస్పటలులో కార్డియాలజీ, కార్డియో సర్జరీ ఆర్థోపెడిక్, నీరో సర్జరీ. సిరాలజీ ఈ ఐదు సూపర్‌స్పెషాలిటీసు ఇప్పుడు మనం కాన్‌సెన్‌ట్రేట్ చేయాలి. ఆల్ ఇండియా ఇన్‌స్టిట్యూట్ మాదిరిగా వీటిని డెవలప్‌చేయాలి దాని తరువాత మనం రీజినల్ హాస్పటల్‌గా డెవలప్ చేయాలి అనే

ఉద్దేశం ఉంది. ఈ నిర్ణయానికి ఇక తిరుగుమాత్రం లేదని మనవి చేస్తున్నాను.

శ్రీ ఎం. ఓంకార్ (నర్సంపేట): డాక్టర్ రాజగోపాలన్‌గారికి వ్యక్తిగతంగా నేను ఇస్తే గౌరవం వచ్చేది లేదు. మంత్రిగారు తీసివేస్తే పోయేది లేదు. ఆయన పనితనము బట్టి ఆయనకు వస్తుంది అది కాదు విషయం. వారు చెప్పిన సేక్సు నేను ఛాలెంజి చేస్తున్నాను సుమారు 2.2 కోట్ల రూపాయలు విలువకలిగినటువంటి ఎక్విప్ మెంటు కేవలం వీరి పక్షపాతం కారణంగా డాక్టరును అక్కడ ఉంచకపోవడం మూలంగా అది నిరుపయోగముగా ఉన్నది. నేను ఋజువు చేస్తాను. అదే రకంగా మరొక రెండు కోట్ల రూపాయలు విలువగలిగిన ఎక్విప్‌మెంటు కూడా అసమర్థులైన డాక్టర్లను మీరు పెట్టడం మూలంగా, పక్షపాతంతో డాక్టరును ఉంచక పోవడం మూలంగా జరిగింది. నేను రుజువు చేయడానికి సిద్ధముగా ఉన్నాను. దీనికి ఏమి ఏర్పాటు చేస్తారు చెప్పండి ఏమి విచారిస్తారు మీ డిపార్టుమెంటునుంచి ఆఫీసర్లను వేస్తారా? లేకపోతే హవుసు కమిటీని వేస్తారా? వేస్తే నేను కూడా ఒక సాక్షిగా ఉంటాను నేను రుజువు చేస్తాను అని చెబుతున్నాను.

శ్రీ ఎ. మదన్‌మోహన్;- అయ్యో అయ్యో అంత ఆవేశమా ఓంకారు గారు?

శ్రీ ఎం. ఓంకార్:- మరి మంత్రిగారికి గుండెజబ్బు రాకుండా ఉండాలి అంటే వారి బదులుగా నేను చేయాలి. లేకపోతే వారికి వస్తుంది అది.

శ్రీ ఎం. మదన్‌మోహన్:- రాజగోపాలన్‌గారి యొక్క నైపుణ్యత విషయంలో వారి ఆర్థిక స్తోమత విషయంలో నేను ఇక్కడ చెప్పడానికి లేదు. నాకు అవసరము కూడాలేదు. ఓంకార్ గారికి వారికి రాజకీయ సంబంధాలు ఉందే వారికి బాగా తెలుసే మోగాని మరి నాకు తెలియదు. నాకు తెలిసే అవసరం కూడా లేదు.

శ్రీ ఎం. ఓంకార్:- నాకు ఆపరేషన్ చేసి ఆయన బ్రతికించారు డాక్టర్లు ఆపరేషన్ చేయడం బాగుండదు. సెకండు టైము ఆపరేషను చేస్తే ప్రమాదము వస్తుంది అని చెబితే ఆయన చేసి నన్ను బతికించారు. అవును **I am grateful to him.**

**Sri A. Madan Mohan: I appreciate the Sentimental involvent of Sri Omkar for his doctor of his own choice. Certainly we all suffer from these sentiments.**

శ్రీ ద్రోణంరాజు సత్యనారాయణ:- ఇప్పుడు ఈ సభకు కొన్ని సాంప్రదాయాలు ఉన్నాయి. ఇది సభ్యులు గౌరవ మంత్రి వాగ్వివాద మాదిరిగా ఈ సభను చిత్రీకరించడం ఇది సభాసాంప్రదాయాలకు విరుద్ధం ఎందుకంటే ఓంకారుగారు సీనియర్ మెంబరు. ఆయన ఆవేశమంతా ఈసభలో చూపించడం ధర్మమా?

మిష్టర్ డిప్యూటీ స్పీకర్: ఇంతకుముందు తమరు కూడా రెండు మూడు సార్లు లేచారు.

శ్రీ ద్రోణంరాజు సత్యనారాయణ:- మీరు పర్మిషన్ ఇస్తే ఫరవాలేదు.

**MR. DEPUTY SPEAKER: I am observing the conduct of the Members. It is not fair.**

శ్రీ ఎస్. జైపాల్‌రెడ్డి : ఓంకార్‌గారికి ఆవేశం, ద్రోణంరాజుగారికి వేశము.

శ్రీ సి. హెచ్. విఠల్‌రెడ్డి : ఈ కార్డియాలజీ పరికరాలు స్థాపించేటప్పుడు ఎక్కడనుండి తెప్పించారు? తెప్పించిన తరువాత కొన్ని పరికరాలు తక్కువ ఉండడం చేత సకాలములో స్థాపించబడలేదు. దీనికి బాధ్యులు ఎవరు? దీనికి ఏమి చర్యలు తీసుకుంటారు చెప్పగలుగుతారా?

శ్రీ ఎ. మదన్‌మోహన్ : ఇది 1979లో కావచ్చు లేక అంతకుముందుకూడా కావచ్చు. సీరమ్స్ ఇండియా లిమిటెడ్‌నుంచి తెప్పించడం జరిగింది. పరికరాలు తక్కువ తెప్పించడానికి బాధ్యులు ఎవరు అని కాదు. కొన్ని పరికరాలు చిన్నవి దొరకకపోవడం మూలాన అది ఫుల్‌గా ఎక్విప్ కాలేదు. 5 ఫిబ్రవరి 1982కి పూర్తిగా అది మేజర్ ఎక్విప్‌మెంటు ఇన్‌స్టాల్ అయిపోయింది. ఇప్పుడే మీ ముందు మనవిచేసినట్టుగా మూడు లక్షలకు సుమారు మాత్రం కొన్ని చిన్న పరికరాలు దొరకకపోవడం వల్ల దీనిని ఫుల్ యుటిలైజేషన్ మనము చేయలేకపోయినాము. త్వరలో అదికూడా ఫుల్‌గా ఎక్విప్ అవుతుంది. ఇక రెండుకోట్ల రూపాయల పరికరాలు బొత్తిగా వృధా అయినాయి అన్నమాట వాస్తవం కాదు. దయచేసి ఇంత ఆవేశానికి వచ్చేముందు తిరిగి ఒకసారి చూడండి. ఇది వారు ఏదో రెండు సంవత్సరాల క్రితం ఉండే ఇన్‌ఫర్మేషన్ అయితే కావచ్చు. ఇదివరకు ఇన్‌స్టలేషన్ కానిమాట వాస్తవం. ఎందుకంటే నిపుణులు వారి సర్వీస్‌కోసం కాకపోవడం ఉన్నది. నా దగ్గరఉన్న సమాచారంబట్టి చెబుతూ ఉన్నాను. సబ్జక్టు టు కరెక్షన్. అటువంటిది ఏమీ లేదు. ఈ వేళ **We are making the best utilisation of the equipment.**

శ్రీ కె.వి. సిద్దయ్య : మంత్రిగారు స్పెషాలిటీస్‌ను ఇక్కడ రాష్ట్ర కేంద్రంలోనే కాకుండా రీజియన్‌లోకూడా డెవలప్ చేస్తామని తెలియజేసినారు. అదేవిధంగా తిరుపతి హాస్పటలులో కార్డియాలజీ, న్యూరాలజీకి సంబంధించి స్పెషాలిటీస్ డెవలప్ చేసేదానికి తగు చర్యలు తీసుకుంటారా?

**Sri A. Madan Mohan : It is a phased programme.**

శ్రీ ఎం. ఓంకార్ ; పాయింట్ ఆఫ్ ఆర్డర్. వాస్తవ విషయాలు ఏవైతే ఉన్నాయో అవి వారు చెప్పడంలేదుఅని నేను అన్నాను. ఇందులో నేను స్పెసిఫిక్‌గా చెప్పింది ఏమిటంటే ఒక లక్షమంది పేషెంటులు ఈ రోజున ఆపరేషనులు అవసరం ఉండగా దానికి తగ్గటువంటి ఎక్విప్‌మెంటు ఉండగాకూడాను సుమారు 2.2 కోట్లు విలువ కలిగినటువంటి పరికరాలు ఉత్తగా పడిఉన్నవి. మరొక రెండు కోట్ల రూపాయల విలువ కలిగినటువంటి పరికరాలు అండర్ యుటిలైజేషను ఉన్నవి. దానికి కారణం సమర్థమైన డాక్టర్లు లేకపోవడంవల్ల అని నేను అన్నాను. ఎంక్వయిరీ చేయమని అన్నాను. మరి దాని విషయమై ఏమీ చేయకుండా సమాధానం దాటవేస్తే ఎట్లా?

**Mr. Deputy Speaker : During the question hour, there is no point of order.**

శ్రీ ఎం. ఓంకార్ : ఇది పాయింటాఫ్ ఆర్డరు కాకపోతే ఎట్లా? మీరు దయ తలిస్తే వారు సమాధానం ఇస్తారు.

శ్రీ ఎ. మదన్‌మోహన్ : ఇప్పుడు నా దగ్గర గవర్నమెంటులో ఎంతమంది అయితే క్వాలిఫైడు డాక్టర్సు ఉన్నారో **We are going to make full utilisation of them.**
ప్రభుత్వంలో లేని సమర్థవంతులైన డాక్టర్లు అదనంగాఉంటే వారి పేర్లు, వారిదగ్గర ఉంటే వారు, నాకు ఇస్తే మేము వారి సేవలుకూడా ఉపయోగించేందుకు ప్రయత్నిస్తాము.

## CONSTRUCTION OF OVER-BRIDGE AT KARAMCHEDU RAILWAY LEVEL CROSSING IN CHIRALA TOWN

26—

*8542-Q—Sri S. Chandramouli (Chirala):—Will the Minister for Roads and Buildings be pleased to state :

(a) whether the Government have sponsored a proposal to the Central Government for the construction of over-bridge at Karamchedu Railway level crossing (Hariprasad Rao Gate); in Chirala Town.

(b) if so, the estimated cost of the same; and

(c) If not, whether the Government would consider to move the Central Government in view of the public interest?

మునిసిపల్ పరిపాలన శాఖ మంత్రిణి (శ్రీమతి బి. సరోజిని పుల్లారెడ్డి):

(ఎ) లేదండీ.

(బి) ఈ ప్రశ్న కు తావులేదు.

(సి) లేదండీ.

శ్రీ ఎస్. చంద్రమౌళి : ఈ రైల్వే లెవెల్ క్రాసి గువద్ద అటు పడమర వైపుగా పర్చూరు తాలూకా చిలకలూరిపేట తాలూకా నరసరావుపేట తాలూకా తూర్పు వైపున పొన్నూరు నిడుబ్రోలు, రేపల్లె అటు సైడుకి సంబంధించినటువంటి ట్రాఫిక్ గము నివస్తూ ఉన్నారు. అలాంటి పరిస్థితిలో దీనిని గురించి ఎన్నోసార్లు రిప్రజెంటేషనులుకూడా ఇవ్వడం జరిగింది. బై ఎలక్షన్సు సంవత్సరంలో ఒక మంత్రి వర్యులు ఇది తప్పనిసరిగా చేపట్టి ప్రజలకు రక్షణ కలిగిస్తామని చెప్పడంకూడా జరిగింది. గాని దీనిని గురించి ఏమైనా ఆలోచనలు జరిగినాయా. రెండవది, కనీసం అవి

జరగకపోతే ఇప్పుడైనా జరిపిస్తారా? దానిలో ఫీజిబిలిటీ లేకపోతే అది ఎలక్ట్రిపై చేసిన దువల్ల చాల ప్రమాదాలు జరుగుతున్నాయి కాబట్టి కాలిమార్గం ఏర్పాటు చేసేదానికి ఆలోచిస్తారా ?

శ్రీమతి బి. సరోజిని పుల్లారెడ్డి : అక్కడ ఆ ప్రపోజల్ గవర్నమెంటుది ఏమీ లేదు. ఏ మంత్రివర్యులు చెప్పినారో నాకు తెలియదు. ప్రపోజల్ లేదు. మొన్ననే కౌన్సిలు ఛైర్మన్‌గారు ప్రభుత్వాన్ని రిక్వెస్టుచేసినారు. చేసి. ఈ కారంచేడు లెవెలు క్రాసింగు దగ్గర చేయకూడదు. ఓవర్ బ్రిడ్జి రాకూడదు వస్తే చాల నేరోగా ఉంది కాబట్టి ఫైరుస్టేషను దగ్గర కట్టిస్తే బాగుంటుంది అని అభిప్రాయాన్ని వారు సూచించారు. దాని కాస్టు ఒక కోటి రూపాయలు అవుతుంది. 30 లక్షల బ్రిడ్జికి 70 లక్షలు ఇప్పుడు ఎప్రోచ్ రోడ్డుకి ఓవర్ బ్రిడ్జికి అవుతుంది. Though we appreciate the need of the bridge, but there are other priorities like water supply, improvement of slums and better sanitation. Even then as the hon. member has said certainly we will place it before the Central Government and see what can be done. Suppose if they accept 50%, as their norms permit, we will see as to how we could provide the money.

శ్రీ ఎస్. విజయరామరాజు నాగూర్-ST) ; అధ్యక్షా. మనదేశం పురోగమిస్తోందో లేకపోతే తిరోగమిస్తోందో నాకు తెలియడం లేదు. మేము సాధారణంగా గోదావరి ఎక్స్‌ప్రెస్‌లో వస్తూ ఉంటాయి. విశాఖపట్టణంనుంచి హైదరాబాదుకి. 10,15 చోట్ల లెవెల్ క్రాసింగు దగ్గర పూర్తిగా ట్రాఫిక్ జామ్ అవుతుంది. అందు చేత మొత్తం ఇటువంటి రద్దీగాఉండే ప్రదేశాలలో ఓవర్ బ్రిడ్జిలు నిర్మాణంచేసే కార్యక్రమం ఏమైనా ఉందా? అటువంటి మాష్టర్‌ప్లాను ఏదైనా మీరు సెంట్రల్ గవర్నమెంటుకి సమర్పించారా ?

Smt. B. Sarojini Pulla Reddy : I don't know whether it comes under the Roads and Buildings Department. All the same, since the hon'ble Member is there, we will get it examined.

BRIDGE ACROSS PALER RIVER NEAR KUMMARAKUNTA

27—

*8606-Q-Smt. Mallu Swarajyam (Thungathurthy), Sarvasri M. Omkar (Narsampet) and A. Laxminarayana. (Mirayalaguda):- Will the Minister for Roads and Buildings be pleased to state :

(a) When the Bridge across Paler River near Kummara Kunta in Warangal District on the P.W.D. road linking Suryapet with the Khammam-Warangal P.W.D. road near Danthalapalli was sanctioned;

(b) When was the work started;

(c) the stage at which the work stands now;

(d) the time by which is will be completed; and

(e) the name of the Contractor for the same and the reasons for the abnormal delay?

(Sri M. Manik Rao) Minister for Roads & Buildings

a) The administrative approval for the above work was given by Government in April, 1977. Technical saction was given by the Chief Engineer (Roads & Administration) in 1978.

(b) The work was started on 14-12-1978.

(c) The bridge and approaches on Dantalpally side is completed. The work on Nimmikal side is in progress.

(d) The entire work is expected to be completed by March or end of April 1982.

(e) The name of the Contractor is Sri N. Ramachandra Reddy. The delay is due to slow progress of the work by the Contractor.

శ్రీ ఎన్. రాఘవరెడ్డి : ఈ పనిని 1978లో కంట్రాక్టరుకు అప్పగించినారు. ఇప్పుడు మనము 1982లో ఉన్నాము. అగ్రిమెంటు ప్రకారం అతను యెప్పుడు పూర్తి చేయాలి? అతను అగ్రిమెంటు ప్రకారం ఆ పని పూర్తిచేయకపోతే యెందుకు కేన్సిల్ చేయలేదు? ఈ రేట్లు పెరిగినదానికి ఎస్టిమేషన్ పెంచినారా?

శ్రీ ఎం. మాణిక్యరావు : గౌరవ సభ్యులు అడిగినది కాంట్రాక్ట్ ఒక సంవత్సరమే ఉంటుంది. దీనిలో రోడ్డుమీద పని డిలె అయింది. ఆ డిలేకు డిపార్టుమెంటు రెండుసార్లు పెనాల్టీ వేసింది. ఆ కంట్రాక్టు కేన్సిల్‌చేస్తే ఆ వర్క్ మరల చేయాలనే దానికి 3 సంవత్సరములు అవుతుందని డిపార్టుమెంటు యింట్రెస్ట్ ఆఫ్ ది వర్క్ అనే దానికి పెనాల్టీ వేసింది. 16-12-9830న రూ. 1000లు పెనాల్టీ వేయడం జరిగింది. మరం లాస్ట్ వార్నింగ్ యిచ్చి 2-7-1981న రూ. 1,000లు పెనాల్టీ వేయడం జరిగింది.

శ్రీ ఎన్. రాఘవరెడ్డి : రివైజ్ ఎస్టిమేటుకు మరల రేట్లు పెంచినారా?

శ్రీ ఎం. మాణిక్యరావు : రివైజ్ ఎస్టిమేటుచేస్తే కాంట్రాక్టర్ యింకా రేటు పెంచుతాడు. ఉన్న ఎస్టిమేట్‌కు షార్ట్ ఆఫ్ ఫండ్ ఉన్నదానిలో పని చేయడానికి టెండర్ కాల్ అయిన తర్వాత, ఎస్టిమేట్ అయిన తర్వాత, అగ్రిమెంటు అయిన తర్వాత మనము రేటు చేంజ్ చేయలేము. నేను మనవిచేసినట్లు మొత్తం పని మార్చి లోపలనే పూర్తికావలసిన పరిస్థితి ఉంది.

శ్రీమతి మల్లు స్వరాజ్యం (తుంగతుర్తి) : ఈ మార్చిలో పూర్తి అవుతుందని మంత్రిగారు చెబుతున్నారు. బహుశ అది అధికారులు వారికి వ్రాసి ఇచ్చారు. వారు

చదివి ఉంటారు కాని 1982 మార్చిలో, ఆ పని జరుగుతున్న దానిని బట్టి చూస్తే కాదు. అది యింకా ఒక సంవత్సరం అయినా పూర్తి కాని పరిస్థితి ఉంది. అటువంటి సమాధానాలు వారు వ్రాయడం, మంత్రిగారు మాట చెప్పడం మేము నోరు మూసు కొని కూర్చోనడంవల్ల ప్రయోజనం లేదు. నేను యింకా 3 నెలలు టైము యిస్తు న్నాను. ఈ మూడు నెలల లోపల పూర్తిచేయడానికి ఆ కార్యక్రమాలు నడిపిస్తారా?

శ్రీ ఎం. మాణిక్యరావు : ఆ కంట్రాక్టరుమీద, నామీద దయచూపినందుకు వారికి ధన్యవాదాలు. నేను అది మార్చిలో అయ్యే దానిని జాగ్రత్తగా ఆలోచించి ఏప్రియల్ అని అన్నాను. వారు అడిగినట్లు 3 నెలల లోపల దానిని పూర్తిచేసి గౌరవ సభ్యులు మల్లు స్వరాజ్యంగారిని యీ బ్రిడ్జిమీదకు తీసుకొనివెళ్ళే బాధ్యత తీసుకుంటా నని చెబుతున్నాను

శ్రీమతి మల్లు స్వరాజ్యం : మూడు నెలల తర్వాత ఆ హామీకి యెవరు జవాబు దారీ? ఈ హామీ నెరవేరకపోతే యేమి చేస్తారు?

మిస్టర్ డిప్యూటీ స్పీకర్ : దీనికి ఎస్యూరెన్స్ కమిటీ ఉందికదా. అక్కడ రెఫ్యూచేయవచ్చును.

శ్రీమతి మల్లు స్వరాజ్యం : అక్కడ పని జరగడం లేదు. చాలా అన్యా యంగా ఉంది. మంత్రిగారు అక్కడకు వెళ్ళిచూస్తేతప్ప ఆ పనికాదు.

శ్రీ ఎం. మాణిక్యరావు : ఏప్రియల్ అని మనవిచేసినాను. వారు 3 నెలల లోపల చేయమని అన్నారు. అందుకు వారికి ధన్యవాదాలు. ఆ పని 3 నెలలలోపు పూర్తిఅయ్యేదానికి ప్రయత్నంచేసి మల్లు స్వరాజ్యంగారు అడవులలోకాని యెక్కడ ఉన్నాకాని వారి యింటికి వెళ్లి ఆ బ్రిడ్జి పూర్తిఅయిన తర్వాత వారిని అక్కడకు తీసుకొని వెడతానని తమద్వారా హామీ యిస్తున్నాను.

Mr. Deputy Speaker : L.A.Q. No. 28 is postponed at the request of the Member.

## POLICE FIRING ON THE STUDENTS AT ELURU

29--

*9059 Q-Sri M. Omkar Smt. G. Dhanasuryavathi (Nidumolu-SC) K. Satyanarayana. M. Venkaiah Naidu (Udyagiri), Poola Subbaiah (Markapur) and D. China Mallaiah (Rapadurg) :- Will the Chief Minister be Pleased to state;

(a) whether it is a fact that on 10-12-81, the police at Eluru town in West Godavari district resulting in the death of one student and injures to many;

(b) if so, the action taken thereon:

(c) whether it is also a fact that memorandum dated 13-12-81 was submitted to the Chief Minister by all party leaders; and

(d) if so, the action taken thereon?

శ్రీ భవనం వెంకట్రాం

(ఎ) ఔనండి

(బి) (సి) (డి) కాల్పులకు దారితీసిన పరిస్థితుల గురించి కనుక్కోవడానికిగాను పదవీ విరమణచేసిన ఆంధ్రప్రదేశ్ హైకోర్టు జడ్జి శ్రీ షరీఫుద్దీన్ అహ్మద్ అధ్యక్ష్యంలో న్యాయసంబంధమైన విచారణ జరపమని ఆదేశించడం జరిగింది. నివేదిక రావలసి ఉన్నది.

(పై సమాధానం ముఖ్యమంత్రిగారి ఆమోదం పొందినది)

(యు.ఓ. నోటు నెం. 67/ప్రధాన బి/82-2తేది. 18-3-82)

శ్రీ ఎం. ఓంకార్ : కాల్పులు జరిగింది 10-12-1981. ఈ న్యాయ విచారణ కోసం ఆ రిటైర్ జడ్జిని యెప్పుడు నియమించినారు? ఏ టైములోపల న్యాయ విచారణ పూర్తిచేసి యివ్వాలని అన్నారు? ఇప్పుడు ఆ విచారణ యే స్టేజ్‌లో ఉంది.

శ్రీ భవనం వెంకట్రాం : 29-1-1982న వారిని నియామకం చేస్తూ ఆర్డర్స్ చేయడం జరిగింది. వారు త్వరలోనే నివేదిక అందచేస్తారు. వారికి రిమైండర్ కూడా పంపిస్తాము.

శ్రీ ఎం. ఓంకార్ : వారికి టైము లిమిట్ పెట్టినారా?

Sri B. Venkatram: I will find out and let you know.

శ్రీ ఎం. వెంకయ్యనాయుడు : ఈ కాల్పులపైన న్యాయవిచారణ జరిపే ముందు యెవరయితే యీ కాల్పులు జరపడానికి కారకులో ఆ అధికారులు ఆర్.డి.ఓ, జాయింట్ కలెక్టర్, సూపరింటెండెంట్ మున్నగువారిపైన చర్య తీసుకోవాలని విద్యార్థులు, అఖిలపక్ష నాయకులు ముఖ్యమంత్రిగారిని కోరినమాట వాస్తవమేనా? దానిపైన ప్రభుత్వం యే చర్య తీసుకున్నది సభకు తెలియజేస్తారా?

Sri B. Venkatram : When iudicial enquiry is there it will not be proper to take any action. All action will follow after the judicial enquiry report is received. If it is considered they are wrong, necessary action will be taken.

Sri M. Venkaiah Naidu : When the enquiry is going on and if the officers are kept at the same place, how can you expect fair

enquiry. The outgoing Chief Minister had accepted their minimum need.

శ్రీ భవనం వెంకటార్రాం : ఆ విషయంలో ఎంక్వయిరీకి భంగంగా ఉంటుం దనే ఉద్దేశ్యం కనుక ఉన్నట్లయితే పూర్వపు ముఖ్యమంత్రిగారు యేమయితే చెప్పి నారో తప్పకుండా దాని ప్రకారం చర్య తీసుకోవడం జరుగుతుంది.

శ్రీ బి. జ్ఞానప్రకాశం : చనిపోయిన విద్యార్థికి నష్టపరిహారంకాని ఎక్స్ గ్రేషియాకాని యేమైనా ధన సహాయం చేయడానికి ప్రభుత్వం నిర్ణయం చేసిందా? నిర్ణయంచేస్తే యెంత యిచ్చినారు?

శ్రీ భవనం వెంకటార్రాం : చనిపోయిన విద్యార్థి కుటుంబానికి రూ. 15,000లు యివ్వడం జరిగింది. అది డిసెంబర్లో కూడా చేయడం జరిగింది.

శ్రీ పూల సుబ్బయ్య (మర్కాపూర్) : ముఖ్యమంత్రిగారు సమాధానంచెబుతూ అది ఎంక్వయిరీలో ఉందని అన్నారు ఎంక్వయిరీకి ప్రెజుడీస్ చేసేటటువంటివి చెప్పకూడదు కాని ఫేక్ట్స్ చెప్పడంలో తప్పు యేమీలేదు. దీనికి రూలింగ్ కూడా ఉంది. ఇక్కడ చూసినట్లయితే.

Whether it is also a fact that memorandum dated 13-12-81 was submitted to the Chief Minister by all party leader ?

అది పేపర్లో కూడా వచ్చింది. అది ప్రెజుడీస్ చేయదు. మెమోరాండం లో ఉన్న అంశాలు యేమిటి? దానిపైన యే యే చర్యలు తీసుకున్నారు అనేది తర్వాత వినవచ్చును.

శ్రీ భవనం వెంకటార్రాం : మెమోరాండం యివ్వడం జరిగింది. దానిలో యే విధంగా లాఠీచార్జ్ చేయడం జరిగింది. తర్వాత విద్యార్థులపైన యే విధంగా ఫైర్ చేయడం జరిగిందనే విషయాలు లోక్ దళ్, కాంగ్రెసు-యు, జనతా సి.పి.ఐ. వారంతా మెమోరాండం యిచ్చినారు. ఇందాక గౌరవ సభ్యులు వెంకయ్యనాయుడు గారు చెప్పినట్లుగా కాల్పులకు బాధ్యులయిన ఆర్.డి.ఓ.ను సస్పెండ్ చేయాలని, మృతి చెందిన వారి కుటుంబానికి నష్టపరిహారం చెల్లించాలని విద్యార్థులపైన కేసులు రద్దు చేయాలని అడిగినారు.

శ్రీ పూల సుబ్బయ్య: ఒకరికి రూ. 15,000 లు ఇచ్చినామన్నారు. మంచిదే. దెబ్బ తగిలిన వారికి నష్టపరిహారం యివ్వలేదన్నది మాకు వచ్చిన భోగట్టా. దెబ్బ తగిలిన వారెంతమంది? వారికి నష్టపరిహారం యిచ్చినారా? లేదా?

9-30 a. m. శ్రీ బి. వెంకటార్రాం : ఎక్స్ గ్రేషియా పే చేయాలని కలెక్టరు ప్రపోజల్ పంపారు. అది పరిశీలనలోవుంది.

Sri S. JAIPAL REDDY :- Sir, if the previous Government had thought it fit to institute judicial enquiry, it only means that the previous Government had seen a primafacie case on the plea of the opposition Leaders that the judicial enquiry was warranted and that such local officers of R.D.O., Joint Collector and the S.P., had acted in a prejudicial manner. If that is the case, why they should be kept there at all and why cannot Government give an assurance straight away that they are being shifted.

Sri B. VENKATRAM : Sir, I cannot agree with the view of the Hon 'ble Member that even is a judicial enquiry is ordered, there would be offence. It is not proper also to construe like that. It will b just putting the cart before the horse in a Judicial Enguiry it can go dotn ways It is for impartial appraisal of the facts which happeneb then and for the conclusion of the Judge, whether the official, in his good faith has acted properly or exercised it beyond that was expected that has to be seen. So It is not proper to draw conclusions simply on the fact that we have appointed a judicial enquiry.

శ్రీ పి. జనార్ధన రెడ్డి:- విద్యార్థులకు, పోలీసులకు సంఘర్షణ ఎందుకు జరిగింది? ఫయిరింగ్ ఆర్డరు ఎవరు వేశారు?

శ్రీ బి. వెంకట్రాం:- లోకల్ ఆర్. డి. ఒ ఫయిరింగ్ ఆర్డరు వేశారు.

శ్రీ ఎం. ఓంకార్:- జుడిషియల్ ఎంక్వయిరీ వేసినంతమాత్రాన నేరము ఋజువయిందని అర్థము కాదు. ప్రయిమాఫేస్ కేసు వుంది కాబట్టి మనము జుడిషియల్ ఎంక్వయిరీ వేశాము. జుడిషియల్ ఎంక్వయిరీ సక్రమంగా సాగడానికి నేరస్థు అని ఆరోపించిన అధికారులను అక్కడ వుంచడం బాగుండదు, కనుక బదిలీ చర్య తీసుకొన్నట్లు కాదు. So, to facilitate a fair enquiry, you can transfer them.

శ్రీ బి. వెంకట్రాం:- మరల గౌరవ సభ్యులకు మనవి చేస్తున్నాను. జుడిషియల్ ఎంక్వయిరీ ఆర్డరు వేయడమంటేనే ప్రయిమాఫేసీ కేసు వున్నట్లుగా భావించడం మంచిది కాదనే మాట. ఎందుకంటే ఎప్పుడయినా జుడిషియల్ ఎంక్వయిరీ ఆర్డరు ఎందుకు వేస్తామంటే న్యాయబద్ధంగా అతను సరియైన పరిస్థితిలో వున్నాడా? లేదా? అనే విషయం చర్చ చేయడానికి జరిగినటువంటి పద్ధతిని దర్యాప్తుచేసి సరియైన విచారణ జరపడానికి మనము ఆర్డరు వేస్తాము ఆ పరిస్థితులలో ముందు ప్రయిమా ఫేసీ కేసు వుందని చెప్పడం బాగు లేదు. గౌరవ సభ్యులు ఓంకార్ గారు అడిగినట్లుగా ఈ ఆర్. డి. ఒ., జాయింట్ కలెక్టరును వాళ్లనిద్దరిని బదిలి చేయడం జరిగిందని మనవి చేస్తున్నాను.

శ్రీ ఎం. వెంకయ్యనాయుడు :- దానిమీద పెద్ద ఆందోళన జరగడం. ఈపక్షము వారు, ఆ పక్షము వారు యువజన నాయకులు అక్కడకు వెళ్లి ఖండించడం జరిగింది.

పోలీసు హైహాండెడ్‌నెస్, అనవసరంగా ప్రొవొకేటివ్‌గా బిహేవ్ చేస్తున్నట్లుగా తెలిసింది. మీరు అక్కడున్న ఏస్, పి. అక్కడ కాల్పులు ఎవరి అధ్వర్యములో జరిగాయో, వారిమీద చర్య తీసుకోకుండా కనీసము బదిలీ కూడా చేయకుండా. మేము విచారణ జరిపిస్తామంటే న్యాయము ఎట్లా జరుగుతుందని అనుకోవలెను.

శ్రీ బి. వెంకట్రాం:- న్యాయ విచారణలో వారు తప్పు చేశారని నిర్ణయను అయిన తరువాత వారిపైన చర్య తీసుకొంటాము.

SRI M. VENKAIAH NAIDU:- Sir, it is true that if it is proved that they are guilty, they will be punished. but.

SRI B. VENKATRAM:- It is only for the appraisal of the fact and to come to correct conclusions. the judicial enquiry is ordered·

SRI M. VENKAIAH NAIDU: So, the Government is not serious about the imparticality of the enquiry. You want all officers to be kept there why?

SRI B. VENKATRAM:– Because the Government is very serious about it the judicial enquiry is ordered, which will not be ordtnarily.

BURNING OF HOUSES OF HARIJANS OF GUNTAPALLI VILLAGE BY THE RYOTS

30–

*8027 (M)- Q- Sri V. Sivarama krishna Rao : Badvel will the Chief Minister be pleased to state;

(a) whether it is fact thar nearly 20houses of harijans of Guntapalli (V) taluk are furnt and 50 houses are destroyed by the local royots of the area on 16-2-81 in day light;

(b) if so whether it is also a fact that the victims of the incidents preferred a police complaint; and

(c) if so the action taken thereon?

ముఖ్యమంత్రి శ్రీ బి. వెంకట్రాం):

(ఎ) (బి) (సి) 16 2.1981న తిరువెంగళపురం నేతపనివారు సర్వ శ్రీ శ్రీ జ్ఞానయ్య కృష్ణయ్య. సుబ్బరామయ్య, జి. చెన్నయ్యల ప్రేరణపై రూ, 150, విలువగల పదిహేను పందెళ్లను తగుల బెట్టారు, బద్వేల్ ఆర్. సి. ఎం. చర్చిలో ఉద్యోగి శ్రీ ఎం. దేవరాజు ఇందుకు సంబంధించి ఒక ఫిర్యాదు ఇచ్చారు, బద్వేల్ పోలీస్ స్టేషన్‌లో క్రయిమ్ నెం. 11./81లో ఒక కేసును రిజిస్టరు చేశారు. అది బద్వేల్ జుడీషియల్ మున్సిఫ్ మేజిస్ట్రేట్ ఫైలులో సి. సి. నెం.64/ 82గా తీసుకోబడింది, దాని విచారణ జరగవలసివున్నది.

శ్రీ ఎం. వెంకయ్య నాయుడు:- వారిపైన ఏ ఏ సెక్షన్స్ క్రింద కేసు పెట్టారు.? హరిజనులను వారాన్ చేయడం పైన కేసు బుక్ చేశారా?

శ్రీ బి. వెంకట్రాం:- సెక్షన్స్ 147, 148, 324, 436 ఐ. పి. సి. 71 పి సి క్రింద బద్వేల్ పోలీసు స్టేషన్‌లో కంప్లయింట్ రిజిష్టరు చేశారు. ఆ విధంగా కేసు పెట్టారు.

శ్రీ ఎం. ఆదెయ్య:- అసలు ప్రశ్న ఏమిటంటే గుంటుపల్లి గ్రామములో స్థానిక అగ్రకులానికి చెందిన రైతులు హరిజనులకు చెందిన 20 ఇండ్లను కాల్చివేసిన మాట వాస్తవమేనా అని అన్నారు. అవి మనుషులు నివశించేయిండ్లు. కాని ముఖ్యమంత్రిగారు వారి సమాధానములో 'పందిళ్లు' అని అన్నారు. ఏది వాస్తవము? ఇండ్లను తగులపెట్టిన దానిమీద ఏమి చర్య తీసుకొన్నారు? ఇకమీదట ఆ విధంగా జరగకుండా ఏమిచర్య తీసుకొంటారు?

శ్రీ బి. వెంకట్రాం:- అవి వారుండే హట్స్ పూరిండ్లు. వారుండే ఇళ్లు.

శ్రీమతి జి. ధనసూర్యవతి:- హరిజనుల, ఆర్థిక, సాంఘిక, వెనుకబడిన తనాన్ని చూచి, వాళ్లను చిన్నగా చూడడం, వారి గృహాలను దహనము చేయడం వారిపై అత్యాచారాలు చేయడం ఎవరికీ తెలియని విషయం కాదు వారి బాధలు హృదయవిదారకంగా వున్నాయి. ముఖ్యమంత్రిగారు వాళ్లపై ఇటువంటి దుష్ట చర్యలు ఇక ఎపుడూ జరగకుండా చర్యలు తీసుకొంటారా?

శ్రీ బి వెంకట్రాం:- గౌరవ సభ్యురాలు వారికి హరిజనులపై వుండే అభిమానము, ఎంత వుందో అంతకన్నా ఎక్కువ ఆవేదనతో ప్రభుత్వముంది. వాళ్లపైన ఏవిధమైన హెరాస్‌మెంట్ జరిగినా, ప్రభుత్వము ఏ పరిస్థితిలోనూ క్షమించదని మనవి చేస్తున్నాను.

శ్రీ వి. రంగారావు:- వారి మీద చర్య తీసుకొన్నామని అన్నారు. అరెస్ట్ చేశారా?

శ్రీ బి. వెంకట్రాం :- అరెస్ట్ చేసిన తరువాత కేసు పెట్టడం జరిగింది.

శ్రీ వి. రంగారావు :- అరెస్ట్‌చేసి చర్య తీసుకొన్నారా?

శ్రీ బి. వెంకట్రాం:- కస్టడీలోకి తీసుకొని, తరువాత కేసు పెట్టారు.

శ్రీ బి జ్ఞానప్రకాశం:- ముఖ్యమంత్రి గారు జవాబు చెబుతూ 'పందిళ్లను' అని చదివారు. ప్రశ్నలో ఇండ్లను అని చెప్పబడింది. ఏది కరెక్ట్? వాళ్లకు నష్టపరిహారము చెల్లిస్తారా?

శ్రీ బి. వెంకట్రాం:- హట్స్ కు తెలుగులో ట్రాన్స్‌లేషన్ 'పందిళ్లు అని' తర్జుమా చేశారు. అది చదివాను. పందిళ్లు అని అన్నాకూడా తప్పులేదు. వాళ్లు నివశించే ఇండ్లు తగులబడ్డాయి. వీళ్లందరికి ఇండ్లు తయారు చేసేటందుకు చర్యలు తీసుకొంటాము. వారికి ఇతర ఏ ఇబ్బందులు లేకుండా ప్రభుత్వము వసతి కల్పిస్తుంది.

9-40 a. m. Ch. PARASURAMA NAIDU What were the reasons for this attack and is it because they are harijans that the attack was made; or because there is a dispute which is questionable the attack took place? Or has it a colour of communal attack?

శ్రీ భవనం వెంకట్రామ్: ఆ ఇండ్ల స్థలము వీకర్ కోఆపరేటివ్ సొసైటీకి సంబంధించినది. ఈ వీకర్ సెక్షన్స్‌కు ఆ సొసైటీనుంచి స్థలం యివ్వడం జరిగింది. దీనికి సంబంధించిన ఇన్‌ఫర్‌మేషన్‌ను ఆ పేద ప్రజలు ఎలిసిట్ చేసారని మనసులో కక్షలు పెట్టుకొని ఉండడంవల్ల వారు యీ ఇండ్లను నాశనం చేయడం జరిగింది. దీనికి సంబంధించిన కేసు విచారణలో ఉందని మనవిచేస్తున్నాను.

శ్రీ బి. మచ్చేందరరావు (సికింద్రాబాదు): ఈ ఇళ్ళు తగులపెట్టబడిన తరువాత పోలీసులు టైములో యాక్షన్ తీసుకోలేదు. వారు ఎందుకు అట్లాగు చేసారు? ఈ కేసులు అన్‌టచ్‌బిలిటీ యాక్టు క్రింద రిజిష్టరు చేసి వెంటనే ఎందుకు గవర్నమెంటు బాధ్యులైనవారిమీద యాక్షన్ తీసుకోలేదు?

శ్రీ భవనం వెంకట్రామ్: సివిల్ రైట్స్, మరియు అన్‌టచ్‌బిలిటీ యాక్టుల క్రింద యీ కేసుమీద చర్య తీసుకుంటున్నారు. ఇప్పుడు బాధ్యులైన వారిని శిక్షించడంలో ఏ సెక్షన్ కూడా వదిలిపెట్టడంలేదు. పోలీసులు, గవర్నమెంటు కూడా సరైన టైములోనే యాక్షన్ తీసుకోవడం జరిగింది.

శ్రీ కె. ధనరాజు (ఆచంట): ముఖ్యమంత్రిగారి సమాధానంలో ఆ ఇళ్లు పందిరి యిళ్ళు గాను పూరి గుడిసెలుగాను వ్యాఖ్యానించారు. అక్కడ ఆ ఇళ్ల కాలిపోయినందుకు పేద ప్రజలు కాంపెన్‌సేషన్ అడిగితే వారికి పెర్మనెంటు ఇళ్లు కట్టిస్తామని అన్నారు. పెర్మనెంటు ఇళ్ళు కట్టించడానికి ఆ ఇళ్ళను తగులబెట్టించారా? కాన్‌పెంసేషన్ విషయంలోను వారికి పెర్మనెంటు ఇళ్ళు కట్టించడంలోనూ గవర్నమెంటు ఏమి చేస్తారు?

శ్రీ భవనం వెంకట్రామ్: ఆ ఇళ్ళు పెర్మనెంటు అని గాని, టెంపరరీవి అని గాని నేను చెప్పలేదు. ఇళ్ళలో నివసిస్తూ ఉన్నవారికి ఇళ్ళు కట్టించే విషయంలో ప్రభుత్వం చర్య తీసుకుంటుంది అని చెప్పాను. అంతే కాకుండా ఎవరు అయితే యీ విషయంలో తప్పు చేసారో వారిని అరెస్టు చేసి కేసు పెట్టాము. హరిజనుల విషయంలోనూ వారిమీద జరిగే అత్యాచారాల విషయంలోనూ బాధ్యులైనవారిమీద చర్య తీసుకోవడంలో క్షమా దృష్టితో చూడడం అనేది జరగదని మనవిచేస్తున్నాను.

L. A. Q. POSTPONED FROM 12-2-1982

27—

## PRODUCTION OF DOCUMENTARIES BY STATE FILM DEVELOPMENTCORPORATION

*8567 Q-Sri A. Mohan Reddy (Thamballapalli) :-

Will the Chief Minister be pleased to state :

a) Whether there is any proposal with the Government for the production of documentaries by the State Film Development Corporation on the social evil customs such as dowry, untouchability and corruption for educating the public in rural and urban areas through 16 mm. projectors ; and

b) Whether the Government propose to take up similarly, the production of documentaries on the historical importance and natural wealth and resources of various districts in the State ?

శ్రీ భవనం వెంకట్రాం :

(ఎ) (బి) డాక్యుమెంటరీలను నిర్మించడం, కొనుగోలు చేసేపనిని ప్రభుత్వం ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర చలనచిత్ర అభివృద్ధి సంస్థకు అప్పగించింది. ఈ ప్రభుత్వ ఉత్తరువుల ననుసరించి, వరకట్న నిర్మూలన, అవినీతి నిర్మూలన, అంటరానితనం రూపుమాపడం పైన రాష్ట్రంలో ఒక్కొక్క జిల్లాలోని చారిత్రాత్మక ప్రాముఖ్యత ప్రకృతి సంపద, వనరులు మున్నగువాటి పైన డాక్యుమెంటరీల నిర్మాణాన్ని చేపట్టి దానికి ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర చలనచిత్ర అభివృద్ధి సంస్థ నిశ్చయించింది.

శ్రీ పి. జనార్దనరెడ్డి : ఈ డాక్యుమెంటరీల నిర్మాణానికి సంబంధించిన కార్యక్రమం చలనచిత్ర అభివృద్ధి సంస్థ మొదలు పెట్టినదా? రెండవది రాష్ట్ర ప్రభుత్వం దీనికి కేటాయించిన డబ్బు ఎంత?

శ్రీ బి. వెంకట్రాం : ఈ డాక్యుమెంటరీలకు సంబంధించి మెటీరియల్ తయారుచేయమని గవర్నమెంటువారు ఆర్డరు చేయడం జరిగింది. ఫిలిమ్ డెవలప్ మెంటు కార్పొరేషన్. ప్రొడ్యూసర్స్‌నుంచి వాటికి సంబంధించిన స్క్రిప్టు తయారు చేయమని అడిగారు. ఆ స్క్రిప్ట్ కార్పొరేషన్‌కు అందిన తరువాత దానిమీద తగిన చర్య తీసుకోవడం జరుగుతుంది.

శ్రీ పి. జనార్దనరెడ్డి : ఆ డాక్యుమెంటరీలు తయారుచేయడానికి ఎంత డబ్బు ప్రభుత్వం బడ్జెటులో కేటాయించింది ?

Sri B. VENKATRAM : Sir, it depends upon the tendered amount. Because the script must be ready, the expenditure mus be worked out and the tendered amount must be finally looked into and whatever is necessary, will be given.

శ్రీ ఎం. ఓంకార్ : వరకట్న నిర్మూలన, అవినీతి నిర్మూలన, అంటరానితనం రూపుమాపడం పైన డాక్యుమెంటరీలు తీయడానికి ప్రభుత్వం చర్యలు తీసుకుంటున్నందుకు వారికి నా ధన్యవాదాలు. తరువాత యీ సంవత్సరంలో తీయబడిన విప్లవశంఖం చిత్రానికి యీ రోజువరకూ కూడా సెన్సారు బోర్డువారు సెన్సార్ సర్టిఫికేటు యివ్వకుండా ప్రొడ్యూసరును చంపుతున్నారు. దానిమీద యీ రాష్ట్ర ప్రభుత్వం ఏమి చర్య తీసుకుంటుంది ?

శ్రీ బి. వెంకటరాం : ఆ సెన్సారు సర్టిఫికేటు విషయంలో అసలు ప్రశ్నకు సంబంధంలేదు కాబట్టి వేరే ప్రశ్న వేస్తే బాగుంటుంది.

శ్రీ పూల సుబ్బయ్య : ఈ వరకట్నం, అవినీతి నిర్మూలన. అంటరానితనం అనేవి డాక్యుమెంటరీలుగా తీయడం చాలా మంచిపని. కాని యీ పని ఎంతకాలంలో ప్రారంభిస్తారో సమాధానం రాలేదు. ఇది ప్రజానీకానికి ఉపయోగపడేది కాబట్టి దీనికి ఏమైనా ఫేజ్డ్ ప్రోగ్రాము ఉన్నదా ?

శ్రీ బి. వెంకటరాం : సమాజానికి ఉపయోగపడే విధంగానూ, నిరక్షరాస్యులను ఎడ్యుకేట్ చేసే విధంగానూ ఫిలిమ్స్ తీయాలనే అభిప్రాయం ప్రభుత్వానికి ఉన్నట్లు గౌరవసభ్యులందరికీ తెలుసు. కాబట్టి యీ డాక్యుమెంటరీలను ఎంత త్వరగా వీలైతే అంత త్వరగా తీస్తాము.

*I will pay personal attention to these matters and see they are produced early.*

శ్రీమతి టి. లక్ష్మీకాంతమ్మ (హిమాయత్ నగర్) : ఇప్పుడు 5 సూత్రాల పథకానికి ప్రభుత్వం ఎక్కువ ప్రాముఖ్యం యిస్తున్నది. కాబట్టి దానికికూడా ప్రాముఖ్యత యిచ్చి ప్రజలను ఎడ్యుకేట్ చేయడానికిగాను డాక్యుమెంటరీలు తీసి పట్టణ, పల్లె ప్రజలకు అందజేస్తారా ?

శ్రీ పి. జనార్ధనరెడ్డి : నేను పేపర్లో చూసాను. ఈ 5 సూత్రాల పథకం గురించి చెబితే లక్నోలో ఎవరినో అరెస్టుచేసిన విషయం వాస్తవమేనా ?

(interruptions)

SMT. T. LAXMI KANTHAMMA : Sir, what is said and has been done–the whole women community is grateful to one person who is no more...

(interruptions)

Sir, if somebody does a good work, if you don't appreciate you cannot have a heart to appreciate. ఈ విషయంలో నా ఒపీనియన్ నేను

చెప్పారు. ఈ రిసూత్రాల పథకము ఏమిటో తెలియదు కాని. అధ్యక్షా, స్త్రీల పరిస్థితి యీరాష్ట్రంలో ఎట్లావున్నదంటే హుస్సేన్‌సాగర్ టాంక్‌బండ్‌మీద నడుస్తూ కామేశ్వరి అనే పి.హెచ్.డి. చేస్తున్న యువతి హుస్సేన్‌సాగర్‌లోకిదూకి ఆత్మహత్య చేసుకొన్నది. ఆమె వ్రాస్తున్న థీసిస్ సమాజంలో యీ స్త్రీలమీద జరుగుతున్న అత్యాచారాలు, వారి సాంఘిక పరిస్థితులు. అటువంటి సంఘటనలు జరుగుతూఉంటే ఏవో మంచిపనులు ప్రజలకోసం చేస్తున్నామనుకోవడం పొరపాటు.

షేమ్ షేమ్ షేమ్.

ప్రతిపక్ష కేకలు.

అధ్యక్షా, ఎంతోమంది ఆడపిల్లలు యీ వరకట్న దురాచారానికి బలై చనిపో తున్నారు. కేవలం-హుసేన్‌సాగర్ చెప్పిన కథలు-అని ఎవరెవరు చనిపోయారు; ఏ కారణాలవల్ల చనిపోయారు తెలుసుకుని దానిని ఫిలిమ్ తీయించే ప్రయత్నం చేస్తారా? 9-50 a. m.

శ్రీ బి. వెంకటరాం: వరకట్నం చాలా పెద్ద దురాచారమని ఇక్కడవున్న వారమంతా భావిస్తున్నాం. దురదృష్టవశాత్తూ మనం యీనాడు ఎలాంటి సమాజంలో వున్నామంటే-యీ వరకట్నం గురించి మనం ఎంతచెప్పినా-యీ వరకట్న విషయంలో యీ సమాజం చిక్కుకుపోయింది. ఐతే, యీ విషయంలో, హృదయం లేకుండా ఎవరైతే యీ వరకట్నం అడుగుతున్నారో అలాంటి వారికి-ఎక్కడయినా ఒక మూల అయినా ప్రేమ, హృదయం, ఔదార్యంవుంటే, వారికి హృదయ పరివర్తన కలగడానికి, ఉత్తేజం కలగడానికి తీసుకోవలసిన అన్ని రకాలైన చర్యలు యీ విషయంలో తీసుకుంటామని, ప్రజలను యీ విషయంలో ఎడ్యుకేట్ చెయ్యడానికి ప్రయత్నిస్తామని మనవి చేస్తున్నాను. ఈ సమాజాన్ని చీడపురుగుగా పట్టి పీడుస్తున్న యీ మహమ్మారిని పారద్రోలడానికి అందరూ పూనుకోవాలి, ఏ ఒక్క పార్టీవల్లనా కాదు, ప్రజానీకమంతా యిందుకు పూనుకోవాలి. ఈ సమస్యపై మీ అందరికి నచ్చే విధంగా డాక్యుమెంటరీన్ నిర్మిస్తున్నామని మనవిజేస్తున్నాను.

శ్రీ గౌతులచ్చన్న : ఈ వరకట్న నిషేధం, అన్‌టచబిలిటీ గురించి-మనం స్వాతంత్ర్యం వచ్చిన దగ్గరనుంచి-అంతకుపూర్వం గాంధీగారు ఏమిచేశారో అటుంచి-స్వాతంత్ర్యం వచ్చిన దగ్గరనుండి-అందరం తీవ్రంగా నిరసిస్తున్నామని ముఖ్య మంత్రిగారు చెప్పారు; ఈ నిరసన ఎల్లకాలం నిరసనగానే వుంటుందని నేను నమ్ముతున్నాను. ఈ డౌరీ, అన్‌టచబిలిటీ గురించి డాక్యుమెంటరీలు తియ్యాలనే సంకల్పం ప్రభుత్వానికున్నట్టు చెప్పారు; విప్లవశంఖం అనే చిత్రంలో యిటువంటి సందర్భాలు వున్నాయేమో పరిశీలించి, వుంటే, వాటిని డాక్యుమెంటరీగా తీసుకునే విషయం ప్రభుత్వం ఆలోచిస్తుందా?

శ్రీ బి. వెంకటార్యం : ఇందాక ఓంకార్‌గారి ప్రశ్నకు సమాధానం చెప్పి నప్పుడు లచ్చన్నగారు లేకపోయివుండవచ్చు. It is a separate subject.

శ్రీ గౌతు లచ్చన్న : ఇది సెపరేట్ సబ్జెక్టు కాదు...

శ్రీ బి. వెంకటార్యం : నా సమాధానం నేనింకా పూర్తిచెయ్యలేదు. సీనియర్ సభ్యులుకూడా తొందరపడితే ఎట్లా. ఆ 'విప్లవశంఖం'లో ఏమివుందో, వారు ఎందుకు అభ్యంతరం చెప్పారో నాకు తెలియదు. నేను తప్పకుండా ఆ వివరాలు తెలుసుకుని వారు చెప్పినట్లుగా అటువంటివేమైనా వుంటే, అభ్యంతరకరమైనదేమీ లేకపోతే ఆ విషయాలు తెలుసుకుని నేను చర్యతీసుకుంటాను: ఐతే, ఇక్కడ ప్రశ్నకు సమాధాన రూపంలో దానిపై నేనొక నిర్ణయం ప్రకటించడం మంచిదికాదని మనవిచేస్తున్నాను.

శ్రీ ఎ. పరంధాములు : జైపాల్‌రెడ్డిగారు వారి సిస్టర్‌కు ఎంత యిచ్చారో చెప్పమనండి.

శ్రీ బి. వెంకటార్యం : ఈ విషయంలో వారు. వీరు అని కాదు; చాలామంది చేస్తున్నారు. వ్యతిరేకంగా మాట్లాడేవారుకూడా చేస్తున్నారు. ఒకరు అని అనడం సరి కాదు.

SRI S. JAIPAL REDDY : The Hon'ble Chief Minister is quite good at giving platitudinous orations. The speech which he has delivered now can be part of the documentary that will be produced by this Corporation.

SRI B. VENKATARAM : I want to explain what I have said.

SRI S. JAIPAL REDDY : Does the Chief Minister realise that an evil like the dowry cannot be combated without combating the capitalist system. It is the Congress-I government which is promoting and patronising this in this country.

SRI B. VENKATARAM: For the kind information of the Hon'ble Member, it is not the Congress-I. In fact it is devoted to the ideal of socialism whereas my hon. friend must have an introspection and come back to speak on this dowry system.

శ్రీ ఎం. ఆదెయ్య , ఈ ఫిల్మ్ డెవలప్‌మెంట్ కార్పొరేషన్‌ద్వారా ఇంత వరకు అస్పృశ్యతకు సంబంధించి తీసిన చిత్రాలేమైనా వున్నాయా. వుంటే, వాటిని చూసే భాగ్యం శాసనసభ్యులకు కలుగజేస్తారా?

శ్రీ బి. వెంకటార్యం : తప్పకుండా కలుగజేస్తాం.

శ్రీ ఎ. మోహన్‌రెడ్డి : ఇదివరకు ఇటువంటి డాక్యుమెంటరీస్ కార్పొరేషన్

వారు తీశారా? ఎవరయినా యిటువంటి డాక్యుమెంటరీస్ తీస్తే వాటిని పర్చేజ్ చెయ్యడంద్వారా వారిని ఎంకరేజ్ చేస్తున్నారా?

శ్రీ బి. వెంకటరాం : ఇదివరకు కొన్ని డాక్యుమెంటరీలు తియ్యడం జరిగింది. ఎవరైనా ప్రైవేటు వారు తీశారా, లేదా అన్న ఇన్ఫర్మేషన్ ప్రస్తుతం నా వద్ద లేదుగాని, ఎవరు యీ సబ్జెక్టుపైన మంచిగా తీసినా తప్పకుండా పరిశీలన చేస్తాం.

శ్రీ ఎన్. రాఘవరెడ్డి : ముఖ్యమంత్రిగారు సమాధానం చెబుతూ-వరకట్న నిషేధం విషయంలో ప్రభుత్వానికికూడా చాలా శ్రద్ధ వుంది అన్నారు. దీనిని పోగొట్టడానికి తీసుకోవలసిన ప్రధానమైన చర్యంతో ఒకటి-పురుషులతోబాటు స్త్రీలకుకూడా ఆస్థిలో హక్కు కల్పించడం, అటువంటి చట్టం తీసుకురావడానికి ప్రయత్నిస్తారా?

శ్రీ బి. వెంకటరాం : అది రాష్ట్రప్రభుత్వం చెయ్యవలసిన చట్టం కాదు, వ్యక్తిగతంగా రాఘవరెడ్డిగారికివున్న అభిప్రాయాలే నాకుకూడా వున్నాయి.

శ్రీ ఎన్. రాఘవరెడ్డి : ఇది రాష్ట్రప్రభుత్వం చెయ్యవచ్చు. చెయ్యగూడదనేమీ లేదు.

## L.A.Q. POSTPONED FROM 15-2-1982.

39—

## DISCONTINUATION OF SCHEMES DUE TO NON-AVAILABILITY OF CONDUCTORS AND POLES

*8835 Q - Sri G. Mallikarjuna Rao, (Gurzala) : Will the Minister for Revenue and Power be pleased to state :

a) Whether it is a fact that the execution of several schemes have been discontinued due to non-availability of conductors and poles with the Electricity Board;

b) if so, which are the schemes that have been stopped; and

c) the steps taken by the Board to start them immediately?

నీటిపారుదల, విద్యుచ్ఛక్తిశాఖ మంత్రి (శ్రీ ఎన్. జనార్ధన్‌రెడ్డి) :

(ఎ) కాదండి.

(బి) (సి) ఈ ప్రశ్నలకు తావులేదు.

మరొక విషయంకూడా మనవిచెయ్యాలి. ఈ మెటీరియల్ సప్లయ్‌లో కొంచెం

జాప్యం జరిగింది. ఇటీవల యీ మెటీకియల్ సప్లయ్ విషయంలో ఎక్కడెక్కడ శాంక్షన్డ్ వర్క్స్ వున్నాయి. వాటికి ఎంత మెటీరియల్ కావాలి. అనేది మానిటర్ చేస్తున్నాం. అందువలన, యీ శాంక్షన్ అయిన వర్క్స్‌కు మెటీరియల్ ఇబ్బంది వుండదని మసవిజేస్తున్నాను.

## CONDOLENCE RESOLUTIONS.

On the demise of Sri K. Veeranna and Sri K.V. Ramesham, former M.L.A's.

10-00 a. m. Mr. DEPUTY SPEAKER : There are two Condolence Resolutions. One is-

"This House places on record its deep sense of sorrow on the demise of Sri K. Veeranna, former Member of the Legislative Assembly and conveys its deep sense of sympathy to the members of the bereaved family."

Late Sri K. Veeranna was a member of the Andhra Pradesh Legislative Assembly for two terms 1962-1967 and 1967-1972 having been elected from Burugupadu constituency in East Godavari district. He was a Freedom fighter. He was President of the Cooperative Central Bank, Rajahmundry. He breathed his last or 20-2-1982. May his soul rest in peace.

(The resolution was adopted **nem con**, all members standing in silence for two minutes).)

Mr. DEPUTY SPEAKER : "This House places on record its deep sense of sorrow at the demise of Sri K.V. Ramesam, former members of the Legislative Assembly and conveys its deep sense of sympathy to the members of the bereaved family."

Late Sri K.V. Ramesam was a member of the composite Madras Legislative Assembly and the Andhra Pradesh Legislative Assembly having been elected from Chodavaram constitency in Visakhapatnam district. He was a great Freedom fighter. He breathed his last on 24-1-1982. May his soul rest in peace.

(The resolution was adopted **nem con**, all Members standing for two minutes in silence).

## CALL - ATTENTION TO MATTER OF URGENT PUBLIC IMPORTANCE.

Re: Illegal allotment of large quantities of cement, to big dealers.

(Sri M. Baga Reddy rose to make a statement)

SRI M. VENKAIAH NAIDU: We have made out an issue. We have put the question to the Chief Minister and there are some allegations against the Minister himself. How can the Minister reply when the enquiry is going on.

SRI B VENKATARAM: There is nothing wrong if the Minister concerned replies even if there are allegations against him. Allegations are not made by you or anybody. An enquiry is going on. If you have doubts you can ask; he has got a right of reply.

SRI S. JAIPAL REDDY : The Chief Minister ordered a full-fledged A.C.B. enquiry. That being so, the Minister concerned would not be competent to answer the question fully and justly. Therefore it is for the Chief Minister to intervene and not for the Minister.

శ్రీ సిహెచ్. రాజేశ్వరరావు (సిరిసిల్ల) : రైట్ విషయం కాదు. కొన్ని సందర్భాలలో కొన్ని క్వశ్చన్స్ రైజ్ చేసినప్పుడు ప్రత్యేక పరిస్థితులు వస్తాయి. I am also not objecting to the right of the Minister in his capacity as member-Minister to reply. ఒక మంత్రి ఎలిగేషన్స్ పెద్ద ఎత్తున వచ్చినప్పుడు ముఖ్యమంత్రిగారు ఒక ఎంక్వైరీని ఆర్డరు చేసినప్పుడు These questions get complicated, overlapping each other and and a new question arises as to what should be done. ఒక భాగం మంత్రిగారు మరొక భాగం ముఖ్యమంత్రిగారు చెప్పడం-ఈ భాగం ఆ భాగం అంటూ విడదీయడం సరైనదికాదు. It is just in the interests of the enquiry and in the inrerests of the public that the Chief Minister answers thoroughly,

SRI M. VENKAIAH NAIDU : The Minister has got a right of reply-I agree. But we have raised an issue pertaining to G. A. D. and the Chief Minister must reply and then Mr. Baga Reddy who is the concerned Minister against whom there are allegations can also give his version. That will be in the fitness of things.

SRI B. VENKATARAM : Let us all be open-minded about it. జనరల్ అడ్మినిస్ట్రేషనుకు వేసిన ప్రశ్న ఐనప్పటికి ఈ విషయంలోని పూర్వాపరాలు అన్నీ వివరంగా గౌరవనీయులైన మంత్రిగారికి తెలుసును కనుక విషయాలన్నీ ఆయన చెప్పిన తరువాత ఫర్దర్‌గా నేను క్లారిఫై చేయవలసి ఉంటే చేయడానికి సిద్ధంగా ఉన్నాను. ఒక విషయం చెబుతున్నాను. సిమెంటు ఎలాట్‌మెంటు విషయంలో అవకతవకలు జరిగిఉంటే కేవలం మంత్రికే సంబంధించినదనే అపోహ వద్దు. ఇందులో సంబంధించిన వారెవరు? వారందరూ బాధ్యులు అవుతారు. మంత్రికూడా బాధ్యులు కావచ్చును, కాకపోవచ్చును. ఈ విషయం ఓపెన్ మైండెడ్‌గా గౌరవ సభ్యులు పరిశీలన చేసుకోవడం మంచిదనే మాట మనవిచేస్తున్నాను.

SRI M. VENKAIAH NAIDU: The Minister has already given a statement that he does not know that an A.C.B. enquiry is going on into the issue. మంత్రిగారికి అన్ని విషయాలు తెలుసునని ముఖ్యమంత్రి గారంటున్నారు.

SRI N. JANARDAN REDDY: The call-attention is clearly about the illegal allotment of large quantities of cement to big dealers. There is no reference to A.C.B. or anything. This is a matter entirely relating to the Minister, Major Industries. ఓవర్ అండ్ ఎబౌ ఏదైనా ఉంటే ముఖ్యమంత్రిగారు చెబుతాం అంటున్నారు కదా.

SRI B. VENKATARAM: I am submitting to the House that the Minister may be allowed to speak; he said that he would give a relay of the facts which led to the unfortunate conclusion by some People about this allotment. అన్నీ విన్న తరువాత వారు చెప్పిన సమాధానం సంతృప్తిగా లేకపోతే I am here to assist him or assist the House in coming to proper conclusions. In such a case why should you not bear with the Hon'ble Minister.

10-10 a.m. శ్రీ ఎం. బాగారెడ్డి : అధ్యక్షా, కేంద్రప్రభుత్వం మన రాష్ట్రానికి సిమెంటును ప్రతి పావుసాలుకు 3.2 లక్షల టన్నుల నుంచి 3.5 టన్నులదాకా కేటాయిస్తున్నది. మన రాష్ట్రంలో ప్రతి పావు సాలుకు దాదాపు 8.5 లక్షల టన్నుల గిరాకీ ఉన్నది. కాగా మనకు చేస్తున్న కేటాయింపు మాత్రం మరీ తక్కువగా ఉన్నది. నీటి పారుదల, విద్యుచ్ఛక్తి, చిన్నతరహా పరిశ్రమలవంటి రంగాలకోసం ఎక్కువగా ప్రత్యేకించడం జరుగుతున్నది. ఆ కారణంచేత పబ్లికుకోసం చేసే పంపిణీ చాలా తక్కువగా ఉన్నది. రాష్ట్రప్రభుత్వం ఈ విషయాలన్నిటిని కేంద్రం దృష్టికి తీసికొచ్చింది. రాష్ట్రానికి చేసే కేటాయింపును మరింత పెంచవలసిందిగా కేంద్రాన్ని పదే పదే కోరుతూ వచ్చింది. రేటు కాంట్రాక్టు వర్గ పరిధిలోనికిరాని ప్రయివేటు భారీ వినియోగదార్ల గిరాకీ గురించి వెంటనే తెలియజేసినట్లయితే ఏడాది నాల్గవ పావుసాలులో అదనంగా మరికొంత కేటాయించటాని" ఆస్కారం ఉన్నట్లుగా మద్రాసులోని ప్రాంతీయ సిమెంటు కంట్రోలరు 1981, డిసెంబరు మధ్యలో తెలియజేశారు. అయితే, కేటాయింపు కాగల సిమెంటు ఎంతో నిక్కచ్చిగా తేలకుండా ఉండింది. ప్రాంతీయ సిమెంటు కంట్రోలరు చేసిన సూచనను పురస్కరించుకొని తయారుచేసిన వినియోగదార్ల పట్టికలో 141 మంది ఉన్నారు. అందులో జంటనగరాలలోని నివాస, వాణిజ్య భవన సముదాయాలవారు 121 మంది ఉన్నారు. అంతేకాకుండా భాగ్యనగరం పట్టణాభివృద్ధి సంస్థ. పోలీసు గృహనిర్మాణసంస్థ, హైదరాబాదు, విజయవాడ మునిసిపలు కార్పొరేషన్లు, రాష్ట్ర హౌసింగుబోర్డు-మున్నగు. ప్రభుత్వరంగ సంస్థలు కూడా ఇందులో ఉన్నాయి. అంతేకాకుండా ప్రభుత్వంతో కాంట్రాక్టువున్న సిమెంటు

ఆధార యూనిట్లు, సహకార గృహనిర్మాణ సంఘాలు కూడా కొన్ని ఉన్నాయి. రాష్ట్ర కోటాతో నిమిత్తంలేకుండా ఈ పట్టికలోని వినియోగదార్లకు కేటాయింపు చేయడానికి వెంటనే తగు చర్య తీసుకోవడానికై ప్రాంతీయ సిమెంటు కంట్రోలరుకు ఈ జాబితాను పంపాము. జంటనగరాలలోని భవన నిర్మాతలు లోగడ రెండు దఫాలు తమకు చాలా తక్కువ కేటాయింపు జరిగినట్లుగా తరచు విన్నపాలు చేసికొని ఉన్నారు. వారికి కేటాయింపు జాస్తి చేయనట్లయితే భవనాల పని ఆగిపోగలదని అందుమూలంగా నిపుణతవున్న, అర్ధనిపుణతవున్న, నిపుణతలేని కూలీలు ఎంతోమందికి పనిపాటలు లేకుండా పోగలదని పేర్కొన్నారు. ఈ కారణాలదృష్ట్యా ఈ భవన నిర్మాతలను సదరు జాబితాలో చేర్చాము. రాష్ట్ర కోటాకు వెలుపల కేటాయింపుకొరకు ప్రాంతీయ కంట్రోలరుకు పంపిన జాబితాను తయారు చేయటంలో కేవలం ఏదో ఒక కూటమి వారికో, ఒక ముఠావారికో సావకాశం కల్పించలేదు. జంటనగరాలలోని భవన సముదాయపు నిర్మాతలందరినీ ఇందులో చేర్చటం జరిగింది.

మద్రాసులోని ప్రాంతీయ కంట్రోలరు 16-12-1981 తేదీనాటి తన ఉత్తరువులో 10,280 టన్నులు విడుదల చేయడానికి అనుమతిచ్చారు. కేటాయింపుదార్లకు జారీచేసిన అనుమతి పత్రాలను ప్రాంతీయ కంట్రోలరునుండి విడుదల ఉత్తరువు రాగానే ఆయనకు పంపడం జరిగింది. జంటనగరాలలోని 123 మంది భవన నిర్మాతలకు 7,150 టన్నులు ప్రత్యేకించాం. పోతే, స్థానికసంస్థలు- గృహనిర్మాణ సంస్థలు, సహకార గృహనిర్మాణ సంఘాలు, చిన్నతరహా పరిశ్రమలు మున్నగు వాటికి 3,130 టన్నులు కేటాయించాము.

పబ్లికు ప్రయోజనాలను కాపాడే నిమిత్తం, సదుద్దేశంతో తీసికొన్న ఈ చర్య మూలంగా రాష్ట్రానికి మొత్తంమీద అదనంగా 10,000 టన్నుల సిమెంటు లభ్యమైంది. ఇందులో న్యాయవిరుద్ధంగా వ్యవహరించటంగాని, నియమాలను ఉల్లంఘించటంగాని జరగలేదు, జంటనగరాల జిల్లాస్థాయి సంఘం వెంటనే జరిపిన సమావేశంలో భవన నిర్మాతలకు చేసిన కేటాయింపులగురించి వివరించడం జరిగింది. అందుమీదట, ఆ సంఘం ఈ పంపిణీ జరిగిన పరిస్థితిని ఆమోదించారు. ఈ వ్యవహారంలో మోతుబరి వర్గాలకు సహాయపడినారనడం నిజంకాదు. ఈ కేటాయింపులు రాష్ట్ర కోటాకు వెలుపల జరిగినందువల్ల ప్రభుత్వ పనులకు నష్టం కలిగిందనిచెప్పటం సరికాదు. ప్రాంతీయ కంట్రోలరు చేయబోయే కేటాయింపులను ప్రతి పావు సాలులోగా వినియోగించలేకపోతే అవి చెల్లుబడి కాకుండాపోయే ఆస్కారం ఉన్నది. అందుచేత ప్రాంతీయ కంట్రోలరునుండి కేటాయింపు పొందటానికి గిరాకిదార్ల జాబితాను వెంటనే తయారుచేసి పంపవలసిన పరిస్థితి తప్పనిసరిగా ఏర్పడింది.

**SRI S. JAIPAL REDDY: Sir I am on a point of order.**

**(INTERRUPTIONS)**

SRI S.JAIPAL REDDY: Let the Members of the Ruling Party hang their heads in shame; let them not shout. Sir, we did exercise restraint. If the ruling Party members would like to bulldoze the opposition members and silence on this question, I am telling them point blank that it is not possible for them so long as we remain in this House.

(INTERRUPTIONS FROM THE TREASURY BENCHES)

శ్రీ ఎస్. జైపాల్‌రెడ్డి : మంత్రిగారిని అలాట్‌మెంటు మీద మాట్లాడమంటే వాటిగురించి మాట్లాడకుండా, ఫాక్ట్స్ చెప్పకుండా, ఎవరికి యిచ్చారు పేర్లు చెప్పకుండా. తనమీద వచ్చిన ఆరోపణలకు మేము ఆరోపణలు చేయకముందే అనుబంధ ప్రశ్నలు వేయకముందే వారు సమాధానము చెప్పడము సమంజసము కాదు. ఇది. నా పాయింట్ ఆఫ్ ఆర్డర్.

SRI M. VENKAIAH NAIDU : First the issue must be answered and then the charge. There is no charge in the issue.

మిస్టర్ డిప్యూటీ స్పీకర్ : స్టేటుమెంటు పూర్తికాకముందే మీరు పాయింట్ ఆఫ్ ఆర్డర్ రెయిజ్ చేస్తున్నారు:

SRI M. VENKAIAH NAIDU : The statement does not connect directly with this issue. He is putting up only the defence.

ఆ డిఫెన్సునుబట్టి అంతులేగారికి పట్టిన గతి వారికి తెలుసు.

SRI B. VENKATRAM: If the Hon. Members are really interested in knowing the facts, it is upto them to be open minded and to be cool enough to hear the Hon. Minister would say and then, if the Speaker so pleases, he can give them an opportunity to ask for clarifications That would be in the propriety of things.

శ్రీ సి.హెచ్. రాజేశ్వరరావు: ముఖ్యమంత్రిగారు ఈ మాట ఇంతకుముందు చెప్పారు. ఘరల చెబుతున్నారు. దానిని పురస్కరించుకొని ఓపికతో ఫ్యాక్ట్స్‌ని విందామని కూర్చొన్నాము. వారికి అధికారము వుంది. చెబుతున్నారు. వింటున్నాము ఈ వాదన తప్పు, ఈ అభిప్రాయము తప్పు, ఈ నిందారోపణలు తప్పు అనే నిర్ణయానికి వచ్చి స్టేటుమెంటు యిస్తున్నారు. మొత్తము సంఘటనకు సంబంధించిన ఫ్యాక్ట్స్ క్రానలాజికల్ ఆర్డరులో చెప్పమనండి. పేర్లు చెప్పండి. కామెంట్స్ మేము చేస్తాము. ముఖ్యమంత్రిగారు డిఫెండ్ చేస్తారు. అప్పుడు సమాధానము వస్తుంది.

శ్రీ పి. బాగారెడ్డి : స్టేటుమెంటులోని మిగతా భాగాన్ని పూర్తి చేస్తున్నాను. అందుచేత ప్రాంతీయ కంట్రోలర్‌నుండి చేటాయింపు పొందటానికి గిరాకీదార్ల జాబితాను

వెంటనే తయారుచేసి పంపవలసిన పరిస్థితి తప్పనిసరిగా ఏర్పడింది. ప్రెస్‌లో వాస్తవాలు రానందువల్ల నేను అర్థము చేసుకొన్న ఫ్యాక్ట్స్ చెప్పదలచుకొన్నాను.

SRI S. JAIPAL REDDY: I am again on a point of order.

మేము మొదలే చెప్పాము, ఈ ఇస్యూమీద రూలు 329 క్రింద నోటీసు ఇచ్చాము. 329 క్రింద అయితే సాంప్రదాయము ఏమంటే సభ్యుల భయ సందేహాలను చెప్పిన తరువాత మంత్రిగారు సమాధానమిస్తారు.

MR. DEPUTY SPEAKER: But this is admitted under Rule 74.

శ్రీ ఎస్. జైపాల్‌రెడ్డి: మీరు కాల్ అటెన్షన్ మోషన్ క్రింద కన్వర్ట్ చేశారు. ముందు మంత్రిగారు స్టేటుమెంటు చదువుతారు తరువాత మేము ప్రశ్నలు వేస్తాము. దానికి మంత్రిగారు సమాధానము చెప్పాలి. అటా జరగలేదు. మేము ఏమి ఆరోపణలు చేస్తున్నామో, పత్రికలలో వచ్చినదో వాటిని ఊహించి, అంచనావేసి సమాధానము చెప్పే అధికారము మంత్రిగారికి మొదటిస్థాయిలో లేదు.

శ్రీ బి. వెంకట్రామ్: అంటే గౌరవ సభ్యులకు ఆరోపణలు చేసే హక్కు వుంది కాని మంత్రిగారికి సమాధానము చెప్పే హక్కు లేదా?

శ్రీ ఎస్. జైపాల్‌రెడ్డి: మా హక్కును మేము యింకా వినియోగించ లేదు.

శ్రీ ఎమ్. వెంకయ్యనాయుడు: మంత్రిగారికి మేము ఏమి అనలేదు. అనమని వారి ఉద్దేశ్యమా?

మిస్టర్ డిప్యూటీ స్పీకర్: మంత్రిగారు స్టేటుమెంటు చేశారు. ఇంకా కావాలని అంటే వారు తెలియచేస్తూంటే తెలియచేయనివ్వండి.

శ్రీ ఎస్. జైపాల్‌రెడ్డి: మా భయసందేహాలు, మా సందేశము వారు తెలుసుకోవాలి. ఊహించి చెబుతారా సమాధానము?

MR. DEPUTY SPEAKER: Are you satisfied with the statement itself?

SRI S. JAIPAL REDDY; No, No. I don' t think the Chair is so naive, as that.

MR. DEPUTY SPEAKER: I have been telling you that you should hear the statement of the Hon. Minister.

SRI S. JAIPAL REDDY: I request the Hon. Minister with all the courtesy that he better resume his seat, listen to our point of view and answer and let the Chief Minister supplement.

మిస్టర్ డిప్యూటీ స్పీకర్: రాజేశ్వరరావుగారు అడిగిన విషయాలకు సమాధానము చెబుతున్నారు.

శ్రీ ఎస్. జైపాల్‌రెడ్డి: వారు చెప్పగలిగిన విషయాలు [illegible] స్టేటుమెంటులో వున్నాయి. It is our turn. Let him not exhaust our time.

మిష్టర్ డిప్యూటీ స్పీకర్ : కాలింగ్ అటెన్షన్ మోషనులో మంత్రి స్టేటుమెంటు చేసిన తరువాత సభ్యులు క్లారిఫికేషన్స్ అడగడము భా ్యము

శ్రీ పి. సుందరయ్య (గన్నవరం): మేము రూలు 329 క్రింద నోటీసు ఇచ్చాము. ఏ కారణముచేతనో కాలింగ్ అటెన్షన్‌మోషను చేశారు, ఈ రెండింటికీ వేరు, వేరు ప్రొసీజర్స్ వున్నాయి. కాలింగ్ అటెన్షన్ అయితే ముందు మంత్రిగారు స్టేటుమెంటు చేయడం- తరువాత మెంబర్స్ ప్రశ్నలు వేయడం, మంత్రిగారు సమాధానం చెప్పడం సాంప్రదాయము. రూలు 329 క్రింద అయితే.........

మిష్టర్ డిప్యూటీ స్పీకర్ : కొంతమంది కాలింగ్ అటెన్షన్‌మోషన్ ఇవ్వడం జరిగింది. దానిని అడ్మిట్ చేస్తూ రూలు 329 క్రింద నోటీసు యిచ్చిన పేర్ల జాబి తాను కూడ దానికి పొందుపరిచాను.

10-20 a. m. శ్రీ పి. సుందరయ్య : ఇక్కడొక సమస్య వచ్చింది. కొంతమంది 329 క్రింద ఇచ్చారు. కొంతమంది కాలెటెన్షన్ క్రింద ఇచ్చారు. రెండింటికి రెండు పద్ధతులు వున్నాయి.

MR. DEPUTY SPEAKER: We got the call attention notice earlier.

**SRI S. JAIPAL REDDY: We have no time. Now we are more conscious of the time than anybody. at 11 O' clock Budget has to be presented.**

శ్రీ పి. సుందరయ్య:- కాలెటెన్షన్ క్రింద ఇచ్చిన వారికీ, 329 క్రింద ఇచ్చిన వారికీ కూడా అవకాశం ఇవ్వండి. మంత్రిగారు ఒక స్టేటుమెంటు ఇచ్చారు, అది సమగ్రంగావున్నదా, అసమగ్రంగావున్నదా అన్నది వేరే విషయం కాని ముందుగా సభ్యులకు మాట్లాడే అవకాశం ఇవ్వండి.

శ్రీ జి లచ్చన్న :- పదకొండుగంటలకు బడ్జెటుప్రెజెంట్ చేయబడగానే సమావేశం వాయిదా పడుతుంది. నిజమేదో అబద్ధమేదో తెలియక ప్రజలు తమకు అన్యాయం జరిగిందిదనుకొనే అవకాశంవుంది. కనుక దీనిపై సమగ్రమైన చర్చ అవసరం కనుక దీనిపై రెండుగంటలు చర్చకు అవకాశం ఇవ్వాలని కోరుతున్నాను.

డిప్యూటీ స్పీకర్:-వుయ్ విల్ కన్సిడర్.

శ్రీ జి. లచ్చన్న.- దీనిని కౌన్సిల్‌లో కూడా అంగీకరించినట్లు వున్నారు. దీనిపై ఇక్కడ కూడా రెండు గంటల చర్చకు అవకాశం కల్పిస్తే ప్రయోజనం వుంటుంది కాని లేకపోతే ప్రజలలోవున్న అపోహను క్లియర్ చేయడానికి అవకాశం వుండదని మనవిచేస్తున్నాను.

శ్రీ సి. హెచ్. రాజేశ్వరావు :- అధ్యక్షా, దేశవ్యాప్తంగా సిమెంటు కొరత తీవ్రంగావున్న విషయం ప్రత్యేకంగా చెప్పనవసరం లేదు అటువంటి సందర్భంలో కేంద్రం నుండి ఎంత ఎక్కువ తెప్పుకుంటే అంతలాభం మని మనందరకూ తెలుసు. ఎంతో పెద్ద ఎత్తున సిమెంటు బ్లాకు మార్కెటు జరుగుతున్నది. చిన్నకారు సన్నకారు రైతులకు వ్యవసాయ దారులకు నీటి పారుదల కార్యక్రమాలకు, పంచాయితీరాజ్ కార్యక్రమాలకు హరిజనులు ఇండ్లు కట్టుకోటానికి సిమెంటు అవసరం ఎంతవున్నదో మనందరకూ తెలుసు అటువంటప్పుడు.........

శ్రీ బి హెచ్. కష్టయ్య :- పాయింట్ ఆఫ్ ఆర్డర్ సర్. కాలెటెన్షన్ మీద సప్లిమెంటరీలు రెయిజ్ చేయాలి కాని స్పీచ్ ఇవ్వడం ఎంతవరకూ న్యాయమో తమరు సెలవీయాలి.

శ్రీ సి.హెచ్. రాజేశ్వరరావు: (సిరిసిల్ల) నేను స్పీచ్ ఇవ్వడం లేదు. వున్న విషయం గురించి మాట్లాడుతున్నాను. 14 వ తేదీ ఫిబ్రవరి నెలలో మీకు సిమెంటు కావాలా అని పయ్యార్థ హృదయంతో మద్రాసు నుండి సిమెంటు కంట్రోలర్ వచ్చి మన లను అడిగారు. మన రాష్ట్ర సిమెంటు కంట్రోలు ఆఫీసరు 15వ తేది మన అవసరాలు చెప్పడం. వారు 16 వ తేదీ మద్రాసు వెళ్లడం, అంగీకరించడం, 17వ తేదీ ఫయిల్ రావడం, 19వ తేదీ మంత్రిగారు ఫయిల్ చూసి రెండున్నర లక్షల టన్నుల సిమెంటు ఎవరెవరికి ఇవ్వాలో నిర్ణయించడం 141 మందికి ఎలాట్ అయి. కాగితాలు వచ్చిన తరువాత మంత్రిగారు దానిపై సీన్ అని వ్రాయడం జరిగింది. సంక్షిప్తంగా జరిగిన విషయం ఇది. నాలుగు రోజులలో ఇంత కథ జరిగింది. 141 పేర్లు వున్నా 50 మందికి మాత్రమే తీసుకున్నారు. ఒక్కొక్కరు అయిదారు పేర్లతో తీసుకున్న వారు వున్నారు. కేవలం 50 మంది రెండున్నర లక్షల టన్నుల సిమెంటును స్వాహా చేయడం జరిగింది. జి. వో నెం 1244 తేదీ 16-9-81 నాటి ప్రకారం.........

SRI D. K. SAMARASIMHA REDDY: Mr. Speaker, Sir I draw your attention to Rule 74. Under this Rule under no Member should be allowed to make a speech. In spite of that, it is being allowed here I would like the Hon. Speaker to give a ruling. It is provided that no Member shall be allowed to make a speech while calling the attention of the Minister to any matter of public importance. Let them put a supplementary.

శ్రీ సి. హెచ్. రాజేశ్వరరావు : అధ్యక్షా, నేను ప్రారంభించి మూడు నిమి షాలు కూడా కాలేదు. బిల్డర్స్, నాన్ బిల్డర్స్ ఇరిగేషన్ వీటికి సంబంధించి సమగ్ర మైన జి. వో. ఇచ్చారు. జి. వో. వుండగా ప్రభుత్వానికి అవకాశం [illegible] అవకాశం వున్నప్పుడు దానిని ప్రభుత్వం కమీషన్ ఆఫీసుకో [illegible] బ్లాక్ మార్కెటులో కొన్ని లక్షలు సంపాదించు [illegible] ఉపయోగించు

కున్నారు. జి. వో. ప్రకారం రావలసిన వారికి రాకుండా వేరే వారు పంచుకున్నారు. దీనికి బాగారెడ్డిగారితో సంబంధం లేదని రుజువు అయ్యేవరకూ మనం అనుమాన పడవలసిన అవసరం వుంది. దీనిపై సమగ్రమైన చర్చ జరగాలి తప్ప ఇంకో మార్గం లేదు అప్పుడే ప్రజలకు సంతృప్తి కలుగుతుంది. అందుకు జ్యుడిషియల్ కమిటి కాని, హౌస్ కమిటి కాని వేయటానికి ప్రభుత్వం నిర్ణయం తీసుకోవాలని మనవి చేస్తున్నాను.

శ్రీ ఎం. వెంకయ్యనాయుడు : పాయింట్ ఆఫ్ ఆర్డర్ సర్.

Who asked the Vote on Account Budget to be presented ? Why you have not done it yesterday or the day before ?

MR. DEPUTY SPEAKER : You cannot question like this?

SRI M. VENKAIAH NAIDU : Can they force us like this?

MR. DEPUTY SPEAKER : You cannot be so harsh to the Chair.

SRI M. VENKAIAH NAIDU : I am harsh to the Government but not to the Chair. It is they who have forced this. Under Rule 74, a Member may, with the previous permission of the Speaker call the attention of the Minister to any matter of urgent public importance... First the Member has to bring to the notice of the Minister about any matter of urgent public importance. The Chair has not given any opportunity to the Members to bring to the notice of the Minister whereas the Chair has allowed the Minister to make a statement and asking us to put the supplementaries.

10-30 a.m. (మిస్టరు డిప్యూటి స్పీకర్) అమెండెడ్ రూల్సులో ఆ విధంగా లేదు.

SRI M. VENKAIAH NAIDU : Our practice is regarding Sri Masala Eranna, we discusesd for four hours. When the Hon. Speaker was in the Chair.

MR. DEPUTY SPEAKER : Regarding matters under rule 329, after the speech of the Member the Minister makes a statement. Under Calling Attentions, the Minister concerned makes a statement first, then the members seek clarifications.

SRI M. VENKAIAH NAIDU : Since they are insisting on the rules to prevent us from asking clarifications, I am quoting this.

మిస్టరు డిప్యూటి స్పీకరు : వారు యిన్సిస్ట్ చేసినారని మీరుకూడా చేస్తే ఎట్లా?

శ్రీ ఎం. వెంకయ్యనాయుడు : ఇక్కడ రాసివుంటే నాకు చెప్పడానికి అవకాశం లేదా?

MR. DEPUTY SPEAKER : So far I only wanted Sri Rajeswara Rao to abridge and ask for clarifications.

శ్రీ యం. వెంకయ్యనాయుడు : వారి దయాదాక్షిణ్యాలమీద ఇచ్చినట్లు బాధపడుతున్నారు.

శ్రీ డి.కె. సమరసింహారెడ్డి : వారు రూలు మిస్‌కోట్ చేస్తున్నారు. స్పీచ్ ఇవ్వాలని ఎక్కడాలేదు. Let him read the whole rule. There appears to be some misapprehension.

MR. DEPUTY SPEAKER : That is the way of an advocate putting things.

శ్రీ డి.కె. సమరసింహారెడ్డి : సగం చదివి సగం వదిలిపెడుతున్నారు.

శ్రీ సి.హెచ్. విఠల్ రెడ్డి (నరసాపూర్): పాయింటు ఆఫ్ ఆర్డరు సర్. 329 క్రింద మేము కొంతమంది గౌరవసభ్యులము ఇచ్చాము. అట్లా ఇచ్చిన తరువాత దానిని 74 క్రింద చేర్చారు. 329 క్రింద రావాలి, దానిక్రింద వస్తే సభ్యులు తమ అభిప్రాయాలను చెప్పిన తరువాత గౌరవనీయ మంత్రిగారు చెప్పవచ్చు. దానిని 329 క్రింద రాకుండచేయడానికి కారణం ఏమిటి? 74 క్రింద తీసుకురావడానికి కారణం ఏమిటి?

మిస్టరు డిప్యూటి స్పీకరు : మొదట రూలు 74 క్రింద తీసుకున్న తరువాత 329 క్రింద ఇచ్చినవి కొట్టివేయాలి, దయాదాక్షిణ్యాలతో అందరిని వేశాము.

శ్రీ ఎం. వెంకయ్యనాయుడు : ఎవరి దయాదాక్షిణ్యాలు?

Are we at the mercy of the Speaker?

శ్రీ సి.హెచ్. విఠల్ రెడ్డి : దయాదాక్షిణ్యాలు ఏమిటి?

Mr. DEPUTY SPEAKER : When the same issue is raised under different rules, it is clubbed under one.

శ్రీ యం. వెంకయ్యనాయుడు : ఉద్దేశపూర్వకంగా చేశారని అనాలా? ఎవరి దయాదాక్షిణ్యాలు?

శ్రీ సి.హెచ్. రాజేశ్వరరావు : ఇటువంటి సందర్భాలు [illegible] స్పీకరు గారు సెక్రటేరియటువారు వాటిని క్లబ్ చేసిన సందర్భాలు [illegible] సభ్యుల సౌలభ్యంకొరకు చేశామంటే అర్థం వుంది గాని [illegible] దాక్షిణ్యాలతో చేశామని

మీరు అంటే మేము పనిచేరానివారమా? నేను షార్ట్ నోటీసు క్వశ్చన్‌ద్వారా 329 క్రింద 74 క్రింద యిచ్చాను. వాటిని క్లబ్‌చేశాము అందరికి చాన్సు యిస్తామంటే జరుగుతుంది. అవకాశం వుంది. 74 క్రింద తీసుకొని దయాదాక్షిణ్యాలతో యిచ్చామనడం, యిది చక్కని వాతావరణం కాదు.

మిస్టరు డిప్యూటి స్పీకరు : ఎట్లా అడ్మిట్‌చేశారని వారు అడుగుతున్నారు.

శ్రీ సి.హెచ్. రాజేశ్వరరావు : 329 క్రింద యిచ్చాము, దాని క్రింద తీసుకోవాలని అడుగవచ్చు.

**MR. DEPUTY SPEAKER : Mr. Rajeshwara Rao, I have taken it for granted. But Sri Vithal Reddy is questioning my right as to why I have done it.**

శ్రీ సి.హెచ్. రాజేశ్వరరావు : మీ అథారిటీని క్వశ్చన్‌చేయడం కాదు. మీరు అన్నది మేము స్పోర్టివ్‌గా తీసుకుంటాము, మీరు కూడ ఆ విధంగా తీసుకోవాలి. దయాదాక్షిణ్యాలు అనేది తీసివేయాలి.

శ్రీ యం. ఓంకార్ (నర్సంపేట) : అధ్యక్షా, ముఖ్యంగా కావలసిన సమాచారం ఏమంటే, 15-12-81 తేదీనాడు కమీషనరు ఆఫ్ యిండస్ట్రీస్, ఆంధ్ర ప్రదేశ్, రీజినల్ సిమెంటు కంట్రోలరుగారికి వ్రాసినటువంటి ఒక లేఖనుబట్టి ఏమి తెలుస్తున్నదంటే 14వ తేదీనాడు యీ రీజినల్ కంట్రోలరు హైదరాబాదుకు రావడం - అసలు యీ రిజినల్ కంట్రోలరు హైదరాబాదుకు ఎందుకువచ్చారు - 15వ తేదీనాడు ఆర్డరు యిస్యూ అయింది. మంత్రిగార్లు 4వ తేదీ నుండి 17వ తేదీవరకు విదేశాల్లో వున్నారు, 18వ తేదీనాడు చూచినట్లు సంతకం చేసినట్లు వుంది. పిలవని పేరంటం, వెయ్యనివిస్తరిలాగా యీ రీజినల్ కంట్రోలు మదరాసు నుండి హైదరాబాదుకు ఎందుకు వచ్చారో అర్థంకావడంలేదు. మనం వారి చుట్టూ తిరుగుతూ పడిగాపులు కాస్తూవుంటే సిమెంటు జారీచేయకుండా, తీసుకువచ్చి యిదిగో పదివేల టన్నులు అని యిచ్చివేయడములో వున్న రహస్యం ఏమిటి? ఢిల్లీలో జరిగినటువంటి కుంభకోణం ఏమిటి? దీనిలో చాలా పెద్ద కుంభకోణం వుంది. వాస్తవ విషయాలు తెలుపాలి. అధికారుల పాత్ర, మంత్రులపాత్ర, ఢిల్లీలో వున్నవారిపాత్ర, మదరాసులో వున్నవారిపాత్ర, హైదరాబాదులో వున్నవారిపాత్ర ఏమిటో దయచేసి చెప్పండి.

శ్రీ పి. సుందరయ్య : నాకు కొంత యిన్ఫర్మేషను వచ్చింది. మంత్రిగారు దానిమీద స్పష్టమైన స్టేటుమెంటుచేస్తే దానివల్ల ఆఫీసర్లమీద ఆయనమీద ఏమీఅపోహ వుండదు. నా యిన్ఫర్మేషను అబద్ధంఅయితే చెప్పమనండి, క్షమాపణచెప్పుకుంటాను. మన రాష్ట్ర ప్రభుత్వానికి సంబంధంలేకుండా, మన రాష్ట్ర ఆఫీసర్లకు సరిగా తెలియకుండా ఢిల్లీ సిమెంటు కంట్రోలు ఆఫీసుకు సంబంధించిన కొంత అధికారులు

మదరాసులో వున్న సిమెంటు కంట్రోలరుకు పంపుతారు. యీ రాష్ట్రానికి పది వేల టన్నులసిమెంటు కేటాయిస్తున్నాము. దానిని మీ ఇష్టంవచ్చినవాడికి ఇవ్వండి, మీ రాష్ట్ర కోటాకు సంబంధించింది కాదు, ప్రత్యేకంగా రిలీజు చేసిన కోటా అని, ఢిల్లీనుండి సరాసరి రీజినల్ కంట్రోలరు మదరాసులో వున్నవారికి నిర్ణయించి, ఆ పెద్దమనిషి ఢిల్లీనుండి వచ్చిన ఆదేశాలను పురస్కరించుకొని యీ రాష్ట్రానికి వచ్చి మన ఆఫీసర్లచేత లిస్టు తయారుచేయించి ఆ ప్రకారం పంచి, ఆ పంచినదానిని— మంత్రిగారు యీ రాష్ట్రంలో లేకపోయినా - రాగానే - ఢిల్లీనుండి వచ్చిన ఆర్డరును మదరాసులోవున్న రీజినల్ కంట్రోలరు తీసుకొని హైదరాబాదుకు పనిగట్టుకొనివచ్చి- ఏ ఆఫీసర్లమీద ఏమి వత్తిడులు తెచ్చారో తెలుసుకోకుండా - వారిచేత సంతకం చేయించారనేది తెలిసినటువంటి వార్త. అటువంటి స్టేట్మెంట్సు వున్నవి. అదే నిజమైతే మంత్రిగారు, తప్పు ఢిల్లీలో వున్న అధికారులది అయితే-వాస్తవం చెప్పకుండా ఆ బురదనంతా మనరాష్ట్ర వుద్యోగులమీద రాష్ట్రమంత్రుల మీద వేసుకునే దానికంటే తెలివితక్కువతనం వుండదు. గల్లంతు లేకపోతే ఆ ఫైల్సును మీరు చూడండి, ముఖ్యమంత్రిగారు చూడనీయండి, ప్రతిపక్షనాయకులను చూడనివ్వండి. నేను చెప్పింది అబద్ధము అయితే అబద్ధం అని శాసనసభలో చెప్పమనండి.

శ్రీ వి. శోభనాద్రీశ్వరరావు (వుయ్యూరు): మంత్రిగారు చెప్పినదానిలో ఎవరెవరికి ఎలాట్ చేసారు అనే వివరాలు చెప్పలేదు. ఇంతకుముందు శ్రీ ఓంకార్ గారు చెప్పిన విషయాలకు అదనంగా కొన్ని విషయాలు మీద్వారా ప్రభుత్వ దృష్టికి తీసుకొని రాదలచుకున్నాను. మన రాష్ట్రానికి కావలసిన సిమెంటు 8.5 లక్షల టన్నులు అని చెప్పారు. అందులో మనకు 3 2 లక్షల టన్నుల సిమెంటు ఇచ్చారని కూడా చెప్పారు. ఇందులో ఎక్కువభాగం ఇరిగేషన్ అండ్ పవర్ డిపార్టుమెంటుకు ఎలాట్ చేస్తున్నామని అన్నారు ఈ ఇరిగేషన్ అండ్ పవర్ డిపార్టుమెంటుకు ఎలాట్ చేసిన సిమెంటులో వారు ఎంతభాగాన్ని యాక్చువల్ గా వాడుకున్నారు? మిగిలిన ఎన్ని వేల, లక్షల టన్నుల సిమెంటును ఈ ప్రభుత్వానికి సరండరుచేసారు? అందులో బిల్డర్సుకు, కోటేశ్వరులకు మీరు ఎంతఎలాట్ చేసారో ఆ వివరాలుచెప్పండి. ఇది చిన్నవిషయంకాదు. ఇందులో 70 లక్షలరూపాయల కుంభకోణం ఉంది. ఇది సంవత్సరకాలంగా జరుగుతున్నది. దీనితో ప్రభుత్వంలో ఉన్న పెద్దలకు, ఉద్యోగస్థులకు సంబంధంఉంది. అదేవిధంగా ఢిల్లీవారికి కూడా సంబంధంఉంది అందు చేత ఈ విషయంలో ఒక సభాకమిటీని వేసి క్షుణ్ణంగా అన్నివిషయాలను పరిశీలన జేయాలని కోరుతున్నాను. 10-40 a.m.

శ్రీ ఎన్. వైస్పాల్ రెడ్డి : వర్తకులతో ఉన్న [illegible]

SRI D. K. SAMARASIMHA REDDY : Sir, [illegible] ruling on my point of order [illegible]

SRI S. JAIPAL REDDY : That is the beginning of your scandal and it will not end the scandal.

శ్రీ ఎస్. జైపాల్ రెడ్డి : 1981 జూలై-సెప్టెంబరు క్వార్టరులో ఫుల్ సిమెంటు కోటా వచ్చింది. సిమెంటుకంట్రోలర్‌నుంచి ఒక జి. ఒ. వచ్చింది. దాని ప్రకారం పరిశ్రమలశాఖకు కావలసినవి పరిశ్రమలశాఖ ఇవ్వాలి. మిగిలిన వాటికి డిస్ట్రిక్టు కలెక్టరు ఎలాట్ చేయాలి. ఈ ఆర్డరును 27-2-1981న అమెండు చేసారు. తిరిగి సెప్టెంబరు 81లో మొదట ఉన్నటువంటి ఆర్డరును రెస్టోర్ చేశారు. ఇండస్ట్రియల్ కంజ్యూమర్సుకు మొత్తం ఇండస్ట్రీస్ డిపార్టుమెంటువారే సప్లయి చేయాలి. మిగిలిన వారందరికి డిస్ట్రిక్టు కలెక్టర్సు ఇవ్వాలి. ఇప్పుడు ఈ ఆర్డరు ఫోర్సులో ఉందా, లేదా? బిల్డర్సుకు ఇవ్వవలసింది డిస్ట్రిక్టు కలెక్టరు అయితే ఇండస్ట్రీస్ డిపార్టుమెంటు ఎలాగ ఇచ్చింది? ఇండస్ట్రీస్ డిపార్టుమెంటులో ఒక అడిషనల్ డైరెక్టరు శ్రీ నాగేశ్వరరావు గారు ఈ సిమెంటు వ్యవహారాన్ని చూస్తున్నారు. వారు 1975లో ప్రిమెచ్యూర్ క్రింద రిటైర్ అయ్యారు కదా. వారు తిరిగి రీఇన్‌స్టేట్ అయ్యారు. ఆ వ్యక్తి ఇంతవరకు ఈ సిమెంటు డీల్ చూస్తున్నారు. వీరు ఎవరికి సిమెంటు ఇచ్చారు? వీరు ఏఏ బిల్డర్సుకు సిమెంటు ఇచ్చారో ఆ లిస్టు నా దగ్గర ఉంది. అది మంత్రిగారు చెప్పలేదు. కావాలంటే నేను ఈ లిస్టును పాస్ ఆన్ చేస్తాను. ఈలిస్టులో సీరియల్ నెంబరు 20 చూస్తే తెలుస్తుంది. శంకర్‌లాల్ అండ్ కంపెనీ. అదే విధంగా సీరియల్ నెంబరు 21, 22–ఈవిధంగా 10ఆర్డర్సు ఒకే వ్యక్తికి వేరువేరు కంపెనీల పేర్లతో ఇవ్వడం జరిగింది. అది కూడా ఒకే కాంప్లెక్సుకు ఇవ్వడం జరిగింది.

MR DEPUTY SPEAKER : You are not looking at the clock. You are taking lot of time. You must allow other Members also.

SRI S. JA PAL REDDY : I am also throwing light though I have taken time.

MR. DEPUTY SPEAKER : My concern is about the time. The Budget has to be presented at 11.00 a.m.

SRI S. JAIPAL REDDY : Sri, we know your problem, we know the problem of the Government and we know the problem of the people also.

(Interruptions)

MR. DEPUTY SPEAKER : Your time is over.

(Interruptions)

SRI S. JAIPAL REDDY : No, Sir. I am not going to resume. Nobody can silence me. I am putting specific questions and I can quote the G.Os. Iam raising specific questions.

శ్రీ ఎమ్. బాగారెడ్డి : అధ్యక్షా, నాకు రిప్లయి ఇవ్వడానికి కూడా అవకాశం ఇవ్వాలి.

శ్రీ ఎస్. జైపాల్ రెడ్డి : జాగారెడ్డిగారికి సమగ్రమైన సమాధానం ఇచ్చే సమయం, అవకాశం ఇవ్వాలని నేను కూడా కోరుతున్నాను.

శ్రీ పి. సుందరయ్య : ఈ సమస్యగురించి పత్రికలలో కూడా వచ్చింది. ప్రభుత్వంమీద కొన్ని ఆరోపణలు చేయడం జరిగింది. అది శాసనసభా వేదిక ముందుకు వచ్చినప్పుడు 329 క్రింద 74 క్రింద తీసుకొని వచ్చి త్రోసి వేయడం మంచిదికాదు. దీనిని గురించి ప్రజలకు నిజానిజాలు తెలియాలి. అందుచేత ఈ సమస్య గురించి మధ్యాహ్నం రెండు గంటలు చర్చిస్తే బాగుంటుంది.

( ఇంట్రప్షన్సు )

MR. DEPUTY SPEAKER : I want full cooperation of the Ruling party Members and the Opposition here. If you want to highlight a particular issue ...

శ్రీ ఎస్. జైపాల్ రెడ్డి : ఈ శంకర్‌లాల్ అనే వ్యక్తి మొత్తం ఆర్డరు పేపర్సును ఇండస్ట్రీస్ డిపార్టుమెంటు నుంచి తీసుకొని ఈ కంపెనీలదగ్గరకు వెళ్ళి ప్రీమియం వసూలుచేసి ఎవరికి ఇచ్చారో తెలియదు కాని ఆయన వసూలు చేసినమాట మాత్రం వాస్తవం. మంత్రిగారు బిల్డర్సుకు ఇచ్చామని చెబుతున్నారు. బిల్డర్సుకు ఇచ్చే అధికారం ఇండస్ట్రీస్ డిపార్టుమెంటుకు లేదు.

Only District Collectors have the powers under the G.O. Let him say under what G. O. they were given cement.

ఒకవైపు ఎ.సి.బి. ఎంక్వయిరీ ఫార్మర్ చీఫ్ మినిష్టరు చేశారు. అది ప్రెలిమరీ రిపోర్టు సబ్‌మిట్ చేసింది. దాని ఫైండింగ్సు ఏమిటో ఈ ముఖ్యమంత్రిగారు who is promising clean administration does not want to know. It is all a hollowness of his promises. 10-50 a.m

SRI B. VENKATRAM : At appropriate time, you will be able to know. Do you want full facts or what ?

SRI S. JAIPAL REDDY ; I want full facts.

ఈ ముఖ్యమంత్రిగారు ఏమి చెప్పారంటే, పోయిన ముఖ్యమంత్రిగారట. ఎంక్వయిరీ క్లోజు చేశారట. వీరు ఓపెన్ చేశారట. దీనిని ఆ పోయిన ముఖ్యమంత్రి చాలంజి చేస్తున్నాడు. దీనిని క్లారిఫై చేయవలసిన అవసరం ఉన్నది. ఒక వైపు పరిశ్రమలమంత్రి ఈ డీలును డిఫెండు చేస్తున్నాడు. When the Minister for Industries.

MR. DEPUTY SPEAKER : Mr. Jaipal Reddy, you can not get up and like this. I am now allowing you.

SRI S. JAIPAL REDDY : When the Minister for Industries defends the order, how can the ACB enquire impartially ? I am not going to resume my seat until I exhaust ...

MR. DEPUTY SPEAKER : You can not go on like this.

SRI S. JAIPAL REDDY : I have been putting only questions. I put question after question. My point is when the allegations have been levelled against the Minister ...

MR. DEPUTY SPEAKER : I want the Minister to give a statement. Please resume your seat.

SRI S. JAIPAL REDDY : Is the A. C. B is competent to look into and comment on the Minister ? I have not levelled any single allegation against the Minister. Caesar's wife is not above suspicion.

MR. DEPUTY SPEAKER : Almost all the Opposition leaders what discussion on this issue.

శ్రీ ఎం. బాగారెడ్డి : ఒక నెజెషన్. మీరు ఎంత టైము ఇచ్చినా మాకు అభ్యంతరము లేదు. ఈరోజు డిస్కస్ అయిన విషయం రేపు పేపరులో వస్తుంది మేము సమాధానము చెప్పకపోతే బాగుండదు. మీరు పేపరులో రాకుండా చేస్తే బాగుంటుంది. లేకపోతే సమాధానం చెప్పనీయండి

SRI M. VENKAIAH NAIDU : How can he prevent ?

MR. DEPUTY SPEAKER : Let the Minister give his reply in five minutes.

శ్రీ ఎం. బాగారెడ్డి : అధ్యక్షా, ఇంతవరకు గౌరవ సభ్యులు చెప్పింది అంతా విన్నాను. —

( Interruptions )

MR. DEPUTY SPEAKER :

(MANY MEMBERS FROM OPPOSITION ROSE UP SAYING "We will not allow" "No, No")

MR. DEPUTY SPEAKER : At 11 A. M, Budget is to be presented. I will give half-an-hour after its presentation.

శ్రీ పి. సుందరయ్య : దీనికి రెండు గంటల టైము ఇవ్వండి ఈ క్వశ్చన్ మీద మనం సాయంకాలం కూడా కూర్చుందాము మంత్రిగారికి న్యాయం చేయాలి. హవుసుకు న్యాయం చేయాలి. ప్రజలకు న్యాయం చేయాలి. 11-00 గంటలకు మీరు బడ్జెట్ పెట్టండి. 3 గంటలకో 4 గంటలకో కూర్చుని టు అవర్సు డిస్కషన్ పెట్టండి.

మిష్టర్ డిప్యూటీ స్పీకర్ : బడ్జెట్ 11-00కి ప్రెజంటు చేస్తారు. 11-45 నుంచి కూర్చుందాము.

SRI P. SUNDARAYYA : We want two hours' time.

SRI M. VENKAIAH NAIDU : You are showing partiality. You are depriving the Opposition.

MR. DEPUTY SPEAKER : I am not showing any partiality here. Then we will sit upto 1-45 P. M.

## CONSTITUTION OF COMMITTEES ON PUBLIC ACCOUNTS, ESTIMATES, and PUBLIC UNDERTAKINGS.

MR. DEPUTY SPEAKER : Now the Leader of the House will move for the constitution of Committees.

SRI A. MADAN MOHAN : I beg to move :

"That the members of this House do proceed to elect in the manner required by rule 250 of the Rules of Procedure and Conduct of Business In the Andhra Pradesh Legislative Assembly, 15 members of the Committee on Public Accounts for the financial year 1982-83.

"That this House recommends to be Andhra Pradesh Legislative Council that they do agree to nominate five Members from Legislative Council, to be on the Committee on Public Accounts of this House for the financial year 1982-83."

MR. DEPUTY SPEAKER : Motion moved.

The question is :

"That the members of this House do proceed to elect in the manner required by rule 250 of the Rules of Procedure and conduct of Business in the Andhra Pradesh Legislative Assembly, 15 members from among their number to be members of the Committe on Public Accounts for the financial year 1982-83."

"That this House recommends to the Andhra Pradesh Legislative Council that they do agree to nominate five members from Legislative Council, to be on the Committee on Public Accounts of this House for the financial year 1982-83."

The motion was adopted.

SRI A. MADAN MOHAN : I beg to move :

"That the members of this Hous do proceed to elect in the manner required by rule 252 of the Rules of Procedure and Conduct of Business in the Andhra Pradesh Legislative Assembly, 15 members from among their number to be members of the Committee on Estimates for the financial year 1982–83"

"That this House recommends to the Andra Pradesh Legislative Council that they do agree to nominate five members from Legislative Council to be on the Committee on Estimates of this House for the financial year 1982-83"

MR. DEPUTY SPEAKER : Motion moned.

The question is :

"That the members of this House do Proceed to elect in the manner required by rule 252 of the Rules of Procedure and Conduct of Business in the Andhra Pradhesh Legislative Assembly, 15 members from among their number to be members of the Committee on Estimates for the financial year 1982-83"

"That this House recommends to the Andhra Pradhesh Legislative Council that they do agree to nominate five members from Legislative Council to be on the Committee on Estimates of this House for the financial year 1982–83."

The motion was adopted.

SRI A. MADAN MOHAN : I beg to move :

"That the memers of this House do proceed to elect in the manner required by rule 255 of the Rules of Procedure and Conduct of Business in the Andhra Pradesh Legislative Assembly, 15 members from among their number to be members of the Committee on Public Undertakings for the financial year 1982–83."

"That this House recommends to the Andhra Pradesh Legislative Council that they do agree to nominate five members from Legislative Council to be on the Committee on Public Undertakings of this House for the financial year 1982–83."

MR. DEPUTY SPEAKER : Motion moved.

The question is :

"That the members of this House do proceed to elect in the manner required by rule 255 of the Rules of Procedure and Conduct of Business in the Andhra Pradesh Legislative Assembly, 15

members from among their number to be members of the Committee on Public Undertakings for the financial year 1982-83."

"That this House recommends to the Andhra Pradesh Legislative Council that they do agree to nominate five members from Legislative Council to be on the Committee on Public Undertakings of this House for the financial year 1982-83."

The motion was adopted.

## ANNOUNCEMENT

MR. DEPUTY SPEAKER : "In accordance with the Regulations made by me for the conduct of elections according to the principle of proportional representation by means of single transferable vote. I fix the following programme of dates for elections to the Committee on Public Accounts for the year 1982-83, Committee on Estimates for the year 1982-83, and Committee on Public Uudertakings for the year 1982-83".

| | | |
|---|---|---|
| (i) | Last date for filing Nominations. | 3 P. M. on 23-3-1982. |
| (ii) | The date for scrutiny of nominations. | 11 a. m. on 24-3-1982. |
| (iii) | Last date for withdrawal of candidatures. | 3 P. M. on 29-3-1982. |
| (iv) | The date on which a poll shall, if necessary, be taken. | 10 a.m. to 2-00 p. m. on 31-3-1982 in the Committee Room of the Assembly Buildings. |

## PRESENTATION OF THE BUDGET FOR 1982-83 (VOTE ON ACCOUNT)

MR. DEPUTY SPEAKER ; The Finance Minister will present the Budget (Vote on Account) 11-00 a. m.

ఆర్థిక శాఖా మాత్యులు (శ్రీ కోన ప్రభాకరరావు): అధ్యక్ష మహాశయా,

1982-83 సంవత్సరానికిగాను ఆంధ్రప్రదేశ్ రాష్ట్రపు ఓట్ ఆన్ అకౌంట్ బడ్జెటు సభవారికి సమర్పిస్తున్నాను.

ప్రస్తుత సంవత్సరం అన్ని రంగాల్లోనూకూడా ప్రగతికరంగావున్న సంగతి గౌరవ సభ్యులకు తెలుసు...

శ్రీ ఎం. వెంకయ్యనాయుడు: వారు ఓట్ ఆన్ అకౌంటును యెందుకు ప్రవేశ పెట్టవలసివచ్చిందో చెబితే బాగుంటుంది.

SRI KONA PRABHAKARA RAO : First let me read my speach and there should be no scope for discussion, You can raise those points in their speeches.

SRI M. VENKAIAH NAIDU : I am not going into the details.

MR. DEPUTY SPEAKER : He will tell in the appropriate time. He was allowed and he reading. He cannot be reversed back.

శ్రీ కోన ప్రభాకరరావు : వానదేవుడు మనలను కరుణించడంవల్ల ఎప్పుడూ అనావృష్టికి గురయ్యే అనంతపురంవంటి జిల్లాలలో సైతం మంచి వర్షాలు పడ్డాయి.

శ్రీ సి.హెచ్. రాజేశ్వరరావు : పాయింట్ ఆఫ్ ఆర్డర్ సార్. వార్షిక బడ్జెట్టును ప్రవేశపెట్టే సంప్రదాయాలు సహజంగా ఉన్నాయి. అటువంటి వార్షిక బడ్జెట్టును ప్రవేశ పెట్టవలసిన సందర్భంలో ఓట్ ఆన్ అకౌంట్ అని అన్నారు. దీనికి కారణాలు శాసనసభకు నోటుద్వారా సమర్పిస్తేతప్పవారు బడ్జెట్టును చదవడానికి వీలులేదు. కారణాలు తెలియకుండా ఓట్ ఆన్ అకౌంట్‌ను స్వీకరించే పరిస్థితిలో మేము ఉండము. అందువల్ల ఓట్ ఆన్ అకౌంట్ విషయం మంత్రి గారు వివరించి తర్వాత దానిని చదవడం మంచిది.

శ్రీ పి. సుందరయ్య : మా ముందు పెట్టి - దానిలో ఆఖరి విషయం చదవండి. "...with these words, I commend the Budget for approval by this House,"

ఆ బడ్జెట్టుకు అప్రూవ్ చేయాలా? ఓట్ ఆన్ అకౌంటును అప్రూవ్ చేయాలా? వారు వ్రాసిన దానిలోనే ఉంది.

SRI M. VENKAIAH NAIDU : The Chair said that the Minister for Finance will move the Budget. When he said Vote-on-Account, I raised the point of order. The Finance Minister must give reasons to the House why he is presenting Vote-on-Account. He is an eloquent speaker, I know.

SRI KONA PRABHAKARA RAO : The Hon'ble Members will see the Agenda—Presentation of the Budget for 1982-83 (Vote on Account)

SRI VENKAIAH NAIDU : The Business Advisory Committee fixes the programme only. We thought that the reasons would be given.

MR. DEPUTY SPEAKER : Regarding the objections raised by the members that objects be given, I rule out and the Minister can read it,

శ్రీ పి. శోభనాద్రీశ్వరరావు ; మనము లోగడ యీ శాసనసభా సమావేశాలు ప్రారంభించినప్పుడు రెగ్యులర్ బడ్జెట్టుక్రింద అప్రూవ్ అయింది. దీనిని ఓట్

ఆన్ అకౌంటు క్రింద యెందుకు మార్చవలసి వచ్చింది? ఆర్థికశాఖామంత్రిగారు చెప్పాలి.

మిస్టర్ డిప్యూటీ స్పీకర్ : ఇప్పుడు యీ బడ్జెట్టును యీ మాదిరిగా ప్రజంటేషన్ చేస్తున్నామని బి.ఏ.సి.లో కూడా మనము నిర్ణయం తీసుకున్నాము. అప్పుడు కూడా మీరేమీ అడగలేదు. ఈ మాదిరిగా ప్రజంటేషన్ చేద్దామని అనుకున్నాముకదా. There is no going back now. I request the Minister to read out.

( యింటరప్షన్స్ )

మిస్టర్ డిప్యూటీ స్పీకర్ : విధానసభలో ఓట్ ఆన్ అకౌంటును ఎప్పుడు ప్రతిపాదించాలనే సమస్య ఉత్పన్నం అవుతుంది. బడ్జెట్టును సమర్పించిన తర్వాత యే రోజున అయినా అట్టి ప్రతిపాదనను చేయవచ్చునని ఆంధ్రప్రదేశ్ విధానసభ కార్యనిర్వాహణ నియమావళిని అనుసరించి 163 (1)వ నియమములో వివరించబడింది. అయితే లోక్‌సభ కార్యనిర్వాహణ నియమావళిలోని 214 నియమములో ఓట్ ఆన్ అకౌంటు నిమిత్తం ప్రతిపాదనను యెప్పుడు చేయవలసింది పేర్కొనబడలేదు. బడ్జెట్టుపై సాధారణ చర్చకు కేటాయించిన కాలంలో చివరి రోజున ఆర్థికశాఖామాత్యులు ప్రత్యుత్తరం యిచ్చిన తర్వాత ఓట్ ఆన్ అకౌంటు నిమిత్తం ప్రతిపాదనను ఓట్ ఆన్ అకౌంటు వినియోగం చట్టం లోకసభలో ప్రతిపాదించి ఆమోదించడం సాంప్రదాయంగా వస్తోంది. కాబట్టి

There is no need to go back. I request the Minister to read out,

( యింటరప్షన్స్ )

శ్రీ కోన ప్రభాకరరావు , ప్రభుత్వం ప్రజలకిచ్చిన వాగ్దానాలకనుగుణంగా పంచాయతీ సంస్థలకు, పురపాలక సంస్థలకు, సహకార సంస్థలకు ఎన్నికలు జరపడం ద్వారా అన్ని స్థాయిల్లోనూకూడా ప్రజాస్వామిక సంస్థలకు పునర్‌జీవనం కలిగింది. ఇటువంటి ఆశాపూరిత వాతావరణంలో రాష్ట్రాన్ని మరింత సత్వరంగా అభివృద్ధిపర్చడానికి మనం ప్రయత్నించాం...

( యింటరప్షన్స్ )

శ్రీ గౌతులచ్చన్న : ఆన్ ఎ పాయింట్ ఆఫ్ ఆర్డర్ సార్. తమరు యిందాక సెలవు యిచ్చినారు. బి.ఏ.సి.లో ఓట్ ఆన్ అకౌంటు అని అనుకున్నమాట నిజమే. కారణాలు చెబుతారని అంగీకరించినాము. కారణాలు చెబుతారని అనుకోవడం తప్పా?

మిస్టర్ డిప్యూటీ స్పీకర్ : నాకు అభ్యంతరంలేదు. కాని ఆయన చెప్పలేదు. ఆయన చదువుతున్నారు. మరల గోయింగ్ బేక్ అంటే యెట్లా?

శ్రీ గౌతులచ్చన్న : గోఇంగ్ బేక్ కాదు. బి.ఏ.సి.లో మీరందరూ అంగీకరించినారా? లేదా? అన్నారు. అంగీకరించినాము. కారణాలు చెబుతారనే అంగీకరించినాము.

మిస్టర్ డిప్యూటీ స్పీకర్ : మీరు అప్పుడు అడిగి ఉండవచ్చును కదా అన్నాను.

శ్రీ పి. సుందరయ్య : తమరు పార్లమెంటు ఎడ్వైజరీ రూల్సు ప్రొసీజరు చదివారు. నాకు అర్థం అయినంతవరకు తమరు చదివిన ప్రొసీజరు ప్రకారం మామూలుగానే బడ్జెటును ప్రవేశపెట్టి నెల రోజులు చర్చ జరుగుతుంది. మార్చి 31కి డబ్బు శాంక్షన్ కావాలి, కాబట్టి మార్చి 31 వచ్చేటప్పటికి 3 నెలలకు, 4 నెలలకు, 6 నెలలకు మిగిలిన డిమాండ్స్ అన్నీ అయ్యేలోపల టెంపరరీ ఓట్ ఆన్ అక్కౌంటు యివ్వడం అక్కడ సాంప్రదాయం. ఇక్కడ ఓట్ ఆన్ అక్కౌంటు బడ్జెట్ అన్నారు. దీని మొదటి వాక్యం, ఆఖరి వాక్యం చూడండి.

"Speech of Sri Kona Prabhakara Rao, Hon'ble Minister for Finance, Presenting the Budget for 1982-83 to the Andhra Pradesh Legislature on 19th March, 1982".

"Budget for approval by this House"

అంటే బడ్జెటు ఉపన్యాసమిది. అదేరకంగా 'అప్రూవ్ ది బడ్జెటు' అని చివర వుంది. అందుకే ఓట్ ఆన్ అకౌంట్ బడ్జెటు ప్రెజెంటేషన్‌కు కారణాలు అడుగుతున్నాము.

11-10 a. m. శ్రీ కోన ప్రభాకరరావు : నేను చాలా సీనియర్ పొలిటీషియన్స్‌కు సమాధానం చెప్పడానికి నాకు అంత అర్హతగాని, శక్తిగాని వుందని అనుకోకపోయినా సభా ముఖంగా చెప్పవలసిన అవసరముంది కాబట్టి చెబుతున్నాను. హౌస్‌లో పెట్టే బడ్జెటుపుస్తకాలతో-కంప్లీటు పిక్చర్ వుంటుంది. అయితే ఈవాళ స్వల్ప వ్యవధికి పర్మిషన్ అడుగుతున్నాను. కారణమేమంటే బడ్జెటుపై డిస్కషన్‌కు కనీసము 40 రోజులు అయినా జరగవలెను. సంపూర్తిగా చర్చించిన తరువాతనే అమోదించడం జరుగుతుంది. ఇపుడు అంత వ్యవధిలేదు. మార్చి 31వ తేదీలోగా బడ్జెటును పాస్ చేయకపోతే ఏప్రిల్‌లో జీతాలు మరేమైనా పేమెంటు చేయటానికి వీలుండదు. అందువల్ల ఇటువంటి చర్యలు తీసుకోవలసివచ్చింది. ఇది క్రొత్తదికాదు. ఎపుడు కూడా ఫిబ్రవరిలోనో మార్చిలోనో క్రొత్తగా ఎన్నికలు జరుపబడ్డతరువాత, ఆ సందర్భాలలో ఎపుడూ కూడా ఓటు ఆన్ అకౌంటు తీసుకొంటాము. అది వేరు. ఇది కేవలము ఈ అసెంబ్లీకే పరిమితంకాదు. అన్ని అసెంబ్లీలకు ఇదే సందర్భాలు వస్తుంటాయి. ప్రతిసంవత్సరముకూడా మార్చిలో బడ్జెటు సమావేశము మొదలయి, ఏప్రిల్-మే వరకు జరిగి, ఓటు ఆన్ అకౌంటు తీసుకొని, తరువాత కంటిన్యూ

అవుతుంది. ఇది సాంప్రదాయకంగా జరిగేవిషయం. ప్రత్యేకంగా ఇప్పుడువచ్చింది ఏమిటంటే నేను కొత్తగా ఫయినాన్స్ మినిష్టరు అయ్యాను నాకు ఈ ప్రణాళికా బద్ధమైన ప్రియారిటీస్ గురించి నాకు కొన్ని అభిప్రాయాలున్నాయి. కాని ఈబడ్జెటు నేను మినిష్టరుకాకముందు తయారుచేసినటు వంటిది. నేను అనుకొన్న పద్ధతిలో బడ్జెటును రూపొందించాలంటే నెల-రెండు నెలలు టైం కావలెను. ఈ బడ్జెటు ప్రవేశపెట్టి పర్మిషన్ తీసుకోకు పోతే ఇపుడు ఏప్రిల్ ఒకటినుండి పని స్తంభించి పోతుంది. అందుచే తాత్కాలికంగా మీ పర్మిషన్‌కొరకు వచ్చాను. పర్మిషన్ కొరకు ఆరు నెలల టైం అడుగుతున్నాను. నేను అనుకొన్న పద్ధతిలో తయారు చేయుటకు ముందుగా ప్రతిపక్ష నాయకులతో, సభ్యులతో, మాపక్షము నాయకులతో, సభ్యులతో చర్చించి, ప్రయారిటీస్‌లో కొన్ని మార్పులుచేయాలని నేను పర్సనల్‌గా ఫీల్ అవుతున్నాను. బడుగువర్గాలను ఉద్ధరించుటకు వచ్చాము కాబట్టి, సభ్యులందరూ సహకరించి, వారికి పూర్తి న్యాయము కలుగజేయుటకు అన్ని అవకాశాలు కలిగే టట్లు రూపొందించాలనే వుద్దేశముతో . . .

శ్రీ వి. శోభనాద్రీశ్వరరావు : అధ్యక్షా, పాయింటాప్ ఆర్డరు రెయిజ్ చేస్తున్నాను. ఆర్థిక శాఖా మాత్యులు వారియొక్క వివరణలో "ఓటు ఆన్ అకౌంటు బడ్జెటు ప్రవేశపెట్టడం జరుగుతున్నదని" అన్నారు. అది వాస్తవమే. కొత్తగా ఎలెక్షన్ జరిగితే, మార్చిలోనో ఫిబ్రవరిలోనో ఎలెక్షన్అయి, కొత్తగా ప్రభుత్వం ఏర్పడినపుడు, ఓటు ఆన్ అకౌంటు పెట్టటం సాంప్రదాయమని కూడా అన్నారు.

Here is an elected Assembly which is existence for the last four years and there is a Government.

ఈ పరిస్థితులలో రెగులర్‌బడ్జెటును డ్రాప్‌చేసి ఓటు ఆన్ అకౌంటు బడ్జెటును చేయవలసిన అవసరము ఎందుకు కలిగిందో మాకు వివరంగా చెప్పాలి. రెండవది కొత్తగా ఆర్థికమంత్రిగా వచ్చానని అందుచే మార్చామని అన్నారు, అక్కడ సెంట్రల్‌లో

The Central Minister Mr. Pranab Mukherji has replaced Mr. R. Venkatraman. They had not taken a vote on account. Then why our Finance Minister Kona Prabhakar Rao should find any difficulty in introducing a regular budget. Let him explain ?

శ్రీ ఎస్. జయపాల్‌రెడ్డి : కొత్తగా వారు ఆర్థిక మంత్రిగా ఎందుకయ్యారు ఇంతకు ముందు ఎందుకు కాలేదు ?

MR. DEPUTY SPEAKER : Are you satisfied.

శ్రీ ఎం. వెంకయ్యనాయుడు ; ఇది ముందే చేసి వుంటే బాగుండేది.

శ్రీ కోన ప్రభాకరరావు : 1982-83 వార్షిక ప్రణాళికకు ప్రణాళికా సంఘం మనకు సూచించిన కేటాయింపు 605కోట్ల రూపాయలే అయినప్పటికీ, దాన్ని మనం 610 కోట్ల రూపాయలకు పెంచుతున్నాం. ఈ మొత్తం 1981-82 సంవత్సరపు సవరించిన ప్రణాళిక కేటాయింపు 513కోట్ల రూపాయలకంటే 97కోట్ల రూపాయలు ఎక్కువ. ఆ సంవత్సరానికి ఇప్పుడు సమర్పిస్తున్న అంతిమ సవరణ కేటాయింపు కంటే కూడా ఇది 71కోట్ల రూపాయలు ఎక్కువ. ప్రధాని ప్రతిపాదించిన నూతన 20 సూత్రాల కార్యక్రమానికి ప్రాధాన్యమిచ్చేట్టుగా ప్రణాళికా పెట్టుబడుల్ని నిర్ణయించాం.

## ఆర్థిక పరిస్థితి

1979-80 సంవత్సరంలో దేశమంతటా కూడా సర్వసాధారణంగా ఆర్థికస్థితి కుంటుపడింది. 1980-81లో, వ్యవసాయ, పారిశ్రామికరంగాల్లో ఈ స్థితి నుంచి కోలుకుంటున్న లక్షణాలు గోచరించాయి. 1981-82 సంవత్సరంలో మన రాష్ట్రం పూర్తిగా కోలుకోవటమే కాకుండా, వ్యవసాయ, పారిశ్రామిక రంగాలు రెంటిలోనూ కూడా గణనీయమైన ఫలితాలను సాధించింది. 1980-81లో ఆహారధాన్యాల ఉత్పత్తి సుమారు వంద లక్షల టన్నులుండగా ఈ ఉత్పత్తి 1981-82 సంవత్సరంలో సుమారు 108 లక్షల టన్నులకు పెరగగలదని భావిస్తున్నాం. ఇక పారిశ్రామిక రంగంలో పారిశ్రామిక ఉత్పత్తికి చెందిన సగటు సూచిక 1981-82లో అంతకు ముందు ఏడాది కంటే 9.2 శాతం పెరుగుదలను సూచించింది. వ్యవసాయ, పారిశ్రామిక రంగాల్లో సాధించిన ఈ ప్రగతివల్ల ప్రస్తుత సంవత్సరంలో రాష్ట్ర ఆదాయమూ, తలసరి ఆదాయము కూడా పెరగగలవని భావిస్తున్నాం.

వర్షాలు సుమారు ఒక పక్షం రోజులు ఆలస్యంగా పడటంవల్ల ప్రస్తుత వ్యవసాయ సంవత్సరం సకాలానికి ప్రారంభం కాలేదు. అయినా కూడా నైరుతీ ఋతుపవన సమయాలలో మామూలుకంటే 23 శాతం ఎక్కువగానే వర్షాలుపడ్డాయి. అయితే వర్షాలు ఎక్కువగా పడినాకూడా, అన్నిచోట్లా సమానంగా పడకపోవడంతో కొన్ని ప్రాంతాల్లో పంటలు దెబ్బతిన్నాయి. అలాంటిపరిస్థితుల్ని ఎదుర్కోడానికి ప్రభుత్వం తగుచర్యలు తీసుకుంటూనే వుంది. ఏమైనా మొత్తంమీద ఖరీఫ్ పంటలు చాలాబాగా పండాయి; అంతేకాదు ఖరీఫ్ కాలంలో ఆహార ధాన్యాల ఉత్పత్తి దాదాపు 78లక్షల టన్నుల రికార్డు స్థాయికి చేరుకుంది. కాని ఈశాన్య ఋతుపవనాలు అంతగా లేకపోవడంతో ఆకాలంలో వర్షపాతం మామూలుకంటే 38 శాతం తగ్గింది.

ప్రస్తుత సంవత్సరంలో విద్యుచ్ఛక్తి ఉత్పాదనకూడా చెప్పుకోదగినంతగా పెరిగింది. ప్రభుత్వరంగసంస్థల్లో పనిచేసే ఉద్యోగుల సమ్మెకారణంగా పనిదినాల

లెక్కనుబట్టి చూస్తే కార్మికపరిస్థితి గత సంవత్సరమంత అనుకూలంగా లేకపోయినా పారిశ్రామిక ఉత్పత్తి మాత్రం తగ్గలేదు. రాష్ట్రంలో ఉపాధికల్పనావకాశాలుకూడా కొంత మెరుగైనాయి. మిగతా దేశమంతటిలాగే మన రాష్ట్రంలోకూడా టోకుధరలూ, చిల్లర ధరలుకూడా పెరిగాయి. ఇలా ధరలు పెరగటమన్నది, మనదేశంలోనేకాదు ప్రపంచమంతటా ఇంతేనన్న సంగతి గౌరవసభ్యులకు తెలిసిందే. అయినప్పటికీ ఈ పెరుగుదలను అరికట్టడానికి కేంద్ర ప్రభుత్వమూ, రాష్ట్రప్రభుత్వమూ కూడా అనేక చర్యలు తీసుకుంటున్నాయి. ఈ చర్యలఫలితంగా టోకుధరల పెరుగుదలతగ్గింది. 20సూత్రాల కార్యక్రమం గురించి ప్రస్తావించినపుడు ఈవిషయంలో రాష్ట్రప్రభుత్వం తీసుకున్న చర్యలేమిటో నేను మీకు వివరిస్తాను. ఏమైనా ద్రవ్యోల్బణాన్ని అరికట్టడానికి దీర్ఘకాలిక పరిష్కారం ఉత్పత్తి పెంచడ మొక్కటే, ఉత్పత్తి నధికం చెయ్యడానికి కావలసిన విద్యుచ్ఛక్తి సేద్యపు నీరు మొదలయిన సదుపాయాల విషయములలో రాష్ట్ర ప్రభుత్వం ప్రత్యేక శ్రద్ధ తీసుకుటోంది.

## వార్షిక ప్రణాళిక

నేనింతకు ముందే చెప్పినట్టుగా బడ్జెట్‌లో 1982-83 వార్షిక ప్రణాళికకు కేటాయించిన మొత్తం 610 కోట్ల రూపాయలు. వ్యవసాయ, పారిశ్రామిక రంగాలకి సేద్యపు నీరూ, విద్యుచ్ఛక్తి ప్రధానంగా కావలసినవిగనుకా, ఈ రంగాల్లో చెయ్యవలసినవింకా చాలా వున్నాయి గనుక ప్రణాళికపెట్టుబడిలో 25.33 శాతం సేద్యపు నీటికీ, 28.45 శాతం విద్యుచ్ఛక్తికీ కేటాయించడం జరిగింది. ఈ ఏడాది కంటే వచ్చే ఏడాది ప్రణాళికా పెట్టుబడ దాదాపు 71కోట్ల రూపాయలు పెంచుతున్న సంగతి నేనిదివరకే ప్రస్తావించాను. ఇందులో బలహీన వర్గాల సంక్షేమానికిచ్చే కేటాయింపు అత్యధికంగా 20.5 కోట్ల రూపాయలకి పైగా పెంచడం జరిగింది. బలహీన వర్గాల సాంఘిక సంక్షేమం, ఇళ్ళస్థలాల పంపిణీ ఇళ్ళనిర్మాణం మొదలయిన వాటికి ఈ డబ్బు ఖర్చు పెట్టడం జరుగుతుంది. 1982 83లో నాగార్జునసాగర్ పంప్‌డ్ స్టోరేజి (Pumped Storage) పథకం పూర్తి కావస్తున్నందువల్ల విద్యుచ్ఛక్తిరంగపు కేటాయింపుకూడా 20 కోట్ల రూపాయలకి పైగా పెంచవలసివచ్చింది. తర్వాత సేద్యపునీటి రంగానికి ప్రాధాన్యమివ్వడం జరిగింది. ఆ తర్వాత గ్రామీణాభివృద్ధికి సంబంధించిన సమీకృత గ్రామీణాభివృద్ధి కార్యక్రమం గ్రామీణ నీటిసరఫరా కార్యక్రమాల కేటాయింపులకు ప్రాధాన్యమిచ్చాం. 20సూత్రాల నూతన ఆర్థిక కార్యక్రమానికి అనుగుణంగా ప్రణాళికలో జరిగిన కొన్ని కేటాయింపుల గురించి క్లుప్తంగా తెలియజేస్తాను.

## సేద్యపు నీరు

ప్రజల్లో అధిక సంఖ్యాకులు వ్యవసాయం పైనే ఆధారపడివున్నారు గనుక వెనకటిలాగే ఇప్పుడుకూడా సేద్యపు నీటి సరఫరాకి ప్రత్యేక శ్రద్ధ తీసుకోవడం

జరుగుతుంది. రాష్ట్ర ప్రణాళికా పెట్టుబడిలో సుమారుగా 25 శాతం సేద్యపునీటి రంగానికి కేటాయించడం జరిగింది. 1982-83 సంవత్సరములో సేద్యపునీటి సరఫరా కార్యక్రమాలకి 154 కోట్ల 60లక్షల రూపాయలు కేటాయించడం జరిగింది. ఇది ప్రస్తుత సంవత్సర కేటాయింపుకంటే 14కోట్ల 50లక్షల రూపాయలు ఎక్కువ. ఈ కేటాయింపులో అధికభాగం నాగార్జునసాగర్; శ్రీరాంసాగర్; గోదావరి గ్యారేజి వంటి భారీ ప్రాజెక్టులకోసం ప్రత్యేకించడం జరిగింది. సాగర్ కింద 30వేల హెక్టేర్లూ, శ్రీరామ్‌సాగర్ కింద 30వేల హెక్టార్లూ అదనపు భూమి సాగులోకి రాగలదని ఆశిస్తున్నాం. శ్రీశైలం కుడికాలువ; ప్రియదర్శిని జూరాల ప్రాజెక్టు; ఏలేరు రిజర్వాయర్ వంటి కొత్త ప్రాజెక్టులకు కూడా తగు కేటాయింపులు చేయటం జరిగింది.

చిన్నతరహా సేద్యపు నీటి రంగానికి 7కోట్ల 40లక్షల రూపాయలు కేటాయించాం; దీనివల్ల అదనంగా 7వేల 750 హెక్టార్ల భూమికి సేద్యపునీరు లభించగలదని భావిస్తున్నాం. రైతులకు ముఖ్యంగా బలహీనవర్గాలకు చెందిన రైతులకు లాభదాయకంగా వుండే విధంగా భూగర్భజలాల గురించి ముమ్మరంగా సర్వేలు జరిపించాలనీ, లిఫ్ట్ఇరిగేషన్ పథకాలు అధికసంఖ్యలో చేపట్టాలనీ సంకల్పించాం. రాష్ట్ర సేద్యపునీటి వనరులఅభివృద్ధి సంస్థ ద్వారా ఈపథకాలు అమలు జరుగుతాయి. ఈ సంస్థ మూలధనం వాటాగా ప్రస్తుత సంవత్సరంలోనూ, 1982-83 లోనూ కూడా రెండుకోట్ల రూపాయలు కేటాయించడం జరిగింది.

సేద్యపు నీటి సరఫరాకి ఈ విధంగా ప్రాధాన్యమిస్తున్నందువల్ల వ్యవసాయ రంగంలో ఉత్పత్తి మరింతగా పెరగగలదని ఆశిస్తున్నాం.

## విద్యుచ్ఛక్తి

విద్యుచ్ఛక్తిరంగానికి 1981-82లో, 153 కోట్ల 30 లక్షల రూపాయలు కేటాయించగా, 1982-83లో, 173 కోట్ల 53 లక్షల రూపాయలు కేటాయించడం జరిగింది. ఇందులో 147 కోట్ల 19 లక్షల రూపాయలు రాష్ట్ర విద్యుచ్ఛక్తి మండలికీ 26 కోట్ల 34 లక్షల రూపాయలు శ్రీశైలం జల విద్యుచ్ఛక్తి ప్రాజెక్టు మొదటి రెండు దశలకీ ప్రత్యేకించడం జరిగింది. 1981-82లో 445 మెగావాట్ల ఉత్పాదకశక్తి పెరగటంతో రాష్ట్రంలో మొత్తం విద్యుదుత్పాదన శక్తి 2,298 మెగావాట్లకి పెరుగుతుంది. విద్యుదుత్పాదన విషయంలో మనం స్వయం సమృద్ధిని సాధించాం. అయితే కేవలం విద్యుచ్ఛక్తి ఉత్పాదన పెరిగినంత మాత్రాన సరిపోదు. నగరాలకీ, పరిశ్రమలకీ విద్యుచ్ఛక్తి సరఫరా చేసి తృప్తిపడి కూర్చుంటే చాలదు. దూరానవున్న గ్రామాల్లోనూ, మారుమూలవున్న గిరిజన గ్రామాల్లోనూ. రైతుకి విద్యుచ్ఛక్తి లభ్యం

కావాలి. మామూలుగా సేద్యయోగ్యంగాని భూముల్లో సైతం బావులు తవ్వుకొని, భూగర్భజలాలను వెలికితెచ్చి, విద్యుచ్ఛక్తి ద్వారా ఆ నీటిని వినియోగించుకుని, తద్వారా ఆ రైతులు సత్ఫలితాలు పొందగలగాలి. ఈ లక్ష్య సాధనకోసమే ప్రభుత్వం ఇప్పుడు విద్యుచ్ఛక్తి పంపిణీకి పెద్దఎత్తున కార్యక్రమాలు చేపట్టింది. 1981-82లో, 49వేల పంపుసెట్లతోపాటు 16 వందల గ్రామాలకీ, 4 వందల కుగ్రామాలకీ విద్యుచ్ఛక్తి సరఫరాచేయాలని సంకల్పించడంజరిగింది. 1982-83లో, మరో 16వందల గ్రామాలకీ, 56 వేల పంపుసెట్లకీ విద్యుచ్ఛక్తి ఇవ్వాలన్నది ప్రభుత్వ సంకల్పం. ఇంతేకాకుండా బలహీన వర్గాలవారి ఇళ్ళకి విద్యుచ్ఛక్తి సరఫరా చేయడానికి కూడా ఒక బృహత్తర కార్యక్రమాన్ని చేపట్టడం జరిగింది. ఈ కార్యక్రమం ప్రకారం రాష్ట్రంలో 1,366 కాలనీల్లో 74వేల 652 ఇళ్ళకి విద్యుచ్ఛక్తి సరఫరా చేయడం జరుగుతుంది.

శ్రీశైలం పవర్‌హౌస్‌కి చెందిన పని చాలామటుకు పూర్తయింది. ఈప్రాజెక్టుకి చెందిన మొదటివిభాగం ఈఏడాది జూన్‌లో ప్రారంభంకావలసివుంది. ఈ విభాగం 110 మెగావాట్ల విద్యుచ్ఛక్తిని ఉత్పత్తి చేస్తుంది. నాగార్జునసాగర్ పంప్డ్ స్టోరేజి (Pumped Storage); కుడికాలవ; డొంకరాయిల వద్ద విభాగాలు కూడా పని ప్రారంభిస్తే విద్యుచ్ఛక్తి ఉత్పాదకశక్తి 1982-83లో, 2,913 మెగావాట్లకి పెరుగుతుంది.

రాష్ట్ర విద్యుచ్ఛక్తి మండలి పనితీరునీ, ఆ సంస్థ ఆర్థిక వనరులనీకూడా మెరుగు పర్చడానికి వీలుగా విద్యుచ్ఛక్తి ఉత్పాదన, పంపిణీ ఖర్చుల్ని దృష్టిలో వుంచుకొని విద్యుచ్ఛక్తి ఛార్జీలను సవరించడమూ, క్రమబద్ధం చెయ్యడమూజరిగింది. అన్నిరకాల ఇంధనశక్తులకు చెందిన ప్రగతిని సమన్వయం చెయ్యడంకోసం ఒక ప్రత్యేక శాఖనేర్పాటు చెయ్యడమన్నది ఒక ముఖ్యాంశంగా పేర్కొనవచ్చు.

## వ్యవసాయం

1980-81లో 103 లక్షల టన్నుల ఆహారధాన్యాలు ఉత్పత్తి చెయ్యాలన్నది లక్ష్యంకాగా రాష్ట్రంలోని కొన్ని ప్రాంతాలలో వాతావరణపరిస్థితులు అనుకూలంగా లేకపోయినప్పటికీ సుమారు వంద లక్షల టన్నులఉత్పత్తి జరిగింది. ఈ 1981-82 సంవత్సరంలో ఖరీఫ్‌కాలంలో ఉత్పత్తి సుమారు 78 లక్షల టన్నులుంటుందని అంచనా. ఇది గత సంవత్సరంలో ఇదేకాలంలో జరిగిన ఉత్పత్తికంటే సుమారు 4లక్షల టన్నులు ఎక్కువ. ఈ పెరుగుదలలో అధికభాగం వంటదే (1980-81 ఖరీఫ్ కాలంలో 53 లక్షల 76వేల టన్నుల వడ్లు పండగా, 1981-82 ఖరీఫ్

కాలంలో 56 లక్షల 52వేల టన్నుల వడ్లు పండాయి. వరిపంట వేసిన భూమి విస్తీర్ణం సుమారు ఒక లక్ష 57వేల హెక్టార్లు పెరగటమే, ఉత్పత్తి పెరుగుదలకి ప్రధాన కారణం. ఈ విస్తీర్ణం 28 లక్షల 9వేల హెక్టార్లనుంచి 29 లక్షల 66 వేల హెక్టార్లకి పెరిగింది. కొన్ని జిల్లాల్లో పంటకి తెగుళ్ళు పట్టకపోయినట్టయితే ఉత్పత్తి ఇంకా ఎక్కువగా వుండేది. వరి పంట వేసిన భూమి విస్తీర్ణం పెరగటంతోపాటు వాతావరణ పరిస్థితులుకూడా మొత్తంమీద అనుకూలంగా వుండటంతో 1981-82లో ఆహార ధాన్యాల ఉత్పత్తిలో 107 లక్షల టన్నుల లక్ష్యాన్ని అధిగమించగల అవకాశాలు వున్నాయి. నూనెగింజలు, పప్పు దినుసుల ఉత్పత్తికి ప్రాధాన్యమివ్వడం జరుగుతోంది. ఈ ఏడాది సుమారు 12 లక్షల 62వేల టన్నుల వేరుశనగ పండగలదని భావిస్తున్నాం. వాతావరణ పరిస్థితులు అనుకూలించనప్పుడు రైతుకు రక్షణ కల్పించడంకోసం వరి; జొన్న; వేరుశనగ పంటల భీమా పథకాన్ని ప్రయోగాత్మకంగా చేపట్టడం జరిగింది. ఖరీఫ్, రబీ కాలాలు రెండిటిలోనూ కూడా ఎన్నిక చేసిన కొన్ని తాలూకాల్లో ఈ పథకం అమలుజరుగుతోంది. తెలంగాణా ప్రాంతంలో మెదక్; అదిలాబాద్; నల్గొండ మొదలయిన జిల్లాల్లోనూ, రాయలసీమలో అనంతపురం; కడప; కర్నూలు జిల్లాల్లోనూ మెట్టభూమి విస్తారంగా వున్న సంగతి సభ్యులకు తెలుసు. వీటిలో కొన్ని ప్రాంతాల్లో కాలువలూ, నదులూ మొదలైన వాటిద్వారా నీటి సరఫరా లేకపోవడంవల్ల భూగర్భజలాల వనరులుకూడా తక్కువగా వున్నందువల్ల రైతులు వడ్లుగాని, చిరుధాన్యాలుగాని పండించలేకున్నారు. ఇలాంటి రైతులకి వారి భూముల్నించి ఎంతోకొంత ఆదాయం లభించడానికి గాను ఆభూముల్లో పళ్ళతోటలూ మొదలయినవి పెంచడానికి వీలుకలిగించే ఒక నూతన పథకాన్ని ప్రభుత్వం చేపట్టింది. ఇందుకోసం ఈ ఏడాది జనవరి ఒకటోతేదీ నుంచీ తోటల పెంపకానికి సంబంధించిన ప్రత్యేక శాఖను ప్రారంభించడం జరిగింది. మామిడి; నిమ్మ; బత్తాయి మొదలయిన పళ్ళతోటలు పెంచడానికి కావలసిన సాంకేతిక సహాయము, మొక్కలూ ఈశాఖనుంచి రైతులకి లభిస్తాయి ఈ ప్రాంతాల్లో భూగర్భజలాలతో పెంచడానికి వీలయిన ఇలాంటి తోటల పెంపకానికి ప్రాధాన్యమివ్వదలిచాం. పరిశోధనాఫలితాలు రైతులకి మరింత సత్వరంగా, సక్రమంగా అందజేసే ఉద్దేశ్యంతో ఒక శిక్షణా కార్యక్రమాన్ని రాష్ట్రమంతటా ప్రవేశ పెట్టాలనికూడా రాష్ట్రప్రభుత్వం నిర్ణయించింది. ఇందుకోసం ప్రపంచ బ్యాంకు సహాయాన్ని పొందటం జరుగుతుంది.

25 కిలోమీటర్లకి మించని దూరంలో వ్యవసాయ మార్కెట్ యార్డులు నిర్మించాలని ప్రభుత్వం నిశ్చయించుకుంది.

రైతులు పండించిన పంటలకి గిట్టుబాటు ధరలు లభింపచెయ్యడంలో ఈ మార్కెట్లు తోడ్పడగలవని ఆశిస్తున్నాం. 1981 డిసెంబరు నెలాఖరునాటికి 585

మార్కెట్లను గుర్తించడం జరిగింది. మార్కెట్ యార్డుల్లో ఇప్పటి దాకా 94 వేల టన్నుల వ్యవసాయోత్పత్తులు నిలువచెయ్యడానికి ఏర్పాట్లు చేశాం. త్వరలో మరో 66వేల టన్నులు నిలుపచెయ్యగల అవకాశాలు లభిస్తాయి. దీనివల్ల రైతులు నష్టానికి అమ్ముకోకుండా, తమ ఉత్పత్తులు నిల్వచేసుకుని గిట్టుబాటుధరలు లభించినప్పుడు అమ్ముకోడానికి వీలు కలుగుతుంది. గిడ్డంగుల్లోవున్న వ్యవసాయోత్పత్తుల హామీ మీద రైతులకి అతిసరళమయిన షరతులపై అల్పకాలిక ఋణాలివ్వడానికి పెద్దతరహా మార్కెటింగ్ సంఘాలకి అనుమతి ఇవ్వడం జరిగింది. లాభనష్టాలు లేకుండా రైతులకు ఎరువులూ, తెగుళ్ళ మందులూ మొదలైనవి అమ్మడానికి కూడా కొన్ని మార్కెట్ సంఘాలు అనుమతి పొందాయి.

వ్యవసాయాభివృద్ధి-గ్రామీణాభివృద్ధికి ముఖ్యమే అయినప్పటికీ, కేవలం వ్యవసాయాభివృద్ధివల్ల గ్రామాల సమగ్రాభివృద్ధి సాధ్యంకాదు. ఈ విషయాన్ని పూర్తిగా గుర్తించి గ్రామాల సమగ్రాభివృద్ధికోసం ప్రభుత్వం ఎన్నో చర్యలు తీసుకుంటోంది.

## గ్రామీణాభివృద్ధి

నిరుపేదలయినవారి దరిద్రాన్ని తొలిగించే ఉద్దేశ్యంతో రాష్ట్రంలోని అన్ని బ్లాకులకీ కూడా సమీకృత గ్రామీణాభివృద్ధి కార్యక్రమాన్ని విస్తరించడం జరిగింది. ఈ కార్యక్రమానికి సహాయ గ్రాంట్ల రూపంలో పెట్టిన పెట్టుబడి 1981-82 లో 18కోట్ల 35లక్షల రూపాయలుకాగా 1982-83లో ఈ పెట్టుబడి చెప్పుకోదగినంతగా పెంచడం జరుగుతోంది.

అనావృష్టి పీడిత ప్రాంతాల సహాయకార్యక్రమంద్వారా తరచుగా అనావృష్టికి గురయ్యే ప్రాంతాల వారికి తగు సదుపాయాలు కల్పించడం జరుగుతోంది. రాష్ట్రంలోని ఏడు జిల్లాల్లో 76 బ్లాకుల్లో ఈ కార్యక్రమం అమలు జరుగుతోంది. దీర్ఘకాలం మనగల ఆస్తులు కలుగచేసుకోటంతోపాటు అనావృష్టి ప్రాంతాలకి అనువయిన సాంకేతికవిధానాలను ప్రచారంలోకి తేవడానికీ, పనిలేని కాలంలో పని చూపించడానికి కూడా ఈ కార్యక్రమం తోడ్పడుతోంది. 1982-83లో ఈ కార్యక్రమానికిగాను 11 కోట్ల 40 లక్షల రూపాయలు కేటాయించడం జరుగుతోంది.

1981 ఏప్రిల్ నుంచి రాష్ట్రంలో కేంద్రప్రభుత్వ సహాయంతో జాతీయ గ్రామీణ ఉపాధి కార్యక్రమం అమలుజరుగుతోంది. ఇందుకయ్యే ఖర్చు కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు చెరిసగమూ భరిస్తున్నాయి. గ్రామీణప్రాంతాల్లో చిరకాలం వుండగల ఆస్తులు కల్పించడానికీ, ఉపాధి కల్పించడానికీ ఈ కార్యక్రమం తోడ్పడుతుంది. ఈ కార్యక్రమం క్రింద ఇప్పటిదాకా 9,685 కిలోమీటర్ల రోడ్లు

నిర్మించడమూ, 10 వేల 590 హెక్టార్లకి పైగా భూమికి నీరందజెయ్యగల చిన్న తరహా సేద్యపునీటి పనులు చేపట్టడమూ జరిగింది. అలాగే 2,927 స్కూలు భవనాలు కూడా నిర్మించడం జరిగింది. 1982-83 సంవత్సరానికిగాను ఈ కార్య క్రమ పెట్టుబడి సుమారు 38 కోట్ల రూపాయలు.

గ్రామీణ ప్రాంతాల్లో అనేకచోట్ల చాలమందికి ఉద్యోగాలు లేకపోవడమూ, ఉన్న ఉద్యోగాలు చాలీచాలకుండా వుండడమూ దృష్టిలో వుంచుకొని ప్రయో గాత్మకంగా ఉపాధిహామీ పథకాన్ని చేపట్టడం జరిగింది.

ఉపాధిగనక చూపించలేకపోతే కొన్ని షరతులపై రోజుకి నిరుద్యోగభృతి చెల్లించడానికి పథకం వీలుకలిగిస్తుంది. 1982-83లో ఈ పథకానికిగాను ఒక కోటీ 10 లక్షల రూపాయలు కేటాయించడం జరిగింది.

## గ్రామీణ నీటి సరఫరా

గ్రామాలన్నిటికీ కూడా శుభ్రమైన మంచినీటిని సరఫరా చెయ్యవలసిన అవసరాన్ని ప్రభుత్వం గుర్తించింది. గ్రామీణ నీటి సరఫరా కార్యక్రమాలకోసం 1981-82లో, 13కోట్ల 80 లక్షల రూపాయలు కేటాయించగా, 1982-83లో ఈ కేటాయింపు 18 కోట్ల 70 లక్షల రూపాయలకి పెంచడం జరిగింది.

ఈ కార్యక్రమంద్వారా—

(ఎ) 4 లక్షల 12 వేల జనాభాగల 165 గ్రామాలకి పంపులద్వారా నీరు సరఫరా చెయ్యాలనీ,

(బి) 80 లక్షల రూపాయల ఖర్చుతో బావులు తవ్వాలనీ,

(సి) 450 గ్రామాల్లో చిన్నతరహా పంపు నీటి సరఫరా పథకాలు అమలు పర్చాలనీ,

(డి) 1075 గ్రామాల్లో గొట్టపు బావులు తవ్వి, చేతి పంపులు ఏర్పాటు చెయ్యాలనీ సంకల్పించడం జరిగింది.

వీటిలో చివరి రెండు పథకాలవల్లా 11 లక్షల 76 వేల మంది ప్రజలకి లాభం కలుగుతుంది.

## గ్రామీణ గృహ నిర్మాణం

గ్రామీణ ప్రాంతాల్లో నివసించే బలహీన వర్గాలవారు స్వంత ఇళ్ళు ఏర్పాటు చేసుకోడానికి వీలుగా ప్రతి జిల్లాలోనూ పదివేల ఇళ్ళు నిర్మించాలని సంకల్పించడం

జరిగింది. ఇంటికి వెయ్యి రూపాయల చొప్పున ప్రభుత్వం ఇస్తుంది. ఈ పథకం ప్రకారం ప్రస్తుత సంవత్సరంలో హైదరాబాద్ జిల్లా మినహా మిగతా రాష్ట్రమంతటా 22 కోట్ల రూపాయల ఖర్చుతో 2 లక్షల 2 వేల ఇళ్ళనిర్మాణం చేపట్టడం జరుగుతుంది. ఈ ఇళ్ళ కేటాయింపులో షెడ్యూల్డుకులాలవారికి, ఆర్థికంగా వెనకబడిన ఇతర కులాలవారికి, ప్రాధాన్యమివ్వటం జరుగుతోంది.

రాష్ట్ర షెడ్యూల్డుకులాలు, జాతుల వారి సహకార గృహనిర్మాణ సంఘాల సమాఖ్య, వర్గీకరించిన పట్టణ ప్రాంతాల్లోనూ, గ్రామ ప్రాంతాల్లోనూ G.I.C.; HUDCO వంటి వివిధ సంస్థల ఆర్థిక సహాయంతో శాశ్వత గృహనిర్మాణ పథకాలు చేపట్టింది. ఇప్పటివరకూ వర్గీకరించిన పట్టణ ప్రాంతాల్లో సుమారు 1976 లక్షల 75 వేల రూపాయలు ఖర్చుకాగల 26వేల 731 ఇళ్ళ నిర్మాణం మంజూరయింది. ఈ ఖర్చులో రుణంగా తెచ్చిన మొత్తం 1540 లక్షల 85వేల రూపాయలు. ఈ పథకం కింద ఇప్పటిదాకా 8వేల 889 ఇళ్ళు పూర్తయినాయి. గ్రామీణ గృహనిర్మాణ పథకాల కింద సుమారు 712 లక్షల 25వేల రూపాయలు ఖర్చు కాగల 23 వేల 153 ఇళ్ళు మంజూరయినాయి. ఇందులో రుణ భాగం 364 లక్షల 47 వేల రూపాయలు. ఇప్పటిదాకా 8,420 ఇళ్ళ నిర్మాణం పూర్తయింది.

1979 జూలైలో నెలకొల్పిన రాష్ట్ర గృహనిర్మాణ సంస్థ తుఫానువల్ల దెబ్బతిన్న ప్రకాశం, నెల్లూరు జిల్లాల్లో శాశ్వత గృహనిర్మాణం చేపట్టింది. ఇప్పటివరకూ 3.644 ఇళ్ళ నిర్మాణం పూర్తయింది. ఇందుకు 3 కోట్ల 89 లక్షల రూపాయలు ఖర్చయింది. మొత్తం 9,718 ఇళ్ళు నిర్మించాలని సంకల్పించడం జరిగింది. మిగతా ఇళ్ళు వివిధ నిర్మాణ దశల్లో వున్నాయి. ఇవి ఈ ఏడాది ఏప్రిల్ నెలాఖరుకి పూర్తి కావలసివుంది.

ఈ సంస్థ ఇటీవల తన కార్యకలాపాలను రాష్ట్రంలోని అన్ని జిల్లాలకీ విస్తరించింది; ఇప్పటివరకూ వివిధ తరగతులకుచెందిన 29 వేల 949 ఇళ్ళ నిర్మాణాన్ని మంజూరుచేసింది. ఇందుకు మొత్తం 13 కోట్ల 59 లక్షల రూపాయలు ఖర్చవుతుంది. గ్రామ ప్రాంతాల్లో గృహనిర్మాణానికి ప్రాధాన్యమివ్వడం జరుగుతోంది. కొన్ని ఇళ్ళ నిర్మాణం అప్పుడే ప్రారంభమైంది.

## ఆరోగ్యం—కుటుంబ సంక్షేమం

కేవలం రాష్ట్ర ప్రణాళికలోనే 1982-83 సంవత్సరానికి వైద్య, ఆరోగ్య కార్యక్రమాలకిగాను 12కోట్ల రూపాయలు కేటాయించడం జరిగింది. ఇదికాక కుటుంబసంక్షేమానికీ, మలేరియా, ఫైలేరియా, కుష్ఠు, ట్రకోమా వంటి వ్యాధుల

నివారణకీ ఇతర కేంద్ర సహాయపథకాలకీ సుమారు 27కోట్ల రూపాయలు కేటాయించడం జరిగింది. అంధత్వ నివారణకోసం ప్రత్యేక చర్యలు తీసుకోడం జరుగుతోంది. ఎన్నో నేత్ర చికిత్సా శిబిరాలు నిర్వహించడం జరిగింది. ఈ శిబిరాల్లో గత డిసెంబరు వరకూ 10 వేలకి పైగా కంటిఆపరేషన్లు జరిగాయి. ఈ ఆర్థిక సంవత్సరంలో డిసెంబర్ మాసాంతం వరకూ 2లక్షం 44వేల ఒకవంప కుటుంబ నియంత్రణ ఆపరేషన్లు చెయ్యాలన్నది లక్ష్యంకాగా లక్షా 82వేల 527 ఆపరేషన్లు జరిగాయి. లాప్రోస్కోపిక్ ట్యూబెక్టమీ పట్ల ప్రజలు మంచి ఆసక్తి కనబరుస్తున్న దృష్ట్యా ఈ కొత్తరకం ఆపరేషన్లు చెయ్యడానికి ప్రత్యేక శిబిరాలు నిర్వహించడం జరుగుతోంది. గ్రామీణ ప్రాంతాలకి వైద్య సౌకర్యాలు విస్తరించడానికి తగినన్ని కార్యక్రమాలు చేపట్టడం జరిగింది. గ్రామీణ ప్రజలకి ప్రాథమిక ఆరోగ్య సౌకర్యాలు కల్పించడంకోసం చిత్తూరు, కడప, అనంతపురం జిల్లాల్లో భారత జనాభా పథకపు రెండవ దశను కొనసాగించడం జరుగుతోంది. ఇందుకోసం 1982-83 సంవత్సరంలో 5కోట్ల 44 లక్షల రూపాయలు కేటాయించాం. కనీసావసరాల కార్యక్రమం కింద 1982-83లో ఆరోగ్య కార్యక్రమాలకి 4కోట్ల 50 లక్షల రూపాయలు కేటాయించడం జరిగింది. ఇందులో 96 లక్షల 10వేల రూపాయలు ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల స్థాయి పెంచడానికీ, కొత్త కేంద్రాలూ, ఉప కేంద్రాలూ, అనుబంధ కేంద్రాలూ ప్రారంభించడానికి ప్రత్యేకించడం జరిగింది.

## పరిసరాల అభివృద్ధి కార్యక్రమం

పట్టణ ప్రాంతాల్లో మురికివాడల్లో నివసించే ప్రజల దయనీయస్థితి సభ్యులకి తెలుసు. రోడ్లు, మంచినీటి సరఫరా, మురుగునీటి పారుదల, విద్యుద్దీపాలు ఇవేమీ లేని చీకటి, మురికిఇళ్ళలో వారు బతుకుతున్నారు. హృదయవిదారకమైన వారి జీవన పరిస్థితులు మెరుగుపర్చడంకోసం ప్రభుత్వం మురికివాడల అభివృద్ధి పథకాలు చేపట్టింది. ఈ పథకాల ప్రకారం మురికివాడల్లో పక్కా రోడ్లు నిర్మించటమూ, మంచినీటి సరఫరాకీ, మురుగునీటి పారుదలకీ ఏర్పాట్లు చెయ్యడమూ, వీధుల్లోనూ ఇళ్ళలోనూ విద్యుద్దీపాలు ఏర్పాటుచెయ్యడమూ జరుగుతుంది. మరుగుదొడ్ల నిర్మాణం కూడా జరుగుతుంది. అనేక పట్టణాల్లోని మురికివాడల్లో మామూలు రోడ్లు వెయ్యడానికి స్థలం మరీతక్కువగా వున్నచోట్ల కడప నాపరాళ్ళు పంపించడం జరిగింది. ప్రభుత్వనిధులకు తోడు **L. I. C, H.U.D.C.O.** సంస్థల సహాయముతో మురికివాడల్లో వున్నవారికి ఇళ్ళు కట్టించి ఇచ్చే పథకాలను కూడా చేపట్టడం జరిగింది.

ఈ కార్యక్రమ ఫలితంగా ఇప్పటివరకూ 11,853 శాశ్వత గృహాలు నిర్మించాం, మరో 5,064 శాశ్వతగృహాలు నిర్మాణంలో వున్నాయి. 1,446 మరుగుదొడ్ల నిర్మాణం జరిగింది. మరో 363 మరుగుదొడ్లు నిర్మాణంలో వున్నాయి.

అలాగే 205 కి.మీ. పొడవుగల రోడ్లు, 162 కి.మీ. పొడవుగల మురుగుకాలువలూ నిర్మించడం జరిగింది. ఇవిగాక 285.82 కి. మీ. పొడవుగల రోడ్లు, 77.19 కి. మీ. పొడవుగల మురుగుకాలువలూ నిర్మాణంలో వున్నాయి.

1981-82 సంవత్సరంలో 77 పురపాలక సంఘాల్లో 105 మురికివాడల్లో నివసించే లక్షా 99వేల 756 మంది ప్రజల జీవనపరిస్థితులు మెరుగుపర్చడానికిగాను బడ్జెటులో 2కోట్ల 75 లక్షల రూపాయలు కేటాయించడం జరిగింది. 1982-83లో ఈ కార్యక్రమాల కోసం 3కోట్ల 50 లక్షల రూపాయలు కేటాయిస్తున్నాం.

ఈ కార్యక్రమాలే కాకుండా ప్రభుత్వం మునిసిపాలిటీలకి కొన్ని రాయితీలు కూడా ప్రకటించింది. అవేమిటంటే :—

(1) నీటి సరఫరా పథకాలకి, డ్రైనేజి పథకాలకి ప్రభుత్వం యిచ్చిన రుణాల బకాయిలన్నీ మాఫీ చెయ్యడం;

(2) జీవిత భీమా సంస్థ కివ్వాల్సిన రుణాలు (అసలు మాత్రమే) చెల్లించడానిగ్గానూ పురపాలక సంఘాలకీ, నగరపాలకసంఘాలకీ గ్రాంట్ల రూపంలో సహాయం చెయ్యడం;

(3) జనాభాలో మనిషి ఒక్కింటికి 90 పైసల చొప్పున పురపాలక సంఘాలకీ, నగరపాలక సంస్థలకీ తలసరి గ్రాంట్లు మంజూరుచెయ్యడం.

ఈ రెండవ, మూడవ రాయితీలవల్ల పురపాలకసంస్థలకి ప్రస్తుతసంవత్సరంలో 83 లక్షల రూపాయలు, 1982-83 సంవత్సరంలో ఒక కోటి మూడు లక్షల రూపాయలూ అదనంగా లభిస్తాయి. ఈ డబ్బుతో ఇతర కార్యక్రమాలతోపాటు మురికివాడల అభివృద్ధి పథకాలు మరికొన్ని చేపట్టడానికి ఆ సంస్థలకి వీలు కలుగుతుంది.

## కనీస వేతనాలు

గ్రామ ప్రాంతాల్లో పనిచేసే వ్యవసాయ కార్మికులకంటే పట్టణ ప్రాంతాల్లో పనిచేసే వ్యవస్థీకృత కార్మికవర్గానికి ఎక్కువ వేతనాలు లభిస్తున్న సంగతి గౌరవ సభ్యులకి తెలుసు. వ్యవసాయ కార్మికులకు కూడా ప్రభుత్వం కనీస వేతనాలు నిర్ణయించింది. కాని వ్యవసాయ కార్మికులు చాలా మంది ఒక వ్యవస్థగా కాక విడివిడిగా పనిచేస్తూ వుండటంతో యజమానులనుంచి వారు తమకు రావలసిన కనీస వేతనాలు రాబట్టలేక పోతున్నారు. వ్యవసాయకార్మికుల శ్రమకి ప్రతిఫలంగా

కనీస వేతనాలయినా లభించేట్టు చూడ్డంకోసం ప్రభుత్వం వ్యవసాయరంగానికి 43 అసిస్టెంట్ లేబర్ ఆఫీసర్లనీ; బీడీలూ, చుట్టల పరిశ్రమల్లో కనీసవేతనాలిచ్చేట్లు చూడ్డానికి నలుగురుఅధికారుల్నీ; ముఠా, జట్టు, హమాలీలూ మొదలయినవారికి కనీస వేతనాలు లభించేట్టు చూడ్డంకోసం మరో ఇద్దరు అధికారుల్నీ నియమించింది. జౌళి; జూట్; పొగాకు; పంచదార పరిశ్రమల్లో పనిచేసే వారికోసం వేతన నిర్ణయక సంఘాలను కూడా ప్రభుత్వం ఏర్పాటుచేసింది. జౌళి; జూట్; పొగాకు పరిశ్రమలకి చెందిన సంఘాలప్పుడే తమ నివేదికలు సమర్పించాయి. కొన్ని పరిశ్రమల్లో కంట్రాక్టు కూలీ విధానాన్ని రద్దుచెయ్యడానికిగాను ప్రభుత్వం చట్టప్రకారం చర్యలు తీసుకుంది. కార్మిక చట్టాల్లో వున్న లోపాలగురించి పరిశీలించి ఆ లోపాలు సవరించడానికి తగు చర్యలు సూచించేందుగ్గాను ప్రభుత్వం ఏక సభ్య సంఘాన్ని ఏర్పాటు చేసింది

## స్త్రీలు, శిశు సంక్షేమం

హైదరాబాదులోని స్త్రీల సాంకేతిక శిక్షణా సంస్థ ఆవరణలో స్త్రీ సంక్షేమ ఆధునిక భవనసముదాయం నిర్మించడానికి గాను 1981-82లో ప్రభుత్వం 80 లక్షల రూపాయలు మంజూరు చేసింది. హైదరాబాద్‌లో స్త్రీల సాంకేతిక శిక్షణాసంస్థకీ, రాజమండ్రిలో ప్రభుత్వ స్త్రీ సదనానికీ, తిరుపతిలో ఉద్యోగినుల హాస్టల్‌కీ కూడా భవనాలు నిర్మించడానికి ప్రభుత్వం డబ్బు మంజూరుచేసింది. కొయ్యూరు, రామాయంపేట, తుని, బోత్, పులివెందులలో రాష్ట్ర ప్రభుత్వ రంగాలలో సమీకృత శిశు అభివృద్ధి సేవాపథకాలను చేపట్టడం జరుగుతోంది. స్త్రీ, శిశు సంక్షేమానికి చెందిన వివిధ కార్యక్రమాలకిగాను 1982-83 సంవత్సరపు ప్రణాళికా బడ్జెట్‌లో కోటీ 75 లక్షల రూపాయలు కేటాయించడం జరిగింది.

## సాంఘిక అడవుల పెంపకం

పట్టణ ప్రజలు వంటకి—కిరోసిన్ స్టవ్‌లూ, గ్యాస్ స్టవ్‌లూ, ఎలక్ట్రిసిటీ వంటి ఆధునిక విధానాలు వాడతారు. గ్రామీణ ప్రజలు మాత్రం తమకి అందుబాటులో వున్న ఇంధనం వాడతారు; ఇంధనంకోసం చెట్లు కొట్టి వెయ్యడంవల్ల మన వృక్ష సంపద బాగా తగ్గిపోతోంది. అటవీ వనరు తగ్గిపోవటంవల్ల పరిసరాల్లో కలిగే మార్పుల గురించి ప్రభుత్వానికి తెలుసు. గ్రామీణ ప్రజలు ఎక్కువగా కట్టెలు ఇంధనంగా వాడటంవల్ల మూడవ ప్రపంచపు దేశాల్లో తీవ్రమైన వంట చెరుకు కొరత ఏర్పడే ప్రమాదం వుందని అందరికీ తెలుసు. ఈ కొరత ఆయిల్ కొరత కంటే కూడా తీవ్రంగా వుంటుంది. ఇలాంటి పరిస్థితుల్లోనే సాంఘిక అటవీ కార్యక్రమాల కెంతో ప్రాధాన్యం లభిస్తుంది. చెట్ల పెంపకంవల్ల వాతావరణ పరిసరాలు బాగు

పడటమూ. వంటచెరకు లభించటమే కాకుండా రైతుకి కొంత అదనపు ఆదాయం కూడా లభిస్తుంది. అందుకే ప్రభుత్వం ఈ కార్యక్రమాలకంత ప్రాధాన్య మిస్తోంది.

పెట్టుబడులు తగినంతగా లేకపోవడంవల్లా, విస్తరణ కృషి తగువిధంగా జరక్క పోవడంవల్లా ఈ కార్యక్రమాలు ఇటీవలిదాకా మన రాష్ట్రంలో అంతగా ముందుకు సాగలేదు. ప్రభుత్వ అడవుల్లోనే కాకుండా, బయటకూడా అన్నిచోట్లా పెద్దఎత్తున చెట్లు పెంచవలసిన అవసరాన్ని ఇటీవల వరకు చాలమంది గుర్తించలేదు. 1981-82 సంవత్సరంలోనే 7 కోట్ల 25 లక్షల రూపాయల పెట్టుబడిలో చెట్లు పెంపకానికి ఒక బృహత్తర కార్యక్రమం చేపట్టడం జరిగింది. ఇందుకోసం జాతీయ గ్రామీణ ఉపాధి కార్యక్రమం; కేంద్ర సహాయంతో నడిచే గ్రామీణ వంట చెరుకు చెట్ల పెంపకపు కార్యక్రమం; అనావృష్టి పీడిత ప్రాంతాల సహాయ కార్యక్రమం; సమీకృత గ్రామీణాభివృద్ధి కార్యక్రమం; రాష్ట్ర ప్రణాళిక నిధులూ మొదలైన అనేక వనరులనుంచి నిధులు సమీకరించడం జరిగింది. వీటిలో జాతీయ గ్రామీణ ఉపాధి కార్యక్రమమూ, గ్రామీణ వంట చెరుకు చెట్ల పెంపక కార్యక్రమమూ ప్రధానమైనవి. ఈ కార్యక్రమాల ప్రాధాన్యాన్ని గుర్తించి కేంద్ర ప్రభుత్వం జాతీయ గ్రామీణ ఉపాధి కార్యక్రమాల పెట్టుబడిలో 10 శాతాన్ని చెట్ల పెంపకానికి కేటాయించింది. దీని ప్రకారం రాష్ట్రానికి 1981-82లో 4 కోట్ల 16 లక్షల రూపాయలు లభించాయి. కేంద్రసహాయంతో నడిచే వంటచెరుకు చెట్ల పెంపక కార్యక్రమం ప్రకారం రాష్ట్ర ప్రభుత్వం అదనంగా 75 లక్షల రూపాయల మ్యాచింగ్ గ్రాంటు కేటాయించింది. గ్రామీణ ప్రజలకి వంటచెరుకుగానూ, కలపగానూ పనికొచ్చే చెట్లు 4 వేల 780 హెక్టార్లలో పెంచడం జరిగింది. 1982లో ప్రజలకి ఉచితంగా పంపిణీ చెయ్య డానిగ్గాను 90 లక్షల మొక్కలు పెంచడం జరిగింది. దీనికదనంగా రైతులు తమ భూముల్లో చెట్లు పెంచడానికి సమీకృత గ్రామీణాభివృద్ధి కార్యక్రమం, అనావృష్టి పీడిత ప్రాంతాల సహాయ కార్యక్రమాల కింద వారికి తగు ప్రోత్సాహ మివ్వడంజరుగుతోంది. ఇందుగ్గాను రైతులకి రుణాలూ, సబ్సిడీలూ లభిస్తున్నాయి.

1982-83లో వంట చెరుకుగా పనికొచ్చే చెట్ల పెంపకం కార్యక్రమాన్ని అమలు పర్చాలని సంకల్పించడం జరిగింది. రాష్ట్ర, కేంద్ర ప్రభుత్వాలు చెరి సగమూ ఈ ఖర్చు భరిస్తాయి. ఈ పథకం ప్రకారం ఆరు వేల హెక్టార్లలో వంట చెరుగ్గా పనికొచ్చే చెట్లు పెంచడం జరుగుతుంది. ఇదికాక, 1983లో ఉచితంగా పంపిణీ చెయ్యడానిగ్గాను వివిధరకాలకి చెందిన కోటిమొక్కలు పెంచడం కూడా జరుగుతోంది.

## విద్య

పాఠశాల విద్యా కార్యక్రమాలకోసం 1981-82లో 6 కోట్ల 13లక్షల రూపాయలు కేటాయించగా 1982-83లో 7 కోట్ల 57 లక్షల రూపాయలు కేటాయించడం జరుగుతోంది. ఇందులో ప్రాథమిక పాఠశాల విద్యకి సంబంధించి కనీసావసరాల కార్యక్రమానికి 5 కోట్ల 49 లక్షల 71వేల రూపాయలు కేటాయించడం జరిగింది. మిగతా డబ్బు సెకండరీ విద్యా కార్యక్రమాలకోసం ఖర్చుపెట్టడం జరుగుతుంది. 1982-83 సంవత్సరంలో లోగడ ప్రారంభించిన ప్రాథమిక పాఠశాలల్నీ, నాన్ ఫార్మల్ (**Non-Formal**) విద్యా కేంద్రాల్నీ కొనసాగించడమే కాకుండా, స్కూళ్ళులేనిచోట్ల ఆరువందల ప్రాథమిక పాఠశాలలు తెరవాలనీ, 4,560 నాన్‌ఫార్మల్ విద్యాకేంద్రాలు నెలకొల్పాలనీ సంకల్పించడం జరిగింది. అలాగే ప్రాథమిక పాఠశాలల్లోనూ, ఉన్నత పాఠశాలలోనూ రెండువందలమంది తెలుగు పండితుల్ని, రెండువందలమంది హిందీ పండితుల్ని నియమించడం జరుగుతుంది. 1981-82 సంవత్సరాంతానికి ప్రాథమిక పాఠశాలల్లోవున్న విద్యార్థుల సంఖ్య 55 లక్షల 10 వేలు. 1982-83 సంవత్సరాంతానికి ఈ సంఖ్యను 56 లక్షల 50వేలకి పెంచాలని సంకల్పం. అప్పర్ ప్రయిమరీ స్థాయిలో చదువుతున్నవారి సంఖ్య 1981-82లో 9 లక్షల 12 వేలు. 1982-83 నాటికి ఈ సంఖ్యను 9 లక్షల 94 వేలకి పెంచాలని సంకల్పించడం జరిగింది.

ప్రాథమిక పాఠశాల భవనాలు నిర్మించడానికిగాను 1982-83 సంవత్సరపు బడ్జెటులో 50 లక్షల రూపాయలు కేటాయించాము. ఇవికాక ఇప్పటికే నిర్మాణంలో వున్న స్కూలు భవనాలు పూర్తిచెయ్యడానికి మరో 23 లక్షల రూపాయలు కేటాయించడం జరిగింది. పాఠశాల భవనాల నిర్మాణం సత్వరంగా జరపాలని ప్రభుత్వం భావిస్తోంది స్కూలు భవనాల నిర్మాణంకోసం మనం ఖర్చుపెడ్తున్నదే కాకుండా, బ్రిటిషు సహాయంగా మన రాష్ట్రానికి మరో రెండు కోట్ల 10 లక్షల రూపాయలు లభించాయని తెలియజెయ్యడానికి సంతోషిస్తున్నాను.

ఉన్నత విద్యారంగంలో ఏయిడెడ్ డిగ్రీ, జూనియర్ కళాశాలల సిబ్బందికి బ్యాంకులద్వారా జీతాలిచ్చే పద్ధతిని ప్రవేశపెట్టదమన్నది ప్రస్తుత సంవత్సరంలో గణనీయమైన చర్యగా చెప్పవచ్చు ప్రస్తుత సంవత్సరంలో 1977 ఏప్రిల్ ఒకటో తేదీకిముందు నెలకొల్పిన 18 ప్రయివేటు జూనియర్ కళాశాలల్ని, 12 ప్రయివేటు డిగ్రీ కళాశాలల్ని సహాయ రూపంలో ఇచ్చే గ్రాంట్లకు అర్హమైనవిగా నిర్ణయించడం జరిగింది. ప్రస్తుత సంవత్సరంలో ఒక మహిళా కళాశాలతో సహా ప్రభుత్వం కొత్తగా 31 జూనియర్ కళాశాలలు ప్రారంభించింది. 14 డిగ్రీ కళాశాలలుకూడా ప్రారంభించింది. ఇందులో రెండు మహిళా కళాశాలలున్నాయి. అనంతపురంలో లోగడవున్న

పోస్ట్‌గ్రాడ్యుయేట్ కేంద్రపు స్థాయిని పెంచి శ్రీకృష్ణదేవరాయ విశ్వవిద్యాలయాన్ని నెలకొల్పడం ఈ ఏడాది మనం వేసిన మరో ముందడుగు.

షెడ్యూల్డు కులాలవారి సంక్షేమానికిచెందిన ఉప ప్రణాళిక కింద రాష్ట్రంలోని వివిధ కళాశాలల్లో షెడ్యూల్డు కులాల విద్యార్థులకి ప్రత్యేక శిక్షణ ఇవ్వడానికీ, పుస్తకాలు సరఫరా చెయ్యడానికి కేటాయింపులు జరిగినాయి. కళాశాలల్లో చదివే బీద విద్యార్థులకి స్కాలర్ షిప్పులిచ్చే పథకాన్ని కొనసాగించటం జరుగుతోంది.

వయోజనులలో నిరక్షరాస్యతను నిర్మూలించవలసిన అవసరం ఎంత ముఖ్యమైందో ప్రభుత్వానికి తెలుసు. 1981-82 సంవత్సరంలో రాష్ట్ర ప్రణాళిక క్రిందా, కేంద్ర సహాయ పథకంకింద, 23 వయోజన విద్యా పథకాలు అమల్లోకి వచ్చాయి. ఒక్కొక్క పథకంకింద మూడేసి వందల వయోజన విద్యా కేంద్రాలు పనిచేస్తున్నాయి. ఈ కేంద్రాల్లో 20.3 శాతం ప్రత్యేకంగా షెడ్యూల్డు కులాలవారికి, 14.73 శాతం ప్రత్యేకంగా షెడ్యూల్డు జాతుల వారికి విద్యా బోధన చేస్తున్నాయి. ఈ పథకాలన్నిటికిందా నిరక్షరాస్యులయిన వయోజనులు మొత్తం లక్షా 98వేల మంది చదువు నేర్చుకుంటున్నారు; వీరిలో 68.6 శాతం పురుషులు; 31.4 శాతం స్త్రీలు, కొత్తగా చదువు నేర్చుకున్నవారు, వాళ్ళు కొన్నాళ్ళకి ఆనేర్చుకున్నది కాస్తా మర్చిపోకుండా చూడ్డానికి మరో విద్యా కార్యక్రమాన్నికూడా చేపట్టడం జరిగింది.

విద్యార్థులకు పాఠ్యగ్రంథాలు న్యాయమైన ధరలకు సరఫరా చేయవలసిన అవసరాన్ని ప్రభుత్వం గుర్తించింది. ప్రభుత్వ పాఠ్యగ్రంథాల ప్రెస్ 1981-82లో, 2 కోట్ల అయిదు లక్షల పాఠ్యగ్రంథాలు అచ్చువేసే పని చేపట్టింది. ఇవన్నీకూడా జాతీయం చేసిన పాఠ్యగ్రంథాలు. 1982-83లో ఈ సంఖ్యని 2 కోట్ల 68 లక్షలకి పెంచడం జరుగుతోంది. పాఠ్యగ్రంథాల సరఫరాకోసం జిల్లాలో ప్రాంతీయ విక్రయ కేంద్రాలు తెరవడం జరిగింది. భవిష్యత్తులో ఇంకా ఎక్కువగా ముద్రణా కార్యక్రమాలు చేపట్టడానికి వీలుగా ప్రభుత్వ పాఠ్య గ్రంథాల ప్రెస్‌ని విస్తరించడం జరుగుతోంది; ఇందుకోసం జర్మన్ డెమొక్రాటిక్ రిపబ్లిక్ నుంచి ముద్రణా యంత్రాలు తెప్పిస్తున్నాం.

## ప్రజాపంపిణీ విధానం

ధరలు పెరుగుదలని అరికట్టే ఉద్దేశ్యంతోనూ, వినియోగదారులకి నిత్యావసర వస్తువులు చౌక ధరలకి అందజేసే ఉద్దేశ్యంతోనూ రాష్ట్రంలోని పట్టణ ప్రాంతాల్లోనూ, గ్రామీణ ప్రాంతాల్లోనూ కూడా వివిధరకాలయిన సహకార విక్రయశాలలు నడపడం జరుగుతోంది. 1981 జూన్ 30వ తేదీ నాటికి రాష్ట్రంలో

192 జిల్లా కేంద్ర విక్రయశాలలూ, తాలూకా సూపర్‌బజార్లూ, 25 మహిళా వాడకం దార్ల విక్రయశాలలు పనిచేస్తున్నాయి. సాధారణ ప్రజలకీ, కార్మికులకీ, విద్యార్థులకీ, ఉద్యోగులకీ నిత్యావసర వస్తువులు సరఫరా చేస్తూ 951 ప్రాథమిక వాడకందార్ల స్టోర్స్‌కూడా పనిచేస్తున్నాయి. వాడకం వస్తువుల పంపిణీని మహిళలకు అప్పగించే నిమిత్తం కొత్తగా 161 మహిళా కన్స్యూమర్ స్టోర్స్ రాష్ట్రంలో మొట్టమొదటిసారిగా నమోదయినాయి.

ఇంటింటికీ సరఫరా కార్డులివ్వటం ద్వారా గ్రామీణ జనాభా అంతటికీ నిత్యావసర వస్తువుల పంపిణీ అవకాశాలు కల్పించడం జరిగింది. 28 వేల 162 చౌకధరల దుకాణాలద్వారా నిత్యావసర వస్తువులన్నీ ప్రజలకి పంపిణీ అవుతున్నాయి. వీటిలో 8వేల 57 దుకాణాలు సహకారపద్ధతిలో నడుస్తున్నాయి. చౌక ధరల దుకాణాల్లో 20 శాతం షెడ్యూల్డు కులాలవారికీ, షెడ్యూల్డు జాతులవారికీ ప్రత్యేకించడం జరిగింది. ప్రజాపంపిణీ విధానాన్ని ఎప్పటికప్పుడు కనిపెట్టి వుండేందుగ్గాను జిల్లాస్థాయిలోనూ, తాలూకాస్థాయిలోనూ, గ్రామస్థాయిలోనూకూడా సలహాసంఘాలు ఏర్పాటయినాయి. రాష్ట్ర నిత్యావసర వస్తువుల సంస్థ నేర్పాటు చెయ్యడంద్వారా ప్రజాపంపిణీ విధానాన్ని పటిష్ఠం చెయ్యడం జరిగింది నగరాలలో తినుబండారాల ధరల పెరుగుదలని అరికట్టే ఉద్దేశ్యంతో అన్నపూర్ణా ప్రజాక్యాంటీన్లు ప్రారంభించడం జరిగింది. పౌరసరఫరాల శాఖకి చెందిన నిఘావిభాగం చురుగ్గా పనిచేస్తోంది. నిత్యావసర వస్తువుల చట్టాన్ని ఉల్లంఘించిన సందుగ్గాను ఈ విభాగం అధికారులు 967 కేసులు నమోదుచేశారు; 951 మందిని అరెస్టుచేశారు.

## వ్యవసాయ భూములగరిష్ఠపరిమితి-భూమి రికార్డులు

రాష్ట్రంలో 1981 నవంబర్ నెలాఖరువరకూ 9లక్షల 93 వేల ఎకరాల మిగులు భూమి వున్నట్టు తేలింది. ఇందులో 4 లక్షల 41వేల ఎకరాల భూమి స్వాధీనంచేసుకోవడమూ, అందులో 3లక్షల 4 వేల ఎకరాలు రెండు లక్షల మందికి పైగా పంపిణీ చెయ్యడమూ జరిగింది.

రైతులకి రుణాల పంపిణీ సులభతరం చేసే ఉద్దేశ్యంతో సమగ్రమయిన పట్టాదారు పాసు పుస్తకాలు పంపిణీ చేయడం జరుగుతోంది. ఇప్పటివరకూ 68 లక్షలకి పైగా పాస్ పుస్తకాలు పంపిణీ అయినాయి; ఈ ఏడాది మార్చి నెలాఖరులోగా మిగతా 18 లక్షల పుస్తకాలు పంపిణీ కాగలవని భావిస్తున్నాం. 1971 సంవత్సరపు భూమి హక్కుల రికార్డుచట్టం ప్రకారం హక్కుల రికార్డు తయారు చేసి ఎప్పటికప్పుడు పూర్తివివరాలతో వుంచాలన్న నిబంధనను రాష్ట్రంలోని

అన్ని తాలూకాల్లోనూ కూడా మూడు దశల్లో అమలుపర్చడం జరుగుతోంది. మొదటి దశలో వంద తాలూకాల్లో అమలు పర్చడం పూర్తయింది. రెండవ, మూడవ దశల అమలు ఈ మార్చి నెలాఖరుకు పూర్తి కావలసి వుంది.

## వెట్టిచాకిరీ చేసేవారికి పునరావాసం

1980-81 సంవత్సరాంతం వరకూ వెట్టిచాకిరీ నుంచి విముక్తులయిన 9 వేల 673 మందికి పునరావాసం కల్పించడం జరిగింది. వెట్టిచాకిరీ నుంచి విముక్తులయిన 1,724 మందికి పునరావాసం కల్పించడంకోసం ప్రస్తుత సంవత్సరంలో 80 లక్షల రూపాయలు (ఇందులో 40 లక్షల రూపాయలు కేంద్ర వాటా) కేటాయించడం జరిగింది. ఇలాంటివారి పునరావాసానికున్న ప్రాధాన్యతను గుర్తించి 1982-83లో, ఇందుకోసం కోటి 60 లక్షల రూపాయలు (80 లక్షల రూపాయలు కేంద్ర ప్రభుత్వ వాటా) కేటాయించడం జరిగింది.

## షెడ్యూల్డు కులాలు; షెడ్యూల్డు జాతులు; వెనుకబడిన తరగతుల అభివృద్ధి కార్యక్రమాలు

ప్రస్తుత సంవత్సరంలో షెడ్యూల్డు కులాలవారి సంక్షేమం కోసం ప్రత్యేక ప్రణాళిక కింద 50 కోట్ల 80లక్షల రూపాయిలు కేటాయించగా 1982-83లో ఈ మొత్తాన్ని ఇంకా పెంచడం జరిగింది. కొత్త హాస్టళ్ళు ప్రారంభించే కార్యక్రమాన్ని ప్రభుత్వం అధికం చేసింది.

(శ్రీ శోభనాద్రీశ్వరరావు గారు అధ్యక్ష స్థానములో వున్నారు)

శ్రీ పి. జనార్ధనరెడ్డి : అధ్యక్షా పాయింటాఫ్ ఆర్డర్. వెనుకబడిన తరగతుల మంత్రిగారు ఆయన కేటాయించిన బడ్జెట్టును డిస్క్లోజ్ చేశారు. పత్రికలవారితో చెప్పారు. అది ఆర్థిక శాఖా మాత్యులు చదవకముందే ఇదివరకే పత్రికలలో వచ్చింది. ఇది సభా హక్కులకు భంగకరమని చెప్పాను దీనిమీద నేను ప్రివిలేజి మోషన్ కూడా యిచ్చాను. మీరు చదివినంత మాత్రాన లాభములేదు. ఇదివరకే మంత్రిగారు చెప్పారు.

**CHAIRMAN :** The matter will be examined and on that a decision will be given by the Chair later.

శ్రీ కోన ప్రభాకరరావు : 'నాకు కాస్త రెస్ట్ యివ్వాలని' చెప్పారు. వారు నాకు మిత్రులు. వేరే ఏమీ లేదు.

**SRI S. JAIPAL REDDY :** Why this lengthy Vote on Account.

శ్రీ కోన ప్రభాకరరావు: 1981-82లో, వంద కొత్త హాస్టళ్ళు మంజూరు చేసింది; వీటిలో ఒక్కొక్క దానిలోనూ వందేసి మంది విద్యార్థులకి వసతిలభిస్తుంది. హైస్కూలు విద్యార్థులకే కాకుండా ఇంటర్మీడియేట్, డిగ్రీకోర్సులు చదివే వారికి కూడా అన్ని హాస్టళ్ళలోనూ భోజనానికిచ్చే ఎలవెన్సులు ప్రభుత్వం పెంచింది. బలహీనవర్గాల వారికి ఇళ్ళ స్థలాలుగా ఇవ్వడానికి స్థలసేకరణ కొనసాగుతోంది. 1981-82లో ఇందుకోసం 8కోట్ల రూపాయలు కేటాయించడం జరిగింది. ఎక్కువ కుటుంబాలకి ఇళ్ళస్థలాలు పంచాలనే ఉద్దేశ్యంతో 1982-83 సంవత్సరములో ఈ కేటాయింపును 11కోట్ల రూపాయలకి పెంచడం జరిగింది. రాష్ట్ర షెడ్యూలు కులాల సహకార ఆర్థిక సంస్థ ప్రస్తుత సంవత్సరములో 72 వేల 571 మందికి సహాయం చేసింది. ఈ సంస్థకి ప్రభుత్వం వాటా మూలధనంగా ఇచ్చే మొత్తాన్ని 1982-83లో 8కోట్ల రూపాయలకి పెంచడం జరుగుతోంది. ఇందులో సగం కేంద్ర ప్రభుత్వం ఇస్తుంది.

షెడ్యూల్డు కులాల వారికోసం 1981-82 సంవత్సరపు ప్రణాళికలో 9 కోట్ల 49 లక్షల రూపాయలు కేటాయించగా 1982-83లో ఈ మొత్తాన్ని 16 కోట్ల 82 లక్షల రూపాయలకి పెంచడం జరిగింది.

ఈ ప్రభుత్వం షెడ్యూల్డు జాతులవారి అభ్యుదయం కోసం ఇతోధికమైన ఉత్సాహముతో ఎన్నో కార్యక్రమాలు అమలు పర్చిన సంగతి సభ్యులకి తెలుసు. గిరిజన సంక్షేమంకోసం 1981-82లో 2కోట్ల 59 లక్షల రూపాయలు కేటాయించగా 1982-83లో 4 కోట్ల 59 లక్షల రూపాయలకు పెంచడం జరిగింది. షావుకారీలూ, వ్యాపారస్తులూ స్వార్థంతో దోచుకుంటున్న కారణంగా గిరిజనుల ఉత్పత్తులకి గిట్టుబాటు ధరలు లభించటంలేదు. ఈ దోపిడీని అరికట్టడానికిగాను గిరిజన సహకార సంస్థ సరాసరి గిరిజనుల నుంచే సరుకులు కొంటోంది, గిరిజనులకి మరింత లాభం కలిగించే ఉద్దేశ్యంతో ఈ సంస్థ చిన్న చిన్న అటవీ ఉత్పత్తులే కాకుండా ప్రత్తివంటి వ్యవసాయ ఉత్పత్తులకికూడా అధికధరలిచ్చి గిరిజనులవద్ద కొంటోంది. గిరిజనుల ఆర్థిక పరిస్థితులు మెరుగుపర్చడానికి గిరిజనుల అశాంతినీ, ఆలజడినీ తగ్గించడానికీ ఈ చర్యలు తోడ్పడగలవని ఆశిస్తున్నాం.

షెడ్యూల్డుజాతుల సహకార ఆర్థికసంస్థ గిరిజన సంక్షేమ కార్యక్రమాల కోసం వివిధ ఆర్థిక సంస్థలనుంచి రుణాలు సమీకరిస్తోంది. గిరిజనులలో విద్యావ్యాప్తికోసం 1981-82లో కొత్తగా 25 గిరిజన హాస్టళ్ళూ, 15 ఆశ్రమ పాఠశాలలూ మంజూరైనాయి. 1982-83లో 40 కొత్త హాస్టళ్ళూ, 20 ఆశ్రమపాఠశాలలూ ప్రారంభించాలనీ, శ్రీశైలంలో ఒక గురుకుల పాఠశాల నెలకొల్పాలనీకూడా సంకల్పించడం జరిగింది.

వెనుకబడిన తరగతుల విద్యార్థులకోసం ప్రస్తుత సంవత్సరంలో 50 కొత్త హాస్టళ్ళు ప్రారంభించడం జరిగింది. దీనితో ఇప్పుడున్న హాస్టళ్ళ సంఖ్య పదిశాతం పెరిగింది. ఖర్చులు పెరిగిన దృష్ట్యా మిగతాహాస్టళ్ళతో పాటు వెనుకబడిన తరగతుల వారి హాస్టళ్ళలో కూడా భోజనానికిచ్చే అలవెన్సులు పెంచడం జరిగింది. స్కూలు పిల్లలకయితే నెలకి 85 రూపాయలకు మెట్రిక్యులేషన్ పై చదువులు చదివేవారికయితే నెలకి 135 రూపాయలకు, ఈ అలవెన్సులను పెంచడం జరిగింది. స్కాలర్‌షిప్పులు పొందడానికి కర్హమయిన ఆదాయ పరిమితిని కూడా పెంచడం జరిగింది.

రజకుల సంక్షేమంకోసం ప్రభుత్వం రాష్ట్ర రజకసహకార సంఘసమాఖ్యను ఏర్పాటు చేసింది. వెనుకబడిన తరగతులవారి సహాయార్థం వెనుకబడిన తరగతుల సహకార ఆర్థిక సంస్థ అనేకపథకాలు చేపడుతోంది. వెనుకబడిన తరగతులవారి సంక్షేమానికి 1981-82లో 5 కోట్ల 18 లక్షల రూపాయలు కేటాయించగా, 1982-83లో ఆ మొత్తాన్ని 9 కోట్ల 35 లక్షల రూపాయలకి పెంచడం జరిగింది.

## వికలాంగుల సంక్షేమం

వికలాంగుల పునరావాస కార్యక్రమాలను ఇతోధికంగా అమలు జరిపే సంకల్పంతో 1981 సంవత్సరాన్ని అంతర్జాతీయ వికలాంగుల సంవత్సరంగా ప్రకటించడం జరిగింది. వికలాంగుల సంక్షేమం కోసం అమలు జరిగే వివిధ కార్యక్రమాలనుంచి సత్వర ఫలితాలు రాబట్టడం కోసం రాష్ట్ర ప్రభుత్వం వికలాంగుల కోసం ప్రత్యేకంగా ఒక ఆర్థిక సంస్థ నేర్పాటుచేసింది. వివిధ పథకాలు అమలుపర్చడంకోసం ప్రభుత్వం ఈ సంస్థకి 20 లక్షల రూపాయలు కేటాయించింది. వికలాంగుల సంక్షేమంకోసం 1980-81లో ముందుగా 11లక్షల 30వేల రూపాయలు కేటాయించగా 1981-82 సంవత్సరాంతానికి ఆ మొత్తాన్ని 31 లక్షల 30 వేల రూపాయలకి పెంచడం జరిగింది. 1981-82లో వికలాంగుల సంక్షేమపథకాల కోసం మొత్తం 59 లక్షల 35 వేల రూపాయలు కేటాయించారు. వర్క్‌షాపుల నిర్వహణ; సహాయపరికరాల సరఫరా; శిక్షణ ఉత్పత్తి కేంద్రాల స్థాపన; ఉపాధ్యాయ శిక్షణా కార్యక్రమాల నిర్వహణ; మొదలయిన కార్యక్రమాల కోసం ఈ డబ్బు కేటాయించడం జరిగింది. దీనికి అదనంగా షెడ్యూల్డుకులాలకీ, వెనుకబడిన తరగతులకీ చెందిన వికలాంగుల సంక్షేమంకోసం షెడ్యూల్డు కులాలు; వెనుకబడినతరగతుల ఆర్థిక సంస్థలు కూడా 37 లక్షల 60 వేల రూపాయలు కేటాయించాయి. 1982-83లో వికలాంగుల సంక్షేమం కోసం 57 లక్షల 80 వేల రూపాయలు ఖర్చు పెట్టాలని సంకల్పించడం జరిగింది.

## పరిశ్రమలు

ప్రభుత్వం ఇప్పటివరకూ వెనుకబడిన ప్రాంతాల్లో నెలకొల్పే పరిశ్రమలకి సదుపాయాలు కల్పిస్తూవచ్చింది. వ్యవసాయాధార పరిశ్రమలవల్ల రైతులకి వ్యవసాయోత్పత్తుల ఆర్థిక విలువ అధికంగా లభిస్తుంది గనుక సహాయాల కల్పనలో అలాంటి పరిశ్రమలకి ప్రాధాన్యమివ్వాలని ప్రభుత్వ మిప్పుడు భావిస్తోంది. అంతే కాకుండా ఈ పరిశ్రమలవల్ల గ్రామ ప్రాంతాల్లో వ్యవసాయ కార్మికులకి అదనపు ఉపాధి అవకాశాలు లభిస్తాయి.

పారిశ్రామికాభివృద్ధిలో ప్రస్తుత సంవత్సరం మంచి ప్రగతినే సాధించింది. 1981-82లో రాష్ట్రంలో 9 పరిశ్రమలకి లైసెన్సులూ, 28 పరిశ్రమలకి అనుమతి పత్రాలూ లభించాయి. ఈ పరిశ్రమల మొత్తం పెట్టుబడి 3.507 కోట్ల రూపాయల వరకూ వుంటుంది. ఇదికాక మరో 41 మధ్యతరహా పరిశ్రమల్ని సాంకేతికాభివృద్ధి విషయాల డైరెక్టరు జనరల్ నమోదుచేశారు. వీటి మొత్తం పెట్టుబడి 270 కోట్ల రూపాయలు. సిమెంటు, కాగితం పరిశ్రమలు బాగా విస్తరిస్తున్నాయి. రాష్ట్రంలో 9 పెద్ద సిమెంటు కర్మాగారాలూ, 18 చిన్నతరహా సిమెంటు కర్మాగారాలూ నెలకొల్పాలని సంకల్పించారు. లక్ష టన్నుల ఉత్పాదక శక్తిగల పెద్ద కాగితపు గుజ్జు కర్మాగారమొకటి కాకినాడలోనూ, మొత్తం 84వేల టన్నుల ఉత్పాదకశక్తిగల 11 చిన్న తరహా కాగితం కర్మాగారాలు ఇతరచోట్లా నెలకొనబోతున్నాయి. కడపజిల్లా ఎర్రగుంట్లలో భారత సిమెంటు వ్యవహారాల సంస్థవారి సిమెంటు కర్మాగారం; వరంగల్లు జిల్లాలో 36 కోట్ల 50 లక్షల రూపాయలు ఖర్చుకాగల రేయాన్ గుజ్జు కర్మాగారం; మెదక్ జిల్లా పటాన్‌చెరువులో పెట్రో రసాయనాల కర్మాగారం; మహబూబ్‌నగర్ జిల్లాలో ఫైబర్‌గ్లాస్ కర్మాగారం ఇవన్నీ 1981-82లో ప్రారంభించిన కొన్ని భారీ పరిశ్రమలు. ప్రస్తుత సంవత్సరంలో మున్నెన్నడూ లేనంతగా 28 పెద్ద, మధ్యతరహా పరిశ్రమలకీ, 104 చిన్న పరిశ్రమలకీ 3 కోట్ల 25 లక్షల రూపాయలు కేంద్ర సబ్సిడీగా ఇవ్వటం జరిగింది. విశాఖపట్నం ఉక్కు కర్మాగారానికిచెందిన పని సంతృప్తికరంగా సాగుతోంది.

రాష్ట్ర పారిశ్రామికాభివృద్ధి సంస్థ ప్రస్తుత సంవత్సరంలో తన అభివృద్ధి కార్యకలాపాలు కొనసాగించి, 1981 డిసెంబర్ మాసాంతానికి రాష్ట్రంలో 54 పెద్ద, మధ్యతరహా పరిశ్రమలను అభివృద్ధిపర్చింది. రాష్ట్ర ఆర్థిక సహాయ సంస్థ ప్రస్తుత సంవత్సరంలో 1981 డిసెంబర్ మాసాంతంవరకు 39 కోట్ల రూపాయలు మంజూరు చేసింది. 23 కోట్ల రూపాయలు విడుదల చేసింది. హైదరాబాద్ ఆల్విన్ సంస్థకి సంవత్సరానికి పదివేల తేలికపాటి వాణిజ్య వాహనాలు తయారు చెయ్యడానికి కేంద్ర ప్రభుత్వంనుంచి అనుమతి లభించింది. జపాన్‌లోని

'నిస్సాన్' (NISSAN) సంస్థ సాంకేతిక సహకారంతో ఈ వాహనాల తయారీ పథకాన్ని అమలుపర్చాలని ఆల్విన్ సంస్థ ఆశిస్తోంది. హనుమాన్ జంక్షన్, పాలేరు, తెనాలి, గురజాల; తాండవల్లో అయిదు సహకార పంచదార కర్మాగారాలు వివిధ నిర్మాణదశల్లోవున్నాయి. సింగరేణిగనుల సంస్థ బొగ్గుఉత్పత్తి విషయంలో ప్రస్తుత సంవత్సరంలో చాలా బాగా పనిచేసింది. 1981 డిసెంబరుపరకూ లక్ష్యంగా పెట్టుకున్న ఉత్పత్తి సుమారు 86 లక్షల టన్నులుకాగా, 87 లక్షల టన్నులకి పైగా బొగ్గు ఉత్పత్తి అయింది. గత సంవత్సరం ఇదే కాలంలో 76 లక్షల టన్నుల ఉత్పత్తి మాత్రమే జరిగింది.

జాతీయ స్థాయిలో చేనేత కుటీర పరిశ్రమలు, చిన్న పరిశ్రమల అభివృద్ధికెంత ప్రాధాన్యం లభిస్తోందో సభ్యులకి తెలుసు, ఈ విషయంలో మన రాష్ట్రం ఏమీ వెనుకబడిలేదు. నిజానికిప్పుడు మన రాష్ట్రం అంతటాకూడా జిల్లా పరిశ్రమల కేంద్రాలు పనిచేస్తున్నాయి. భారత పారిశ్రామికాభివృద్ధి బ్యాంకు ఇస్తున్న సహాయాన్నిబట్టిచూస్తే మన రాష్ట్రం దేశంలో మూడో స్థానంలోవుంది. చిన్న పరిశ్రమల్ని అభివృద్ధిపర్చే ఉద్దేశ్యముతో అన్ని జిల్లాల్లోనూకూడా చిన్న తరహా పారిశ్రామికవాడలు నెలకొల్పాలని సంకల్పించడం జరిగింది. ఈ వాడల్లో పరిశ్రమలు నెలకొల్పే బలహీన వర్గాలవారికి ఒక్కొక్క విభాగానికి అయిదేసి లక్షల రూపాయల పెట్టుబడి పెట్టడం జరుగుతుంది. గ్రామ ప్రాంతాల్లో చేతివృత్తుల్ని ప్రోత్సహించడానిగ్గాను ప్రస్తుత సంవత్సరములో చేతి వృత్తుల అభివృద్ధికి ప్రత్యేకంగా ఒక సంస్థనుకూడా రాష్ట్ర ప్రభుత్వం నెల కొల్పింది. చేనేత పరిశ్రమను పటిష్టం చెయ్యడానికి తగు ప్రాధాన్యమిస్తున్నాం చేనేతకారుల ప్రాథమిక సహకార సంఘాలకిచ్చిన సహాయం ఫలితంగా ఆ సంఘాల వారు రిజర్వుబ్యాంక్‌నుంచి అధిక ఋణ పరిమితులు పొందగలిగారు. ప్రస్తుత సంవ త్సరంలో 10 కోట్ల రూపాయలవరకూ ఋణాలు రావచ్చునని భావిస్తున్నారు. రాష్ట్ర ప్రాసెసింగ్ (Processing) సహకార సంఘంవారు హైదరాబాద్‌లో పెద్ద ప్రాసెసింగ్ విభాగం ప్రారంభించటంతో చేనేత బట్టలకి ప్రాసెసింగ్; ప్రింటింగ్ సౌకర్యాలు కల్పించాలన్న చిరకాలవాంఛ ఈ ఏడాది నెరవేరింది. ఈ ప్రాసెసింగ్ విభాగంతో రోజుకి 50వేల మీటర్ల బట్ట ప్రాసెస్ చెయ్యడానికి వీలవుతుంది. 25వేల 88 నూలు కండెల ఉత్పాదక శక్తిగల సహకార నూలు మిల్లు ఆదిలాబాద్‌లో ప్రారంభమైంది. సహకార రంగంలో వున్న ఇతర నూలు మిల్లుల్ని కూడా విస్తరించడం జరిగింది. దీనివల్ల ప్రస్తుత సంవత్సరంలోనూ, గత సంవత్సరంలోనూ 23 వేల కండెల ఉత్పాదకశక్తి పెరిగింది. 1982-83లో మరో 24 వేల కండెల ఉత్పాదక శక్తిని పెంచాలని సంకల్పించడం జరిగింది. చేనేత పరిశ్రమ అభివృద్ధికిగాను 1982-83 సంవత్సరం 3 కోట్ల 93 లక్షల రూపాయలు కేట

యించడం జరిగింది. దీనికదనంగా కేంద్ర ప్రభుత్వం నుంచి వివిధ పథకాలకింద సుమారు ఎనిమిది కోట్ల 38 లక్షల రూపాయలు లభించగలవని భావిస్తున్నాం.

(మిష్టర్ డిప్యూటీ స్పీకర్ ఇన్ ది చైర్)

రాష్ట్రంలో పట్టు పరిశ్రమ అభివృద్ధికి కూడా ప్రాధాన్యమిస్తున్నాం. మల్బరీ తోటల పెంపకం ప్రస్తుత సంవత్సరాంతానికి 66 వేల ఎకరాలకి, 1982-83 సంవత్సరాంతానికి లక్ష ఎకరాలకీ విస్తరించవలసి వుంది.

ప్రభుత్వసంస్థలు పనిచేస్తున్న తీరుపట్ల చాలా మందికున్న అసంతృప్తి ప్రభుత్వానికి తెలుసు. కేవలం లాభార్జన బట్టి సంస్థల మంచి చెడ్డలు నిర్ణయించడం సమంజసం కానప్పటికీ, మొత్తంమీద ఈసంస్థల నిర్వహణను మెరుగు పర్చడానికింకా అవకాశముందన్న మాటలో అనుమానమేమీ లేదు. అయితే మన రాష్ట్రంలోనే కాదు, దేశమంతటా ప్రభుత్వరంగ సంస్థలు ఇలాగే వున్నాయి. అయినప్పటికీ ఈ సంస్థల సామర్థ్యాన్ని పెంచే ఉద్దేశ్యంతో ప్రభుత్వం ఎప్పటికప్పుడు సక్రీత పద్ధతి ప్రకారం వీటి కార్యకలాపాలను సమీక్షిస్తోంది. ప్రభుత్వరంగ సంస్థల వ్యవహారాలు చూడ్డానికి ఒక శాఖనేర్పాటు చెయ్యాలని ప్రభుత్వం నిర్ణయించింది. సమీప భవిష్యత్తులో ఈ సంస్థలు తగినంతగా మెరుగుపడగలవని ఆశిస్తున్నాం.

## వ్యవస్థాపరమైన పెట్టుబడులు

అభివృద్ధి కార్యక్రమాలకి వనర్లను సంపాదించు కోవడంలో వ్యవస్థాపరమైన పెట్టుబడులకున్న ప్రాముఖ్యాన్ని ప్రభుత్వం గుర్తించి ఈ రకమైన పెట్టుబడులు మరింతగా సమీకరించడానికి తగు చర్యలు తీసుకుంది. సహకార బ్యాంకులూ, వాణిజ్య బ్యాంకులుకూడా తమ కార్యకలాపాలను బాగా విస్తరించాయి. ప్రస్తుత సంవత్సరంలో సుమారు 150 బ్యాంకు శాఖలు కొత్తగా ప్రారంభించాలని సంకల్పించడం జరిగింది. రాగల మూడు సంవత్సరాల్లో మరో 550 శాఖలు తెరవాలని సంకల్పం. రాష్ట్రంలో గత డిసెంబర్ నాటికి వాణిజ్య బ్యాంకుల శాఖలు 2,830 వున్నాయి. అంటే సగటున 19వేల జనాభాకి ఒక్కొక్క బ్యాంకు ఉందన్న మాట. 1969లో సగటున 72 వేల మందికి ఒక బ్యాంకు వుండేది. అదిలాబాద్; మెదక్; మహబూబ్‌నగర్; వరంగల్లు; కరీంనగర్; నెల్లూరు జిల్లాలలో కొత్తగా ఆరు ప్రాంతీయ గ్రామీణ బ్యాంకులు ప్రారంభించడానికి లైసెన్సులు లభించాయి. వ్యవసాయ ద్రవ్య సహాయక సంస్థ పెట్టే పెట్టుబడులూ, భారత పారిశ్రామికాభివృద్ధి బ్యాంకు ఇచ్చే రుణాలు కూడా తగినంతగా పెరిగాయి. మన బడ్జెట్‌లో మామూలుగా కేటాయించే నిధులతోపాటు ఈ విధంగా వ్యవస్థాపరమైన

పెట్టుబడులు కూడా వినియోగించుకుని రాష్ట్రాభివృద్ధి కార్యక్రమాలు మరింత సత్వరంగా అమలు పర్చగలమన్న నమ్మకం నాకుంది.

## ప్రణాళికేతర ఖర్చులు

ప్రస్తుత సంవత్సరంలో ప్రణాళికలో లేని కొన్ని పెద్ద ఖర్చులు తప్పని సరయిం. వీటిలో అతి పెద్ద ఖర్చు కరువుభత్యానికిచ్చిన డబ్బు. సవరించిన బడ్జెటు అంచనాల్లో ఇప్పుడిందుకోసం 35 కోట్ల రూపాయలు కేటాయించడం జరిగింది స్థానిక సంస్థల ఎన్నికలకీ, పోటీ లేకుండా ఎన్నికలు జరుపుకున్న సంస్థలకి బహుమతులుగా ఇవ్వటానికి సుమారు 20 కోట్ల రూపాయలు ఖర్చయింది. ఈ ఖర్చుకూడా సవరించిన అంచనాల్లో చూపడం జరిగింది. ధరలు పెరిగిపోవడం వల్ల కొన్ని నిర్వహణ ఖర్చులుకూడా పెంచడం జరిగింది. రోడ్ల నిర్వహణ ఖర్చు నాలుగు కోట్ల రూపాయలూ మందుల కొనుగోలు ఖర్చు రెండు కోట్ల రూపాయలూ, భవనాల నిర్వహణ ఖర్చు కోటి రూపాయలూ పెరిగాయి. రోడ్ల నిర్వహణ ఖర్చు 1982-83లో మరో రెండుకోట్ల రూపాయలు పెంచడం జరిగింది. దీంతో కలసి ఇందుకయ్యే మొత్తం ఖర్చు 47 కోట్ల 57 లక్షల రూపాయలు. చేతిపంపుల నిర్వహణఖర్చు పంపుకి సంవత్సరానికి 200 రూపాయల నుంచి 360 రూపాయలకి పెరిగిన కారణంగా 1982-83లో ఇందు కోసం అదనంగా కోటి 48 లక్షల రూపాయలు కేటాయించడం జరిగింది. వృద్ధాప్య పింఛను ఇంకా ఎక్కువమందికి ఇవ్వాలని ప్రభుత్వం నిర్ణయించిన దృష్ట్యా 1981-82 లోనూ, 1982-83లోనూ ఇందుకోసం అదనంగా కోటి 63 లక్షల రూపాయలు కేటాయించడం జరిగింది.

షెడ్యూల్డుకులాలు; షెడ్యూల్డు జాతులు; విముక్త జాతులకీ; ఇతర వెనుక బడిన తరగతులకీ చెందిన విద్యార్థులకి హాస్టళ్ళలో ఇచ్చే భోజన అలవెన్సులూ ఇతర అలవెన్సులూ పెంచిన దృష్ట్యా ఇందుకోసం అదనంగా 1981-82లో 5 కోట్ల 49 లక్షల రూపాయలు, 1982-83లో 11కోట్ల రూపాయలూ ఖర్చవుతోంది. షెడ్యూల్డు కులాలు; షెడ్యూల్డు జాతులు; వెనుకబడిన తరగతుల విద్యార్థుల కిచ్చే స్కాలర్‌షిప్పుల కొరకు అదనంగా 3 కోట్ల రూపాయలు కేటాయించడం జరిగింది. పంచాయతీరాజ్ ఉద్యోగుల స్థానికీకరణంవల్ల ప్రస్తుత సంవత్సరంలో 11కోట్ల 94 లక్షల రూపాయలు అదనంగా ఖర్చయింది. అనావృష్టికి చెందిన ఖర్చులమీద కేంద్ర ప్రభుత్వం 26కోట్ల 25 లక్షల రూపాయల పరిమితి విధించింది. అయితే ఇందుకయిన ఖర్చూ, ఇతర ప్రకృతి సహజమయిన ఆపదలకయిన ఖర్చూ 36కోట్ల 18 లక్షల రూపాయలు ఇందులో కేంద్రంనుంచి లభించే సహాయం సుమారు 17కోట్ల రూపాయలు ఉండవచ్చు. మిగతా సుమారు 19 కోట్ల రూపాయల ఖర్చును రాష్ట్రమే భరించవలసివుంటుంది.

# 1980-81 సంవత్సరపు ఎకౌంట్లు

ఈ ఏడాదిలో రెవెన్యూ మిగులు 103 కోట్ల 41 లక్షల రూపాయలు. ఇది సవరించిన అంచనాల్లో చూపినదానికంటే 15 కోట్ల 25 లక్షల రూపాయలు ఎక్కువ. పన్నుల వసూళ్ళు ముఖ్యంగా అమ్మకం పన్నుల వసూళ్ళు పెరిగినందువల్లా; కేంద్ర ప్రభుత్వంనుంచి గ్రాంట్ల రూపంలో అందిన సహాయంవల్లా, కేంద్ర ఎక్సైజు సుంకంలో మన వాటా పెరిగినందువల్లా, ఈ మిగులు సాధ్యమైంది.

# 1981-82 సంవత్సరానికి సవరించిన అంచనాలు

1981-82 సంవత్సరానికి సవరించిన అంచనాల ప్రకారం రెవెన్యూ ఖాతాలో మిగులు కొద్దిగా పెరుగుతుంది. లోగడ నిర్ణయించిన మిగులు 80కోట్ల 62 లక్షల రూపాయలు కాగా సవరించిన అంచనాల ప్రకారం ఇది 81కోట్ల 24 లక్షల రూపాయలకి పెరుగుతుంది. రెవెన్యూ ఆదాయం 1311 కోట్ల 61 లక్షల రూపాయలనించి 1458 కోట్ల 99 లక్షల రూపాయలకి పెరిగింది. అయినా మిగులు స్వల్ప మాత్రంగానే ఉండటానికి కారణం రెవెన్యూ ఖాతాలో ఖర్చుకూడా 1230 కోట్ల 90 లక్షల రూపాయలనుంచి 1377 కోట్ల 75 లక్షల రూపాయలకి పెరిగింది. ఈ సంవత్సరాంతానికి బడ్జెట్ లోటు 24 కోట్ల 95లక్షల రూపాయలుంటుందని భావిస్తున్నాం. రాష్ట్ర విద్యుచ్ఛక్తి మండలి, రాష్ట్ర రోడ్డురవాణా సంస్థల పనర్లు తగ్గినప్పటికీ ఇతర రంగాలపై ప్రణాళికా పెట్టుబడులు సుమారు 25కోట్ల రూపాయలు పెరగటమే ఇందుకు ప్రధాన కారణం. అయితే వసూళ్ళు మరింత బాగా చెయ్యటంవల్లా, ప్రణాళికేతర ఖర్చులలో పొదుపు చెయ్యటంవల్లా ఈ లోటు భర్తీచెయ్యగలమని నేను ఆశిస్తున్నాను.

# 1982–83 సంవత్సరపు బడ్జెటు అంచనాలు

1982-83 బడ్జెట్ అంచనాల ప్రకారం 110 కోట్ల 63 లక్షల రూపాయల రెవెన్యూ మిగులు వుంటుంది. 1981-82 సంవత్సరానికి సవరించిన అంచనాల్లో చూపినమిగులు కంటె ఇది 29కోట్ల 39 లక్షల రూపాయలు ఎక్కువ. పన్నుల వసూళ్ళు ముఖ్యంగా పెరిగినందువల్లా కేంద్ర పన్నుల్లో మనవాటాలు పెరిగినందువల్లా ఈ మిగులు లభించగలదని భావిస్తున్నాం. ఈ సంవత్సరం 29 కోట్ల 19 లక్షల రూపాయల బడ్జెటు లోటుతో ముగియవలసివుంది. వసూళ్ళు ఇంకా పెంచటం ద్వారానూ ఈ లోటు భర్తీ చేయవలసివుంది.

# ముగింపు

అభివృద్ధి కార్యక్రమాలను అధికం చెయ్యడానికి ప్రభుత్వం సమగ్రమైన అనేక చర్యలు తీసుకుంటుందన్న విషయాన్ని గౌరవసభ్యులు గుర్తించగలరనటంలో సందేహంలేదు. 1982-83 సంవత్సరానికి నిర్దేశించిన 610 కోట్ల రూపాయల ప్రణాళిక ప్రధానమంత్రి 20 సూత్రాల నూతన కార్యక్రమంలోని వివిధ అంశాల అమలుకు మనమిస్తున్న ప్రాధాన్యాన్ని ప్రతిబింబిస్తుంది. గౌరవసభ్యుల సహాయ సహకారాలతో రాష్ట్ర ప్రజల జీవనప్రమాణాల్లో సమూలమయిన మార్పులు తెచ్చేవిధంగా మనమీ కార్యక్రమాన్ని విజయవంతంగా అమలు పరచగలమన్న నమ్మకం నాకుంది.

వనర్ల సమీకరణలో ఎదురయ్యే అవాంతరాలవల్ల పరిమితులవల్లా అభివృద్ధి అనేది, సహజంగానే నానాటికీ పెరిగే ప్రజల ఆశలతో ఆశయాలతో సమానమైన వేగంతో జరగదు. సేద్యపు నీరు; విద్యుచ్ఛక్తి; కమ్యూనికేషన అభివృద్ధికి ప్రాధాన్యమిస్తూ లోగడే మనం భవిష్యత్తులో జరగబోయే ప్రగతికి పునాదులు వేశాం. ప్రభుత్వం శాయశక్తులా కృషిచేసినప్పటికీ, అభివృద్ధి ఫలితాలు ప్రజల్లో అధిక సంఖ్యాకులకి అందలేదనే వాస్తవం మాకు తెలుసు. అలాంటి ప్రజలింకా గ్రామ ప్రాంతాల్లో నిరుపేదలుగానే జీవిస్తున్నారు ఎంతో డబ్బు వెచ్చించి దీక్షతోనూ, సేవా నిరతితోనూ పనిచేస్తేతప్ప మనం లక్ష్యాన్ని సాధించలేమంటే గౌరవ సభ్యులు నాతో అంగీకరిస్తారు. ఈ బాధ్యత సామాన్యమైనది కాదు. అభివృద్ధితో సంబంధంలేని ఖర్చు సాధ్యమైనంత తగ్గించటంద్వారాను, అదనపు వనర్ల సమీకరణకిగల అవకాశాలు అన్వేషించడంద్వారాను అభివృద్ధి కార్యక్రమాలపై పెట్టుబడులు పెంచగలం. న్యాయమయిన కాలవ్యవధిలో ప్రజల ఆశయాలు సఫలం చెయ్యడానికి వీలుగా ఈ విధమైన కృషి ఇతోధికంగా చెయ్యాలని ప్రభుత్వం కృతనిశ్చయంతో వుంది.

ఇటీవల జరిగిన జాతీయ అభివృద్ధి సమావేశంలో జాతీయస్థాయిలో ప్రాధాన్యతల గురించి సమీక్షించడం జరిగిన సంగతి గౌరవ సభ్యులకి తెలుసు. ఇందుకనుగుణంగా మన ప్రాధాన్యతల్లోకూడా తగు మార్పులూ, చేర్పులూ చెయ్యాలని మేము ఆశిస్తున్నాము.

అయితే ఈ ఆర్థిక సంవత్సరం ముగియడానికివున్న వ్యవధి స్వల్పం కావటంచేత 1982 సెప్టెంబర్ నెలాఖరువరకు ఆరుమాసాల కాలానికి ఓట్ ఆన్ అకౌంటు (Vote on Account) కోరుతూ తాత్కాలిక బడ్జెట్‌ను సమర్పిస్తున్నాను.

జాతీయాభివృద్ధి సమితి సమావేశంలో తీసుకున్న నిర్ణయాలకు అనుగుణంగా రూపొందించిన తుది బడ్జెట్‌ను విధానమండలికి మరోసారి నేను సమర్పిస్తాను.

అధ్యక్షా, ఇంతటితో నా ఈ ప్రసంగాన్ని ముగించి; బడ్జెట్‌ను సభవారి ఆమోదంకోసం సమర్పిస్తున్నాను.

జై హింద్

## CALLING ATTENTION MATTER

### Re : Allotment of Large quantity of Cement to big dealers.

12-15 p.m. శ్రీ ఎస్. జైపాల్‌రెడ్డి: అధ్యక్షా నేను మొట్టమొదలు తమకు హామీ యిస్తున్నది ఏమిటంటే యీ సిమెంటు పంపిణీ విధానంమీద ఎక్కువగా ఉపన్యాసము చేయకుండా కొన్ని ముఖ్యమైన ప్రశ్నలుమాత్రము చేయదలచుకున్నాను. ఆ ప్రశ్నలను, మంత్రిగారు, ముఖ్యమంత్రిగారు నోటు చేసుకునే బాధ్యతను మాత్రము తమరు వహించాలని మనవిచేస్తున్నాను.

మొదటి ప్రశ్న ఏమిటంటే జి.ఓ.ఆర్.టి. 1244 ప్రకారంగా ఇండస్ట్రీస్ డిపార్టుమెంటు కేవలం ఇండస్ట్రియల్ కన్స్యూమర్స్‌కు వారు ఎంత పెద్ద బిల్డర్స్ అయినా కాని డిస్ట్రిక్ట్ కలెక్టరు వారికి ఎలాటుమెంటు చేయాలా లేదా. ఆ విధంగా వ్యవహరించకపోవడం యీ జి.ఓ.కు భిన్నంగా చేసినట్లు నిజమా? కాదా?

రెండవది యీ నాగేశ్వరరావు అనే వ్యక్తి 1975 సంవత్సరంలో ప్రమెట్యూర్ కంపల్‌సరీగా రెటైరు అయి మరల రీఇనిస్టేట్ కాబడి యీ సిమెంటు పంపిణీని మొదటినుంచీ డీల్ చేస్తున్న విషయం నిజమా?

మూడవది 1980 జూలై సెప్టెంబరు క్వార్టర్‌కు సిమెంటు ఆర్డరు వచ్చిన కాలంలో 1981 జూలై మరియు ఫిబ్రవరి 1981 కూడా ఇండస్ట్రియల్ కన్స్యూమర్‌కు మాత్రమే ఇండస్ట్రీస్ డిపార్టుమెంటు సిమెంటు ఎలాటు చేయవలసిఉంటుంది. అపుడుకూడా యీ ఆర్డర్సుకు భిన్నంగా బిల్డర్స్‌కు సిమెంటు యిచ్చినమాట నిజమేనా?

నాలుగవది యీ శంకర్‌లాల్ అనే వ్యక్తి అన్ని ఆర్డర్ పేపర్లను డిపార్టుమెంటునుంచి స్వయంగా కలెక్టుచేసి యీ బిల్డర్స్‌కు అందజేసిన మాట నిజమా?

అయిదవది యీ శంకర్‌లాల్‌కు సంబంధించిన దాదాపు 10 కంపెనీలకు సిమెంటు 700 టన్నులు ఎలాటుచేసిన మాట నిజమా?

ఆరవది యీపది కాంప్లెక్సులు కాదు, ఒకే కాంప్లెక్సుగా ఉండి అవి ప్లాట్స్‌వైజ్‌గాచేసి ఎలాటుచేసిన విషయం నిజమా? తరువాత మంత్రిగారు యీ డీల్‌ను డిఫెండు చేసారు. అది పత్రికాముఖంగానూ, యీ సభాముఖంగానూకూడా డిఫెండు చేసారు. ఈ డీల్ ఒకవైపు ఉండగా ఏ.సి.బి. వారు నిస్పక్షపాతంగానూ, నిర్దుష్టంగానూ స్వతంత్రంగా మంత్రిగారిపైన ఉన్నవి దర్యాప్తు చేయగలరా? మంత్రిగారిమీద పరిశీలన జరిపే అధికారము; వారి వ్యవహారాన్ని, పరివర్తనను పరిశీలించే అధికారము యీ ఏ.సి.బి.కీ ఉందా? తరువాత మంత్రిగారు యీ తగాదామీద ఏ. సి. బి.

ఎంక్వయిరీ విషయంలో తెలియదని దాటవేశారు. కాని ఏ.సి.బి. వారి ఎంక్వయిరీలో తేలింది ఏమంటే ఇండస్ట్రియల్ కమిషనర్ నాగేశ్వరరావులమీద ఆరోపించారు. కాని వారు యింకా అదే డిపార్టుమెంటులో ఉన్నారు. వారు అదే స్థానంలో ఇంకా కొనసాగుతూ ఉంటే యీ సిమెంటుకు సంబంధించిన వాస్తవాలను మరుగుపరిచేందుకు ప్రయత్నం చేస్తారా? చెయ్యరా? ఇపుడు ముఖ్యమంత్రిగారు ఏమి చెప్పారంటే మాజీ ముఖ్యమంత్రిగారు యీ యిస్యూను క్లోజ్ చేసారు. కాని నేనువచ్చి ఘనంగా క్లోజ్ అయినదానికి ఫుల్ ప్లెడ్జి ఎంక్వయిరీ పెట్టించాను అని అన్నారు. మాజీ ముఖ్యమంత్రిగారేమో దానిని ఖండించారు. ఆ విషయంలో యీ ముఖ్యమంత్రిగారిని అడిగితే సమాధానం దాటవేస్తున్నారు. కాబట్టి దీనిలో ఉన్న ఇర్రెగ్యులారిటీస్ ఉన్నాయని స్పష్టంగా తెలుస్తున్నది. ఇటువంటిది ఏ.సి.బి. ఎంక్వయిరీకి వెడితే న్యాయం జరుగదు. కాబట్టి యీ సిమెంటు యిస్యూను పరిశీలన చేయడానికిగాను జుడీషియల్ ఎంక్వయిరీకాని, లేక హవుస్ కమిటీగానివేయడానికి ఎందుకుఒప్పుకోరు? అట్లా ఒప్పుకోకపోతే యీ ముఖ్యమంత్రిగారు యీ రాష్ట్రాన్ని పరిశుద్ధంగానూ పరిశుభ్రంగానూ పరిపాలిస్తామని చేసిన వాగ్దానములో పసలేదని చెప్పాలి. ఈ కేసు నిరూపించబడితే మంత్రిగారు రాజీనామా చేస్తాము అంటున్నారు. ఇంతవరకూ మంత్రిగారిని ముఖ్యమంత్రిగారు రాజీనామా అడగలేదు. ఎందుకంటే అడిగినా వారు యివ్వరు. ఎందుకంటే ఇందిరాగాంధీ కాంగ్రెసు మంత్రులు రాజీనామాచేసే ప్రశ్న ఉత్పన్నం కాదు. నేను మంత్రిగారు యీ సిమెంటు పంపిణీ వ్యవహారంలో తప్పుచేసారని చెప్పడంలేదు. కాని మంత్రిగారిపైన అనుమానాలు, ఆరోపణలు వచ్చాయి కాబట్టి వారికి కనుక ఆత్మగౌరవం ఉంటే ప్రజాస్వామ్య సాంప్రదాయం ప్రకారం మంత్రిగారే జుడీషయరీ ఎంక్వయిరీ అడగలేదు, అందువల్ల యీ హవుస్ కమిటీగాని జుడీషయరీకి ఎంక్వయిరీకి గాని మంత్రిగారు ఒప్పుకోకపోతే దీనికి మంత్రిగారూ, ముఖ్యమంత్రిగారూకూడా ఆ బాధ్యత తీసుకోవలసి ఉంటుందని చెబుతూ శలవు తీసుకుంటున్నాను.

శ్రీ ఎం. వెంకయ్యనాయుడు (ఉదయగిరి) : అధ్యక్షా డిసెంబరు 14వ తేదీన రీజినల్ సిమెంటు కమిషనర్‌తో డిస్కషన్ చేసారు. 15వ తేదీన లెటర్ వ్రాసారు 18వ తేదీన ఆర్డర్సు పాస్‌చేసారు. ఎంత ప్రాంప్ట్‌గా మన రాష్ట్రంలో ఎంత స్పీడుగా ఫైల్స్‌కదిలీయో చూస్తే వ్యవహారం తెలుస్తుంది. అంతేకాకుండా మంత్రిగారు 18వ తేదీన వచ్చి చూసి ఆ ఫైల్‌మీద లెటరుమీద 'సీన్' అని సంతకం పెట్టారు. అంటే లెటరు వెళ్ళిపోయిన తరువాత వారు సీన్ అని వ్రాసి సంతకం పెట్టారన్నమాట. ఆ విషయం నిజమేనా? మూడవది ఏమిటంటే ముందు బాగారెడ్డిగారు యీ విషయంలో నాకేమీ తెలియదని స్పష్టంగా చెప్పారు. ఆ తరువాత ఏ.సి.బి. ఎంక్వయిరీ జరిగింది. అది మన అందరి దృష్టికి వచ్చినట్లే

మంత్రిగారి దృష్టికి కూడా వచ్చింది. అంటే మంత్రిగారు యీ విషయంలో ఏమీ తెలియదని అబద్ధము చెప్పినది నిజమేనా? తరువాత ముఖ్యమంత్రిగారు చెప్పింది స్పష్టంగా ఇండియన్ ఎక్స్‌ప్రెస్‌లో ఒక ప్రకటన చదువుతాను.

"Addressing the press Conference the Chief Minister Sri B. Venkataram said the previous Government has received a preliminary report from the Anti-Corporation Bureau and after examining it closed the case. Due to constant press attacks, he has ordered a further enquiry into the allegations, he said."

అని ముఖ్యమంత్రిగారు స్పష్టంగా ప్రెస్ కాన్ఫరెన్సులో ఫైలు క్లోజ్ అయిన దానిని నేను వచ్చిన తరువాత ఎంక్వయిరీకి పెట్టించాను అన్నారు. మరోక ప్రక్క పాత ప్రభుత్వం యీ ఫైలు క్లోజ్ చేయలేదనే వార్తలు వచ్చాయి. దీనిలోని వాస్తవాలుఏమిటి? ముఖ్యమంత్రిగారు అబద్ధము చెబుతున్నారా? లేక సమస్యలు దాటివేయడం కోసం చెబుతున్నారా? ఎందుకంటే ముఖ్యమంత్రిగారు చాలా నేర్పరి. ఎంక్వయిరీకి వేసానుకదా యింకా ఎందుకు వివాదము అన్నారు. ఆయనకు ఏమయినా చెబితే పాత ముఖ్యమంత్రిగారికి ఏమికోపంవస్తుందో యీ కోపతాపాల్లో ఆయన ఏమి అవుతారో అనే భయమేమో అని నేను అనుకుంటున్నాను.

12-20 p.m. అధ్యక్షా, ఈ విషయంలో మిత్రులు చాలా వివరాలు చెప్పారు. ఆ వివరాల లోకి నేనిప్పుడు పోదలచుకోవడంలేదు. డైరెక్టుగా బిల్డర్సుకు యిచ్చే అధికారం ఇండస్ట్రీస్ డిపార్టుమెంటుకు లేదు. ఈ ఆరోపణలపై విచారణ జరిపించి, నిజానిజాలు ఆలోచించి యాక్షన్ తీసుకుంటామని అన్నారు. ఘనతవహించిన ముఖ్యమంత్రిగారు, ఏమంత్రిపైన అయినా ఆరోపణలు వచ్చినప్పుడు, ఏఅధికారిపైన అయినా ఆరోపణలు వచ్చినప్పుడు, అవి తీవ్రాతి తీవ్రమైనవి అయినప్పుడు వాటితో ఫలానా వారందరికి సంబంధంవున్నదని అన్నప్పుడు—ఆమంత్రి కాని, ఆ అధికారులుగాని వారి చేతిలోని ఆ డిపార్టుమెంటును అట్లాగేవుంచి విచారణ జరిపిస్తే న్యాయం జరుగుతుందనే అనుకుంటున్నారా? కమిషనర్, సెక్రెటరీ-ఆయన నాగేశ్వరరావు-నాగేశ్వరరావో, ఎన్.టి. రామారావో-ఆయన అక్కడనేవున్నాడు, అటువంటప్పుడు ఏవిధంగా న్యాయం జరుగుతుందనిఅనుకుంటున్నారు? మంత్రిబాగారెడ్డిగారు చాలాసెన్సిటివ్‌గా, నాకు సంబంధం లేదు. కావాలంటే రాజీనామా యిస్తాను అంటున్నారు. నేను ఒక విషయం సవాల్ చేసి చెబుతున్నాను. మీరు రాజీనామా యిస్తామంటారు తప్ప యివ్వరు. గతంలో ఆవిధంగా మూడుసార్లు అన్నా యివ్వలేదు, సిగరెట్లు మానివేస్తామని ప్రగల్భాలు పలికి ఎలా మానివెయ్యలేరో-అట్లాగే వీరుకూడా రాజీనామాయిస్తామని ప్రకటిస్తారుతప్ప రాజీనామా యివ్వలేరు. గతంలో మసాల ఈరన్న విషయంలో నైతేనేమి, ఇందిరా కాంగ్రెసు కేసులోనయితేనేమి వారు రాజీనామా యివ్వలేదు. ఇది పూర్తిగా నైతికమైన

విషయం. ఇందులో మీకు సంబంధం వున్నదని ఆరోపణవచ్చింది, You have been quoted in the press and you have been named. Moreover, the amount in the deal has been specified. When such is the case, you have first said that you have not seen the file and later you have said that you seen the file. It is your moral obligation.

మీ కాన్షన్స్ పనిచేస్తే, మీ రాజీనామా ముఖ్యమంత్రిగారికి సమర్పించి, ఎంక్వాయిరీ చేయించి, మీరు క్లీన్ అని తెలిసినతరువాత, మళ్ళీ మిమ్మల్ని తీసుకుంటే అది సమంజసం అనిపించుకుంటుంది. వారు రాజీనామా యిస్తామంటూ వుండడం, ముఖ్యమంత్రిగారు ఎంక్వాయిరీ జరిపిస్తామంటూ వుండడం, యిట్లా కొంతకాలం గడిపెయ్యడం, కన్ఫ్యూజ్ చేసి కాలం గడిపేస్తూ కొనసాగించాలని చూస్తున్నారు తప్ప మరింకేమీకాదని నేను చెబుతున్నాను.

నిజంగానే మంత్రిగారు విచారణకు సిద్ధంగా వున్నారా, ఇండియన్ ఎక్స్ప్రెస్ ఎడిటర్నుబెదిరించారు; కె.యల్. మహేంద్రగారిని బెదిరించారు. వారు కంప్లైయింట్ యిచ్చారు. ఎందుకని యీ విధంగా బెదిరిస్తున్నారు? దీని వెనకవున్న వుద్దేశమేమిటి? ఈనాడు మీరు చెప్పే యీ ఎంక్వాయిరీలో యీ అంశం కవర్ అవుతుందా? ఆ విషయం స్పష్టంగా చెప్పాలి. 'You should resign from the Minister. Then the Commissioner of Industries' the Secretary of Industries Department, Mr. Nageshwar Rao and other Officers who are connected with this should be immediately transferred to some other Department.

ఎ. సి. బి ఎంక్వాయిరీ అంటున్నారు. దానివలన నిజంబయటకు వస్తుందా? అది రాష్ట్రప్రభుత్వం క్రింద పనిచేస్తున్నటువంటిది. దానివల్ల లాభంలేదు, జ్యుడిషియల్ ఎంక్వాయిరీకిగాని, హౌస్ కమిటీ నియామకానికిగాని ఒప్పుకుని, తద్వారా విచారణజరిపించి, ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వానికి నీతి నిజాయితీలున్నాయని రుజువు పరుచుకుంటారా? అని నేను అడుగుతున్నాను. లేక, చెన్నారెడ్డిగారి దారిని, అంజయ్యగారి దారినే పోవాలనుకుంటున్నారా? స్పష్టంగా యీ విషయాలకు సమాధానం చెప్పమని నేను అడుగుతున్నాను.

శ్రీ గౌతులచ్చన్న (సోమ్‌పేట) : అధ్యక్షా, ఈ సిమెంటు కుంభకోణంపరిస్థితి గురించి గౌ. సభ్యులు చాలా వివరాలు తెలియజేశారు. ఇందులో ప్రధానంగా తమరు ఆలోచించవలసినది-ఒక రిజినల్ కంట్రోలర్ మద్రాసునుండి, పిలవని పేరంటంగా, ఇక్కడకు 14వ తేదీన రావడం ఆయన ఇచ్చిన సలహా మేరకు ఆ వ్యవహారాలన్నీ 14వ తేదినాడే ఒక హోటల్లో పరిష్కారం చేసుకోవడం, తరువాత

విషయం. ఇందులో మీకు సంబంధం వున్నదని ఆరోపణవచ్చింది, You have been quoted in the press and you have been named, Moreover, the amount in the deal has been specified. When such is the case, you have first said that you have not seen the file and later you have said that you seen the file. It is your moral obligation.

మీ కాన్షన్స్ పనిచేస్తే, మీ రాజీనామా ముఖ్యమంత్రిగారికి సమర్పించి, ఎంక్వయిరీ చేయించి, మీరు క్లీన్ అని తెలిసినతరువాత, మళ్ళీ మిమ్మల్ని తీసుకుంటే అది సమంజసం అనిపించుకుంటుంది. వారు రాజీనామా యిస్తామంటూ వుండడం, ముఖ్యమంత్రిగారు ఎంక్వయిరీ జరిపిస్తామంటూ వుండడం, యిట్లా కొంతకాలం గడిపెయ్యడం, కన్ఫ్యూజ్ చేసి కాలం గడిపేస్తూ కొనసాగించాలని చూస్తున్నారు తప్ప మరింకేమీకాదని నేను చెబుతున్నాను.

నిజంగానే మంత్రిగారు విచారణకు సిద్ధంగా వున్నారా, ఇండియన్ ఎక్స్ప్రెస్ ఎడిటర్నుబెదిరించారు; కె.యల్. మహేంద్రగారిని బెదిరించారు. వారు కంప్లైయింట్ యిచ్చారు. ఎందుకని యీ విధంగా బెదిరిస్తున్నారు? దీని వెనకవున్న వుద్దేశమేమిటి? ఈనాడు మీరు చెప్పే యీ ఎంక్వయిరీలో యీ అంశం కవర్ అవుతుందా? ఆ విషయం స్పష్టంగా చెప్పాలి. 'You should resign from the Minister. Then the Commissioner of Industries' the Secretary of Industries Department, Mr. Nageshwar Rao and other Officers who are connected with this should be immediately transferred to some other Department.

ఎ. సి. బి ఎంక్వయిరీ అంటున్నారు. దానివలన నిజంబయటకు వస్తుందా? అది రాష్ట్రప్రభుత్వం క్రింద పనిచేస్తున్నటువంటిది. దానివల్ల లాభంలేదు, జ్యుడిషియల్ ఎంక్వయిరీకిగాని, హౌస్ కమిటీ నియామకానికిగాని ఒప్పుకుని, తద్వారా విచారణజరిపించి, ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వానికి నీతి నిజాయితీలున్నాయని రుజువు పరుచుకుంటారా? అని నేను అడుగుతున్నాను. లేక, చెన్నారెడ్డిగారి దారిని, అంజయ్యగారి దారినే పోవాలనుకుంటున్నారా? స్పష్టంగా యీ విషయాలకు సమాధానం చెప్పమని నేను అడుగుతున్నాను.

శ్రీ గౌతులచ్చన్న (సోమ్పేట) : అధ్యక్షా, ఈ సిమెంటు కుంభకోణంపరిస్థితి గురించి గౌ. సభ్యులు చాలా వివరాలు తెలియజేశారు. ఇందులో ప్రధానంగా తమరు ఆలోచించవలసినది-ఒక రిజినల్ కంట్రోలర్ మద్రాసునుంచి, పిలకని పేరంటంగా, ఇక్కడకు 14వ తేదీన రావడం ఆయన ఇచ్చిన సలహా మేరకు ఆ వ్యవహారాలన్నీ 14వ తేదినాడే ఒక హోటల్లో పరిష్కారం చేసుకోవడం, తరువాత

అనుకున్న ప్రకారంగా, పద్ధతి ప్రకారంగా 15వ తేదీన అప్లికేషన్ తీసుకోవడం, 16న శాంక్షన్, 17న ఎలాట్‌మెంటు యీ విధంగా 14వ తేదీ నాడే జరగవలసిన దంతా పూర్తి అయిన సంగతి యిప్పుడు గౌ. సభ్యులు చెప్పిన విషయాలవల్ల నయితేనేమి, పత్రికలలో వచ్చిన వార్తలవల్లనయితేనేమి స్పష్టంగా తెలుస్తున్నది. 14వ తేదీన జరగలేదు అని అంటే - 15,16,17 తేదీలలో మొత్తంవ్యవహారమంతా జరిగిపోయినట్లు డాక్యుమెంటరీ ఎవిడెన్సు వుంది - అంటే అంత చకచకానడవగలిగిన శక్తి అకస్మాత్తుగా యీ డిపార్టుమెంటుకు, యీ ప్రభుత్వానికి ఎట్లా వచ్చిందో ప్రజలు తెలుసుకోవాలిగదా. ఎప్లికేషన్ పెట్టడం, శాంక్షన్ అయిపోవడం, ఎలాట్‌మెంట్ అయిపోవడం వరసనే మూడురోజుల్లో జరిగిపోయాయంటే - అంత చకచకా నడవగలిగిన శక్తి ఎక్కడనుంచి వచ్చింది? ఎట్లా వచ్చింది? ఇది చిన్న విషయం కాదు. ఇది ఎక్కడనో, ఢిల్లీలో జరిగిన విషయమని స్పష్టంగా అర్థమవుతున్నది. మేము యీ గరళం మింగకతప్పదంటారా ముఖ్యమంత్రిగారు మంత్రిగారు? అది వారి ఖర్మం. ఈ నూతన ఆధునిక ప్రజాస్వామ్య, పంపకం పద్ధతి బొంబాయిలో ప్రారంభమై, బెంగుళూరు మీదుగా మన హైదరాబాదుకు వచ్చింది, బొంబాయిలో ప్రారంభమై బెంగుళూరు మీదుగా వచ్చిన యీ తట్ట మీ నెత్తిమీద ఎందుకు పెట్టుకుంటారు? మీకు ఇందులో జోక్యంలేనప్పుడు మీ నెత్తిమీద ఎందుకు పెట్టుకోవడం? దయచేసి. యీ విషయం మీరు సాకల్యంగా ఆలోచించాలి. ముఖ్యమంత్రిగారు ఎ.సి.బి ఇదివరకు ఒక ఎంక్వయిరీ చేసిందని అన్నారు. ఎ.సి.బి నే మళ్ళీ నేను అడుగుతున్నాను - అని అంటే వారు ఎవరిని మభ్యపెట్టాలనుకుంటున్నారు; ఎవరికి టోపీ వెయ్యాలనుకుంటున్నారు? మీకు నిజంగా నిజానిజాలు పరిశీలించాలనే చిత్తశుద్ధి వుంటే, సి.బి.ఐ.కి రిఫర్ చెయ్యండి; సెంటర్‌లో జరిగిన కుంభకోణం కాబట్టి వారు దిగమింగడానికి ప్రయత్నిస్తారేమో అని అంటే అది వేరే విషయం, దానిపై నేను మాట్లాడదలచుకోలేదు. మీ కంట్రోలులో వుండే డిపార్టుమెంటు ద్వారా విచారింప జేస్తామంటే ఆ విచారణ ఎట్లా వుంటుందో చెప్పండి. ఇదివరకు ప్రాథమిక విచారణ జరిపి, ఏమీ లేదన్న డిపార్టుమెంటుకు తిరిగి పూర్తి విచారణకు పంపిస్తామనడం మంచిది కాదు. దీనివల్ల, పరిశుద్ధమైన పరిపాలన యిస్తామన్న మీ మాటకు ఎంత విలువ వుంటుందో ఆలోచించండి, చిన్న మంత్రివర్గంతో ప్రారంభిస్తామని చెప్పిన మాట ఎంత నిజంచేశారో, యీ పరిశుద్ధమైన పరిపాలన చేస్తామన్న మాటకూడా అంతే నిజమని రుజువు చేస్తే లోకం ఏమనుకుంటుందో ఆలోచించండి. అందుచేత, దీనిపై జ్యుడిషియల్ ఎంక్వయిరీ చేయించడంగాని హౌస్‌కమిటీని వేసి విచారింప చెయ్యడంగాని చెయ్యండి. ఎ.సి.బికి అప్పగించడం వలన ప్రయోజనం లేదు. మీ చిత్తశుద్ధిని రుజువుచేసుకోదలచుకుంటే తప్పకుండా పబ్లిక్ ఎంక్వయిరీకి అంగీకరించమని కోరుతున్నాను.

శ్రీ పి. సుందరయ్య : అధ్యక్షా, ఈ సమస్యను పరిష్కరించడానికి ఎసిబి కిగాని, సిబిఐ కి గాని రిఫర్ చెయ్యడంవలన ప్రయోజనం లేదు. మాకు తెలిసిన ఇన్‌ఫర్‌మేషన్-యీ కుంభకోణం జరిగింది ఢిల్లీలో, దీని వెనక ఎవరు వున్నారు, రాజకీయంగా, అన్నది నేనిక్కడ చెప్పదలచుకోలేదు. నాకు తెలిసిన ఇన్‌ఫర్‌మేషన్ అక్కడనుంచి సరాసరి-అక్కడి సిమెంటు కంట్రోలింగ్ అధికారి-ఆయన ఒక పెద్ద ఉద్యోగస్థుడే కావచ్చు.అతడు సరాసరి, మద్రాసులో రిజినల్ కంట్రోల్ ఆఫీసర్, యిదివరకు వున్న ఆర్డర్సునన్నింటినీ ప్రక్కకు త్రోసివేసి, పదివేల టన్నులు, మీ రాష్ట్రి కోటాగాక అదనంగా, యిస్తున్నాను, దీనిని భవన నిర్మాణదారులకు-మీకు కావలసినవారికి-నువ్వు డిస్ట్రిబ్యూట్ చెయ్యి అని స్పష్టంగా ఆర్డర్సు పంపించాడు. ఆ ఆర్డర్సును పురస్కరించుకునే, ఆ రిజినల్ కంట్రోలర్ ఆఫీసర్, యిక్కడకువచ్చి, యిక్కడ నాగేశ్వరరావుగాని, యింకొకరుగాని-అదృష్టవశాత్తూ అప్పుడు మంత్రిగారు యీ రాష్ట్రంలోగాని, యీ దేశంలోగాని లేరు; ఆయన ఇక్కడకు వచ్చినప్పుడు-వీళ్లే స్వయంగా యిదంతా చేశారా, లేక ఢిల్లీలో వీళ్లకంటే పెద్ద ఆఫీసర్సు, పలుకు బడి గలిగిన రాజకీయ నాయకులు చెబితే చేశారా? అనే విషయం ప్రధానంగా ఆలోచించవలసి వుంది. ఆ పనికిమాలిన వివరాలేవో చదివారు. అదికాదు, ఆ శంకర్ లాల్; యింకా కొన్ని పేర్లు వున్నాయి; యీ అఫీసర్ కాగితాలు తీసికెళ్లి 700 టన్నులు సిమెంటు తీసుకున్నట్లు ఫోటోస్టాట్ కాపీస్ పత్రికలలో వచ్చాయి. అదివరకు వున్న ఆర్డర్సును అన్నింటిని త్రోసివేసి, ఢిల్లీలోవున్న ఆయన ఎంత పెద్ద ఉద్యోగస్థుడయినప్పటికీ-ఆయన వెనక ఎంత పెద్ద రాజకీయ పలుకుబడిగలవారు వున్నారో నాకు తెలియదుగాని, వారు ఇక్కడ వున్న ఆఫీసర్సుమీద పెత్తనం చెయ్యడానికి-రిజినల్ సిమెంటు కంట్రోలర్ 14వ తేదీన ఇక్కడకు రావడం; 15వ తేదీన లిస్టులు తయారుచెయ్యడం, 16న డిస్ట్రిబ్యూట్ చెయ్యడం-పనిమీద విదేశాలకు వెళ్ళిన మంత్రిగారు అప్పటికి రావడం, వారికి ఫైలు వెళ్ళడం-సాధారణంగా మంత్రి వద్దకు ఫైలు వస్తుంది; ఐతే, సామాన్యంగా ఏ మంత్రి అయినప్పటికి, ఏ రాజకీయ నాయకుడైనప్పటికి ప్రతి కాగితం; ప్రతిక్షణం వివరంగా చూడడమనేది అసంభవం. ఎవరైనప్పటికి తనవద్ద ఉండే ఆఫీసర్లపైన కార్యదర్శులపైన కొంతవరకైనా విశ్వాసం పెట్టుకోవాలి. మంత్రిగారు సీన్ అని వ్రాసినట్లు పత్రికలలో వచ్చింది. అంటే ఆయన క్రింద పనిచేసే నాగేశ్వరరావుకాని గిరి కాని మంత్రిగారికి ద్రోహం చేయడానికి తయారైనారని అనుకోవాలి. వారిపై నమ్మకంపైన సంతకము చేసారని అనుకోవాలి. లేదా, వారు స్వయంగా మంత్రిగారికి చెప్పినప్పటికి, మంత్రిగారే బాధ్యత తీసుకుని సంతకం చేసారంటే ఇందులో మంత్రిగారుకూడా భాగస్వామి అని ప్రజలు అనుకోవలసిఉంటుంది. పత్రికలలో వచ్చింది. ఫోటోస్టాట్ కాపీలు వచ్చాయి. మంత్రి గారి స్టేటుమెంటు చదివితే ఆశ్చర్యంవేసింది. ఏ ఉద్యోగులపై ఇక్కడ ఛాలెంజి

చేస్తున్నామో ఆ ఉద్యోగులు ఇచ్చిన విషయాన్నే ఇక్కడ శాసనసభలో చదవడం
అంటే మంత్రిగా తన కర్తవ్యం నెరవేర్చడం కాదు. ఉద్యోగులతోబాటు తానుకూడా
గోతిలో దిగడలచుకుంటే, తప్పు వస్తుంటే తానుకూడా బాధ్యుణ్ణి అనుకుంటే, అది
వారి దురదృష్టం. రాజకీయ నాయకుల దురదృష్టం, ఏ పార్టీలో ఉన్నప్పటికి. కర
12-30 p.m. ప్షను ఎక్కడఉందో దానిని ఎదుర్కోకుండా దానిని దాచిపెట్టి, మసిపూసి మారేడు
కాయచేసి, ప్రజలను మభ్యపెట్టాలనే ప్రయత్నంచేయడం నిరుపయోగం. మంత్రి
గారితో ఏ తప్పు లేకపోతే, అన్ని సంగతులు చెప్పకుండా ఉద్యోగులు తన సంతకం
తీసుకుంటే, ఫైలులో ఉన్నది ఉన్నట్లు చదివి, ఇందులో నాకు భాగంలేదు. ఇక్కడ
కాని ఢిల్లీలోకాని ఉద్యోగులే చేసారు అని ఉన్నదిఉన్నట్లు చెప్పగలిగే స్థితిలో ఉంటే
చెప్పండి, అంతేకాని ఉద్యోగులు వ్రాసారు, నాకు తెలియదు అని చెబితే నమ్మడం
కష్టం. బాధ్యతమీదా; ఉద్యోగులదా? రాష్ట్ర ప్రభుత్వానిదా, కేంద్ర ప్రభుత్వానిదా?
సభకు ప్రజలకు చెబితే బాగుంటుంది. మంత్రి పదవులు ఈరోజు ఉండవచ్చు;
రేపు పోవచ్చు. నీతి నిజాయితీలు కొంతమందిలో ఉండవచ్చు. కొంతమందిలో
ఉండకపోవచ్చు. ఆత్మగౌరవం అనేది ఉన్నప్పుడు వెధవ మంత్రిపదవికోసం కాదు.
మీతో పెద్దనాయకులు ఉండవచ్చు. నెహూృగారి పార్టీ, స్వతంత్రంకోసం పోరాడిన
పార్టీకిచెందినవారు. అటువంటి పరిస్థితులలో ఉన్న విషయం చెప్పదలచుకుంటే
చెప్పండి. లేదా, మీ పార్టీ నిర్ణయం ప్రకారం ఉన్న వాస్తవం చెప్పదలచుకోలేదా,
జరిగిన అన్యాయానికి నేను తలఒగ్గివచ్చే నష్టం అనుభవిస్తాను అని చెబితే అర్థంఉంది
కాని విషయం దాచిపెట్టి ఏదో స్టేటుమెంటు చదివితే కాదు. ఇంక్వైరీ ఆర్డరు చేసారా,
లేదా అనేది అట్లా ఉంచండి. ఏసిబి, సిఐబి అంటే కాదు. ఈ మంత్రివర్గమైనా
పొలిటికల్‌గా నీతి నిజాయితీగా నిలవడానికి కొంతవరకైనా చేస్తారా, లేదా? ఏ
మంత్రి ఐనప్పటికి, ఆత్మగౌరవమైనా కాపాడుకుంటారా, లేదా? ఉన్న వాస్తవాలు
చెప్పండి. అన్ని ఫైల్సు ప్రతిపక్షం వారికి చూపించడానికి ఇష్టం లేకపోవచ్చు.
స్పీకరుకైనా ఇవ్వండి. మీరూ మేమూ చూసిఉన్న విషయాలు ప్రజలకు చెప్పాలి.
ఇంక్వైరీలు కాదు. మంత్రిపదవిపోతే పోయింది, పీడ వదిలింది అనుకోవచ్చు. మీ
బ్రతుకు మీరూ బ్రతుకగలరు; మా బ్రతుకు మేమూ బ్రతుకగలమని చెబుతున్నాను.
రాజకీయంగా నిలబడాలని కోరుతున్నాను.

శ్రీ ఎస్. జయపాల్ రెడ్డి :- సుందరయ్యగారిది పొరపాటు, మంత్రిపదవి ఎట్లా వదలుతారు, సర్.

శ్రీ పి. సుందరయ్య : ఇటువంటి బురద నెత్తిమీద వేసుకోవడంకంటె మంత్రి పదవిని కాళ్ళతో తన్ని మంత్రిపదవి నాకు అక్కరలేదని చెప్పగలిగిన ధైర్యం ఉండాలి.

శ్రీ సిహెచ్. శా మలరావు : సుందరయ్యగారివంటి సీనియర్ పార్లమెంటే రీయను వెధవ మంత్రిపదవి అ టే మంత్రిపదవికేమి గౌరవం, శాసనసభకేమి గౌరవ ?

శ్రీ ఎం. వెంకయ్యనాయుడు : వారన్నది మంత్రులగురించి కాదు, పదవి గురించి.

శ్రీ కె. బాపిరాజు : వారు మంత్రిపదవిని వెధపది అనలేదు. వెధవ మంత్రి యొక్క పదవిగురించి చెప్పారు. దానిని అపార్థం చేసుకోవద్దు;

శ్రీ పి. సుందరయ్య : నేను ఎవరిని, ఏ శాసనసభ్యుణ్ణి మంత్రి వెధవ అన లేదు.

శ్రీ పి. జనార్దనరెడ్డి (కమలాపూర్) : అధ్యక్షా, ఈ సిమెంటు కుంభకోణంలో రెండు మూడు అంశాలు చూడాలి. సంవత్సరంనుండి సిమెంటు శాంక్షనుగురించి మనం చూడవలసిఉంది. ఆ పత్రాలన్నింటిపైన మంత్రుల రికమెండేషను ఉందా ? అసలు శాంక్షనుచేసే అధికారం ఎవరికి ఉంది ? ఈ పదివేల టన్నుల విషయమే కాకుండా ఇంతకుముందుకూడా అనేకం జరిగాయి. ఇంక్వైరీ ఎట్లాగు జరిపిస్తాం అంటున్నారు కనుక సంవత్సరంనుండి జరిగిన గూడుపుఠాణీలన్నింటిపైన ఇంక్వైరీ జరిపించండి. మొత్తం అంతా ఈ ఇంక్వైరీలో భాగంగా తీసుకోండి. శాంక్షను విషయంలో మంత్రి గారికి అధికారాలు ఉన్నాయా, అధికారులకు ఉన్నాయా అనేది. మరొకటి-సోర్స్ ఆఫ్ కరప్షన్ ఢిల్లీను చి వస్తున్నదని సుందరయ్యగారు చెప్పారు. ఫౌంటెన్‌హెడ్ అక్కడ ఉంది అందులో మీకేమైనా భాగం ఉందా? అంతా సెంటరు చేయవలసిన విషయమని నేను విన్నది. మంత్రిగారికి తెలిస్తే చెబితే బాగుంటుంది. సెంటరులోని మంత్రులు చెబితే ఢిల్లీలోని కంట్రోలరు మన కమిషనరు ఢిల్లీకి వెళ్ళినప్పుడు-శంకర్ లాల్‌గారుకూడా ఢిల్లీకిపోయి, ఆయన హిందీవాడు కనుక-ఈ కుంభకోణం అంతా అక్కడ జరిగి క్రిందకు జారిందని తెలిసిన ఆఫీసర్లు పెద్దలు చెబుతున్నారు. 14వ తారీఖుకు కమిషనరు రావడ , అంతా రెండు రోజుల్లో జరగడం అయిపోయింది. అప్పుడు మంత్రిగారు విదేశాల్లోఉండి 18వ తారీఖుకు వచ్చారు. ఫైలు వచ్చింది, ఆయన సంతకం పెట్టారు. దీనికి రెస్పాన్సిబిలిటి ఎవరిది? మంత్రిగారి బాధ్యత కాకపోతే అధికారులు బాధ్యులు కావాలి ఢిల్లీలో పెద్దలు బాధ్యులు కావాలి. ఎన్నికలు వచ్చేటప్పుడు ఇటువంటి కలెక్షన్లు జరుగుతూంటాయి. వీరెందుకు భాగస్వాములు కావాలి ? ఈ మంత్రిగారికి ఇందులో భాగస్వాములు కాకపోతే, వారికి ఆత్మాభిమానం ఉంటే, ఎవరు బాధ్యులనేది వారే చూపించాలి. ఫలానా నాగేశ్వరరావు రెస్పాన్సిబిల్, సెంటరులో అధికారులు రెస్పాన్సిబుల్ అని చెప్పాలి. ఎసిబి వల్ల కాదు.

రాసి సిమెంటు ఒక్కటే 10వేల టన్నులు రావడము ఎమిటి? సెంట్రల్ గవర్నమెంటు ఆర్డరు ప్రకారము ఉత్పత్తిఅయిన సిమెంటు అంతా డిస్ట్రిబ్యూట్ కావాలి. అట్లా కాకుండా ఎట్లా ఫైల్ అప్ అయినది? ఇది మంచి సిమెంటుకాదు. దీనిని ఇరిగేషన్ వర్క్సుకిఅలాట్ చేయవలసివుంటుంది. పూర్తిగా ఎట్లా యిచ్చారు? ఇది అనుకొన్న స్టాండర్డ్సుకి విరుద్ధము కాదా? మిగిలిన సిమెంటు వేరే అలాట్ కావలసిన భాగానికి సంబంధించి ఎంక్వయిరీ కావాలి. డిపార్టుమెంటులో మిగల్చడము ఎందుకు? ఇండివిడ్యువల్‌కి యివ్వడము ఎందుకు కరప్షన్ ఎందుకు? ఈ నాలుగు
12-40 p. m. విషయాలమీద ఎంక్వయిరీ కావాలి. ఈనాడు మంత్రిగారు సరియైన సమాధానము చెప్పాలి. లేకపోతే మళ్ళీ సమావేశమైననాడు ఇదే విషయాన్ని చర్చించవలసి వుంటుంది.

శ్రీ సిహెచ్. రాజేశ్వరరావు (సిరిసిల్లా): సిమెంటు శాంక్షన్ చేస్తున్నవి 70 లెటర్స్ ఒక్క శంకర్‌లాల్‌కే యిచ్చారు. ఇందులో 7000 టన్నుల సిమెంటు ఇన్‌వాల్వ్ అయినట్లు అంటున్నారు. ఈ ఫైల్ ఈ మంత్రిగారికి కనెక్షన్ చూపించడానికి చెబుతున్నాను. ఫైలు మాదగ్గరకు రాదు అని చెప్పారు. ఫైలు వచ్చింది, ఫొటోస్టాట్ కాపీలు పత్రికలలో వచ్చాయి. సీన్ అండ్ సైన్డ్ అన్నారు. అదే డిపార్టుమెంటులో జాయింట్ సెక్రటరీ అడిషనల్ ఛార్జితో వున్న డిప్యూటీ సెక్రటరీ శ్రీ కేశవరావుగారు ఈ ఫైలు చూసి ఇందులో జరుగుతున్న పంపిణీ విధానము జి.ఓ కు విరుద్ధము అని ఎండార్స్ చేశారా లేదా? చేశారని మా ఇన్ఫర్మేషన్. ఆయన ఫైలుచూసి ఇందులో అక్రమము కొనసాగుతోంది, దీనిని కొనసాగనివ్వకూడదు. ఇది జి.ఓకు విరుద్ధము అని చెప్పిన తరువాత మంత్రిగారు ఫైలుచూసినప్పుడు దీనిని బ్రేక్ చేయడానికి అవకాశములేదా? దాని ఫ్యాక్ట్స్ చూడాలి. ఇలాంటి పరిస్థితులలో రాజీనామా చేయమని మేము చెప్పడము, గాని, ముఖ్యమంత్రిగారు తొలగించడము అనేది కాదు. ఈ వాతావరణము యిట్లా వున్నప్పుడు షేడీ డీల్ జరిగిందని ఎ.సి.బి ఎంక్వయిరీ జరిగినపుడు, అపోజిషన్ లీడర్ మహేంద్రగారికి బెదిరింపు ఉత్తరాలు వ్రాసిన సందర్భము వున్నప్పుడు మహేంద్రగారిని చంపితే 10వేలు యిస్తామని అన్న విషయాలు వున్నపుడు, ఈ దొంగపద్ధతి సాగుతున్నపుడు, ఇదంతా ప్రభుత్వ సహాయముతో చేస్తున్నపుడు, ఈ అనుమానాస్పద పరిస్థితులలో మంత్రిగా వున్న వారిని తొలగించవలసిన బాధ్యత ముఖ్యమంత్రికి లేదా? తప్పుకోవలసిన నైతిక బాధ్యత సంబంధిత మంత్రిగారికి లేదా? హైకోర్టు స్ట్రిక్చర్స్ పాస్ చేసి దని సంజీవరెడ్డిగారు రాజీనామా చేయలేదా? రైల్వే ప్రమాదము జరిగినపుడు నైతిక దృక్పథముతో లాల్‌బహదూర్‌శాస్త్రిగారు రాజీనామా పెట్టలేదా? ప్రైమా ఫేసీగా షేడీ డీల్ వుందని చెప్పినపుడు క్లీన్ అడ్మినిస్ట్రేషన్ కొరకు ముందు రాజీనామా

పెట్టండి. 4 రోజులలో 30 లక్షల లంచాలకు సంబంధించి కుంభకోణము జరిగింది అని ప్రపంచమంతా వింటున్నది. నమ్ముతున్నది. వాతావరణము ఇట్లా వున్నపుడు మంత్రిగారు వారి గౌరవాన్ని, మా గౌరవాన్ని కాపాడడానికి ముందు రాజీనామా చేయాలి. ఈ మంత్రిగారిని తొలగించడము మన గౌరవాన్ని కాపాడడానికి ముందు రాజీనామా చేయాలి. ఈమంత్రిగారిని తొలగించడము మనగౌరవాన్ని కాపాడు కొన డానికి అవసరమని మనవి చేస్తున్నాను. ప్రజాస్వామ్య విలువలను కాపాడడానికి పరీక్షా సమయము వచ్చింది. కాబట్టి వెంటనే మంత్రిగారు రాజీనామా చేయాలని మనవిచేస్తున్నాను.

శ్రీ జె. చంద్రమౌళి : డైరెక్టర్ ఆఫ్ ఇండస్ట్రీస్ ఇందుకోసము నామినేట్ చేసిన అధికారుల సమావేశమును ఏర్పాటు చేయవలసివుంటుంది. కాని నిబంధనలకు విరుద్ధముగా సిమెంటును కేటాయించడము జరిగింది. ఇది అక్రమము, అన్యాయం, అవినీతితో జరిగిన వ్యవహారము. 10,280 టన్నుల సిమెంటుకు సంబంధించిన వ్యవహారము. దీనిలో 7000 టన్నులు ఒక్క శంకర్‌లాల్‌కే యివ్వడము అనేది అన్యాయము. 7000 టన్నుల సిమెంటుకు సంబంధించి కుంభకోణములో ఇన్‌వాల్వ్ అయిన శంకర్‌లాల్‌ని ముందు అరెస్ట్‌చేస్తారా? లేదా? ఈ సిమెంటు కేటాయింపు కాంగ్రెస్ ఐ పార్టీ ప్రభుత్వాలకు కామధేనువులా వుంది. దీనిని ఈ ప్రభుత్వాలు బాగా ఉపయోగించుకొంటున్నాయి. సెంట్రల్ గవర్నమెంటు ఆదేశము ప్రకారము మిగతా స్టేటుగవర్నమెంట్సుతోపాటు మన స్టేటు గవర్నమెంటుకూడా పనిచేస్తున్నది. 3,4 రోజుల వ్యవధిలో యిది జరిగినపుడు దీనికి సంబంధించి పూర్తి విచారణకు అంగీకరించాలి. నేను చూశాను అని చెప్పడము, దీనికి అంతకూ నేను వ్యతిరేకముగా వున్నానని చెప్పడము హాస్యాస్పదము. దీనిలో కుంభకోణము జరగలేదని చెప్ప డానికిగాను, దీనికి సంబంధించినమంత్రి రాజీనామా యివ్వవలసి వుంటుంది. చేయక పోతే రాజీనామా తీసుకొని ఎంక్వయిరీ చేసి వారికి ఈ వ్యవహారముతో సంబంధము లేదని తెలినతరువాత వారిని మరల తీసుకొనడం న్యాయము.

శ్రీ కె. వెంకటేశ్వరరావు : పాయింట్ ఆఫ్ ఆర్డర్ సర్. ఈ సమస్యమీద చర్చ జరుగుతున్నపుడు మూకుమ్మడిగా ప్రతిపక్షమువారే దాడి చేసి సభాకార్య క్రమాలను నిర్వహింపచేస్తూండే మాకు యిబ్బంది అవుతుంది.

మిస్టర్ స్పీకర్ : ఇటువైపువారు అడిగితే అవకాశము యివ్వడానికి ఏమీ అభ్యంతరము లేదు.

శ్రీ పూల సుబ్బయ్య (మార్కాపూర్) : ఎ. సి. బి. ఎంక్వయిరీ ప్రైమా ఫేసీ కేసు వుందని ఎస్టాబ్లిష్ అయినది. దానికి మంత్రిగారు తనకు తెలియదు అన్నారు.

వారికి తెలియక్కర్లేదు. తెలియకుండా జరిగింది అంటే న్యాయము జరిగిందనే భావించవలసివుంటుంది. కమీషనర్ ఆఫ్ ఇండస్ట్రీస్ రీజినల్ సిమెంటు కంట్రోలర్‌కి వ్రాసిన లెటరు ఫోటోస్టాట్ కాపీ నావగ్గర వుంది.

"From the Commissioner of Industries to the Regional Cement Controller.

Ref: personal discussions with your goodself on 14-12-1981."

దానిలో మంత్రి బాగారెడ్డిగారు సీన్ **(Seen)** అని సంతకము చేశారు. తమకు పంపిస్తున్నాను. దీనిలో వున్న మోసము ఏమిటి? మన స్టేటుకు ఎలాట్ అయిన కోటా కంటె ఎక్కువ కోటా ఎట్లా వచ్చినది? అదనముగా వచ్చిన కోటాను ఎందుకు జిల్లా సెంటర్లకు పంపలేదు? ఇది ఎక్కడి ప్రొసీజరు? సెక్రటేరియట్ నుంచి మంత్రిగారికి పోవాలి. కమీషనర్ ఆఫ్ ఇండస్ట్రీస్‌నుంచి, ఆ తరువాత కంట్రోలర్ దగ్గరనుంచి వీరికి పోవడమనేది వయొలేషన్ ఆఫ్ ప్రొసీజర్. ఇక్కడ ప్రొసీజర్ వయొలేట్ కాబడిందనే ప్రధానము. 141 మందికి ఇచ్చారు. ఇందులో ప్రత్యేకంగా 46 మందికి 100, 50, 80 టన్నుల చొప్పున లెస్‌ప్రెయారిటి లిస్ట్‌లో వున్నవారికి ఇచ్చారు. ఇది ఎట్లా ఇచ్చారు? ఆ ఫోటోస్టేట్ కాపీకూడా తమకు అందచేస్తున్నాను. మరో విషయం ఇండస్ట్రీస్ డిపార్టుమెంటుకు, రీజినల్ సిమెంట్ కంట్రోలర్? మద్రాసు వారికి వున్న సంబంధం ఏమిటో కూడా తెలియచేయాలని కోరుతున్నాను. దీనిలోవున్న కుంభకోణం అంతా బయట పడాలంటే హౌస్ కమిటి వేసి విచారణ జరిపించాలని, అందుకు సిద్ధంగావున్నామని మంత్రిగారు తెలియచెయ్యాలని కోరుతున్నాను.

శ్రీ సి.హెచ్. విఠల్‌రెడ్డి (నర్సాపూర్): అధ్యక్షా, సిమెంట్ ఎలాట్‌మెంటు వ్యవహారమంతా కేంద్ర ప్రభుత్వానికి సంబంధించినది తప్ప అందులో రాష్ట్ర ప్రభుత్వ ప్రమేయం ఏమీలేదు. ఈ సిమెంటు కుంభకోణం మహారాష్ట్ర, కర్నాటక, మన రాష్ట్రాలలో మాత్రమే ఇంతవరకూ బయటపడింది. ఇతర రాష్ట్రాలలో ఇంకా బయటకురాలేదు. రీజినల్ కంట్రోలర్, మద్రాసు వారు మనరాష్ట్రానికి అదనంగా 10వేల టన్నులు కోటా కేటాయించడం జరిగింది. బెంగాల్‌కు గాని, కేరళకుకాని, తమిళనాడుకు కాని కేటాయించలేదు. ఒక్క మన రాష్ట్రానికే కేటాయించటానికి కారణం ఎన్నికలు వస్తున్నాయి కనుక ఏదోవిధంగా డబ్బు సంపాదించాలనే ఉద్దేశ్యంతో అదనంగా కోటా ఇచ్చారు. అది బాగారెడ్డిగారి తప్పు కాదు. కేంద్ర ప్రభుత్వం ఎన్నికలకు, ఇతర వ్యవహారాల ఖర్చులకు డబ్బు రాబట్టడానికి మనకు ఇచ్చిన కోటా, బాగారెడ్డిగారు మా జిల్లాకు చెందినవారు. మా జిల్లాలో తీవ్రమైన ఆందోళన బయలుదేరింది. దీనిలో ప్రభుత్వోద్యోగుల పాత్ర ఏమిటి? మంత్రిగారి

పాత్ర ఏమిటి అనేది తెలియాలి. తమ నిజాయితీ నిరూపించుకోటానికి బాగారెడ్డిగారు ఉన్నతమైన న్యాయవిచారణకు సిద్ధంకావాలి. మహేంద్రగారిని చంపుతామని వచ్చిన ఉత్తరంపై కూడా సంపూర్ణమైన విచారణ జరగాలి. దురదృష్టవశాత్తూ కాంగ్రెసు లోనే రెండు గ్రూపులు వున్నాయి. ఏ గ్రూపువారు వ్రాశారేమో తెలుసుకోవాలి. నేను ముఖ్యమంత్రిగారిని కోరేది ఏమంటే ఇది అతి ప్రధానమైన విషయం కనుక ఉన్నతమైన న్యాయవిచారణ జరిపించాలని లేదా హౌస్ కమిటిని వేసి అయినా విచారణ జరిపించాలని కోరుతున్నాను. 12-50 a.m.

శ్రీ ఎం. బాగారెడ్డి: అధ్యక్షా, గౌరవసభ్యులు రెయిజ్ చేసిన పాయింట్స్‌వరకూ మాత్రమే సమాధానం చెప్పదలచుకున్నాను. దురదృష్టకరమైన విషయమేమిటంటే మేము క్లారిపై చేయడంలో విఫలమయ్యాయి. కొంతమంది ఇంటరెస్టెడ్ పార్టీస్ రాంగ్ ఇన్ఫర్మేషన్ ఇచ్చారు. అలాంగ్ ప్రిజమ్షన్‌మీద ఇది నడుస్తున్నది. ఇక్కడ ప్రఖ్యాత కవి ఒక మాట చెప్పారు. తెలుగులో చెప్పాలంటే ఒక భవన నిర్మాణ సమయంలో ఫౌండేషన్ స్టోన్ వంకరగావేస్తే దానిమీద కట్టే భవనంకూడా వంకరగా వుంటుందని అని. రాంగ్ ప్రిజమ్షన్, రాంగ్ ఇన్ఫర్మేషన్ మీద కొన్ని విషయాలు కరెక్ట్ కాదనుకుంటే ఇంతకోపంగా సభ్యులు మాట్లాడి వుండేవారు కాదేమోనను కుంటున్నాను. నేను నాల్గవ తేది యూంప్ వెళ్ళాను. 17వ తేది వచ్చాను. 15వ తేదినాడు రీజినల్ కంట్రోలర్‌కు వ్రాయబడిన ఉత్తరం. వారు ఎప్రూవ్ చేసి 16న పంపించారు. దానిని పైనలైజ్ చేయటానికి దానిని చేంజ్ చేసే అధికారం నాకు లేదు. సిమెంటును డిస్ట్రిబ్యూట్ చేసేది కమీషనర్ ఆఫ్ ఇండస్ట్రీస్, కేంద్ర ప్రభుత్వ సిమెంటు కంట్రోల్ యాక్టు ప్రకారం ఆయనే ఆథారిటి. గవర్నమెంటుకు, నాకు ఇన్ఫర్మేషన్ కొరకు మాత్రమే వస్తుంది. **The papers come to me for information but not for sanction.**

అది ఇన్ఫర్మేషన్ కొరకు నావద్దకు వచ్చింది. 18వ తేది ఇది జరిగిందని మనవిచేస్తున్నాను. ఎట్లా జరిగిందనే విషయంలో గౌరవ సభ్యుల దృష్టికి డిస్ట్రిబూషన్ సిస్టం తీసుకురావాలనుకుంటున్నాను. తమకు తెలుసు కాని నా బాధ్యతగా ఇంకోసారి తెలపాలని మనవిచేస్తున్నాను. గవర్నమెంటు ఆఫ్ ఇండియా మనకు ఇస్తున్న కోటా 8 లక్షల 18వేల టన్నులు. నేను రెండు మూడుసార్లు కేంద్ర మంత్రిని కలిసి మన రాష్ట్రఅవసరాలకు కనీసం 8.5 లక్షల టన్నులు అయినా కావాలి. మనకు తక్కువ ఇస్తున్నారు. కొంత ఎక్కువ చేయ్యాలి అని పర్సనల్‌గా కోరడం, లెటర్స్ వ్రాయడం, టెలిగ్రామ్స్ ఇవ్వడం కూడా చేశాను. గత సారి క్వార్టర్‌కు 58వేల టన్నులు అదనంగా మనకు ఇవ్వడంజరిగింది. బేసిక్‌గా 8 లక్షల 18 వేల టన్నులు దొరుకుతున్నది. దానిలో సగం ఇరిగేషన్ అండ్ పవర్‌కు ఇవ్వడం జరుగుతుంది. మొత్తంలో పది పర్సెంటు స్మాల్ స్కేల్

ఇండస్ట్రీస్కు ఇవ్వటానికి వారు నిర్ణయించారు. శోభనాద్రీశ్వరరావు గారికి ఎవరో రాంగ్ ఇన్ఫర్మేషన్ ఇచ్చారు. ఇరిగేషన్ ఇచ్చిన సిమెంటును బిల్డర్స్‌కు షిఫ్ట్ చేశామన్నారు. అది సరికాదు. ఒక టన్ను కూడా అలా చేయలేదు ఇచ్చినా వారు అనర్ చేయరు. అది ఇల్లీగల్ అండ్ ఇర్రెగ్యులర్. కనుక అది జరగలేదు. జరగటానికి వీలులేదని మనవి చేస్తున్నాను. శోభనాద్రీశ్వరరావు గారికి కరెక్టు యిన్ఫర్మేషను వుంటే ఆ మాట అనేవారు కాదు. సిమెంటు జిల్లాలవారిగా డిస్ట్రిబ్యూట్ చేయడం జరుగుతుంది. లక్షా 25 వేల టన్నులు యివ్వడం జరిగింది. హయ్యెస్ట్ జనాభానుబట్టి ఆ ఏరియానుబట్టి డిస్ట్రిబ్యూషను కమీషనరు చేస్తాడు. జయపాల్ రెడ్డిగారు అన్నట్లు ఒక కమిటీవుంది. గవర్నమెంటు ఆర్డరు ప్రకారం స్టేటు లెవలు కమిటీ, డిస్ట్రిక్ట్ లెవలు కమిటీస్
1-00 p. m. వున్నవి. పెద్దలు సుందరయ్యగారు, లచ్చన్నగారు యింకా కొంతమంది మిత్రులు రాజేశ్వరరావుగార్లు లేవదీసిన పాయింట్సు చూస్తే, ముఖ్యమైనటువంటి విషయం, యీ పది వేల టన్నులు ఎక్కడి నుండి వచ్చినవి, ఎట్లా చేశారనేది. ఏ రాష్ట్ర ప్రభుత్వం అయినా ఎంత సిమెంటు ఎక్కువ వస్తే అంత మంచిది అని భావిస్తుంది. జయపాల్ రెడ్డిగారు రిటైరు అయిన ఆఫీసరు అని చెప్పారు. నేను యీ డిపార్టు మెంటును తీసుకున్నదగ్గర నుండి అడ్మినిస్ట్రేషను నాపద్ద లేదు. కాబట్టి ఆ యిన్ఫ ర్మేషను యిప్పుడు నాపద్దలేదు. లేదుకాబట్టి నేను ఏమీ చెప్పను, అడ్మినిస్ట్రేషను వున్న టే ఏ ఆఫీసరు ఎక్కడ వున్నారనేది తెలుస్తుంది. అడ్మినిస్ట్రేషను లేనందు వల్ల నేను చెప్పలేను, రెండవది డిస్ట్రిక్ట్ కమిటీస్ వున్నవి.

శ్రీ యం. వెంకయ్యనాయుడు : అడ్మినిస్ట్రేషను ఎవరు చేస్తున్నారు ?

శ్రీ యం. బాగారెడ్డి : స్మాల్ స్కేల్ మినిస్టరుగారు చూస్తున్నారు.

శ్రీ ఎస్. జయపాల్ రెడ్డి : నేను ఆఫీసరు బ్యాక్ గ్రౌండు చెప్పాను.

శ్రీ యం. బాగారెడ్డి : ఈ పది వేల టన్నులు ఎందుకు వచ్చాయంటే, నావద్ద వున్న ఇన్ఫర్మేషనునుబట్టి, రాశి సిమెంటువారు టెలెక్స్ మెసేజ్ ఢిల్లీ పంపించారు. మా దగ్గరవున్న సిమెంటు సైలోస్ నిండిపోయినవని. ప్రొడక్షను దెబ్బతింటుంది. నేషనల్ వేస్ట్ అవుతుంది. మా ఫ్యాక్టరీ ఆగిపోతుంది, ఇంతవరకు 20 వేల టన్నులు దెబ్బతింది, ఇంకా ఆలస్యంచేస్తే ఇంకో 20వేల టన్నులు ప్రొడక్షను దెబ్బ తింటుందని వారు ఢిల్లీకి తెలిపారు. అక్కడినుండి రీజినల్ కంట్రోలరుకు వారు ఇన్‌ఫార్మ్ చేయడం జరిగింది, తొందరగా డిస్పోజ్ చేయమని. డిస్పోజ్ చేయమని నాకున్న ఇన్ఫర్మేషనుబట్టి-ఏవరు డిపార్టుమెంటుకు ఎలాట్ చేశారు పదివేల టన్నులు.. రాశి సిమెంటు-ఫలానా సిమెంటు-అందులో 20 పర్సెంటు సిమెంటు వుంటుంది, మిగతాది మట్టి ఆది కలసి వుంటుంది పెద్ద కట్టడాలకు పనికిరాదు. రెండవది, రాశి సిమెంటు

వారు రేటు కంట్రాక్టుకు ఎంటర్ కాలేదు, వారు స్టార్టుచేసి ఆయిదారు నెలలు అవుతుంది. వారు ఎంటర్ కానందువల్ల ప్రభుత్వ డిపార్టుమెంటు ఆ సిమెంటును తీసుకోవడం అంటే ఇబ్బందితో కూడుకున్న పని అవుతుంది. గవర్నమెంటు డిపార్టుమెంటు గాకుండా వేరే వారికి ప్రైవేటువారికి నాన్ ఆర్.సి. వారికి ఎలాట్ చేయమని చెప్పడం జరిగింది 13 నాడు రీజినల్ కంట్రోలరు ఇక్కడికి రావడం జరిగింది. ఆయన వచ్చి మా ఇండస్ట్రీస్ అఫిషియల్స్‌తో మాట్లాడుతూ పదివేల టన్నులు కావాలంటే ఎక్కువ ఇస్తారు. మీరు ప్రపోజల్సు పంపించి పేర్లు ఇవ్వండి అని చెప్పడం జరిగింది. దానిమీద కమీషనరుగారు, డిప్యూటి డైరెక్టర్సు ఇండస్ట్రీస్, డిస్ట్రిక్స్‌వారిని ఏమన్నారంటే నెలాఖరువరకు లిఫ్ట్ చేయాలి లేకపోతే ల్యాప్స్ అయిపోతుందని. జయపాల్‌రెడ్డిగారు చెప్పినట్లు There is a procedure. ఆ ప్రొసీజరు ప్రకారం ఆ కమిటీలు ఎప్రూవ్ చేయవలసివుంది. కాని యిన్ ది ఇంటరెస్ట్ ఆఫ్ ది స్టేటు దానిని ఎవాయిడ్ చేసి డిస్ట్రిక్స్‌నుండి హైదరాబాదు సికింద్రాబాదులో, ఇంతకుముందు ఇచ్చిన క్వార్టరులో చాలా తక్కువ ఎవరికైతే ఇవ్వడం జరిగిందో నాన్ ఆర్.సి. కోటాలో వారిని అప్లికేషన్సు పంపుమని చెప్పడం జరిగింది.

శ్రీ ఎస్. జయపాల్‌రెడ్డి: 15 కంటే ముందా?

శ్రీ యం. బాగారెడ్డి: 13 నాడు రీజినల్ కంట్రోలరు ఇక్కడికి వచ్చారు 14 నాడు మాట్లాడినారు. మాట్లాడిన తరువాత యీ విధంగా వుందంటే డిప్యూటి డైరెక్టర్సునుండి ఏ లిస్టు అయితే వచ్చిందో-మంత్రి కోటాలో ఇచ్చిన విషయం కమీషనరు ఆఫ్ ఇండస్ట్రీస్‌కు పంపించడం జరిగింది-దానిమీద కమీషనరు, ఇండస్ట్రీస్ ఫిగర్సు వ్రాసి వీరికి ఇంత వీరికి ఇంత అని మదరాసుకు 15 నాడు పంపించడం జరిగింది. 16 నాడు ఎప్రూవ్ అయింది.

శ్రీ యం. వెంకయ్యనాయుడు: ఎవరికి ఎంత అనేది ఎవరు వ్రాశారు?

శ్రీ యం. బాగారెడ్డి: కమీషనరు ఆఫీసునుండి పోయింది. పోయిన తర్వాత అక్కడినుండి ఎప్రూవ్‌అయి వచ్చింది. ఆథరైజేషను 17 నాడు జరిగింది. మీకు అందరికి తెలిసిన విషయమే. ఏడువేల టన్నులు బిల్డర్సుకు, మూడువేల టన్నులు అదర్సుకు-స్మాల్‌స్కేల్ ఇండస్ట్రీస్‌కు-ఇచ్చారు సెక్స్ట్ కోటాలో జనవరిలో వచ్చిన దానిలో కలక్టర్సుకు ఇది పంపించడం జరిగింది ఇట్లా ఇచ్చామని. జనవరిలో ఇచ్చేప్పుడు ఎక్కువ ఇచ్చినవారికి తక్కువ ఇవ్వడం జరిగింది. ఎవరికి ఎంత ఇచ్చారనేది కమీషనరు ఆఫీసునుండి ఫిగర్సు పంపించడము జరిగింది. మనం యీ కోటా తీసుకోకపోతే ఇంకొక స్టేటుకు ఎలాట్ అయ్యేది. రెండవది, యీ కోటా ల్యాప్స్

అయ్యేది. కాబట్టి యీ విషయములో నాకు తెలిసిన విషయాలు నేను చెప్పాను ఒక విషయము మరిచిపోయినాను. నేను సంతకం చేసేప్పుడు నాకు అనుమానంవుంటే ఎందుకు చేస్తాను. చేయను. సిమెంటు విషయములో గౌరవ సభ్యులు కొన్ని విషయాలు చెప్పారు, దానికి సమాధానము చెప్పే బాధ్యత నామీద వుంటుంది. మిత్రులు రాజేశ్వరరావుగారు వారికి బహుశః సరైన ఇన్ఫర్మేషను రాలేదేమో-రెండున్నర లక్షల టన్నులు అన్నారు. అది పదివేల టన్నులు.

శ్రీ సిహెచ్. రాజేశ్వరరావు: రెండున్నర లక్షల బ్యాగ్స్.

శ్రీ యం. బాగారెడ్డి: ఓంకారుగారు 15-12-81 నాడు రాశి సిమెంటువారు వ్రాసిన లేఖ వారికి కావాలన్నారు. ఒక విషయము చెబుతాను. ఇందులో ఎవరిని ప్రొటెక్ట్‌చేయవలసిన అవసరం లేక సేఫ్‌గార్డ్ చేయవలసిన అవసరం నాకుగాని మా ఆఫీసర్లకుగాని ఏమీలేదు. ఒక లేఖకాదు, మొత్తం ఫైలు అధ్యక్షులవారివద్ద పెడుతాను, అపోజిషను లీడర్సును చూడమనండి, చూచిన తరువాత వారు ఏ నిర్ణయంచేస్తే నేను దానికి ఒప్పుకుంటాను. దానిలో ఒక లేఖ అని కాదు, ఆ లేఖ యీ లేఖ అని కాదు, మొత్తం ఫైలు అంతా పెడుతాను అని మనవి చేస్తున్నాను. జయపాల్ రెడ్డిగారు కంపల్సరీగా రిటైరు అయిన మనిషి అని అడ్మినిస్ట్రేషను గురించి చెప్పారు. జి.టి. ఆర్.టి. గురించి చెప్పారు. దానిని పాటిస్తే డిలే అవుతుంది. డిలే అయితే పదివేల టన్నులు ల్యాప్స్ అవుతుంది. నేను ఆలోచించాను, మీరుకూడా ఆలోచించండి. దానిలో తప్పువుంటే వివరిని ప్రొటెక్ట్‌చేయమని కోరడంలేదు. ప్రతి జిల్లాకు పంపించాలి. జిల్లా కమిటీలు చూడాలి, వారు రికమండుచేసి పంపించాలి. డిలేంబస అంటే అక్కడినుండివచ్చి మదరాసు వెళ్ళి ఆథరైజేషనువచ్చే అవకాశాలు తక్కువ వుండినవని మనవి చేస్తున్నాను.

1-10 p. m. శ్రీ వెంకయ్యనాయుడుగారు మాట్లాడుతూ నేను 3సార్లు రాజీనామా ఇస్తానని చెప్పడమే కాని ఇవ్వలేదని చెప్పారు. నేను ఎన్నిసార్లు ప్రమాణస్వీకారం చేసానో ఆ ప్రమాణస్వీకారాలకు వారు రాలేదేమో. రాజీనామా ఇచ్చినతరువాత మినిష్టరు అయింది వారికి తెలియక ఆమాట అన్నారేమో లేకపోతే ఆమాట అనరు.

శ్రీ గౌతులచ్చన్న: ఇది టాక్ట్‌ఫుల్ అండ్ టెక్నికల్ రిప్లయి.

**SRI K. BAPIRAJU ; One should be tactful otherwise you need not come here.**

శ్రీ ఎమ్. బాగారెడ్డి: నాకు ఇందులోఏమైనా సంబంధంఉంటే, ఇందులో నాకు ఏమైనా తెలిసి ఉంటే అనుకోవచ్చు. నేను దేశంలో లేనప్పుడు, యూరప్ దేశంలో ఉన్నప్పుడు ఇది జరిగింది. ఇందులో ప్రొసీరల్‌గా చూస్తే ఎక్కడ ఏమీ పొరపాటు

కనిపించడము లేదు. ఇందులో ఏమైనా కలెక్షన్ జరిగిందని అంటే ఎసిబి ఎంక్వయిరీ జరుగుతున్నది. ఇందులో ఎవరినీ రక్షించవలసిన అవసరంలేదని మనవిచేస్తున్నాను. దీనిని పెద్దగాచిత్రించి 7వేలటన్నుల సిమెంటు ఈ విధంగా పోయిందని అంటున్నారు. మన రాష్ట్రానికి ఎక్కువ సిమెంటు తెచ్చుకోవలసిన అవసరం ఎంతైనా ఉంది. దానిని న్యాయంగా పంపిణీ చేయవలసిన అవసరంకూడా ఉంది. దానిని దృష్టిలో ఉంచుకొని మనం జాగ్రత్తగా ఆలోచించవలసిన అవసరం ఉంది. నేను ఒక మాట చెప్పాను. దానిలో ఎటువంటి లాలూచీ కాని వేరు కాని లేదు. మీరంతా ఫైలుచూసిన తరువాత మీరు నన్ను రాజీనామా చేయమంటే చేస్తాను. శ్రీ సుందరయ్య గారు చెప్పినట్లు మంత్రి పదవిని పట్టుకొని ఎల్లప్పుడూ ఉంటామనుకుంటే పొరపాటు. నేను మంత్రికాకముందు 21 సంవత్సరాలు శాసనసభ్యుడిగా ఉన్నాను 21 సంవత్సరాలు మంత్రిపదవి రాలేదు. ఇప్పుడు వచ్చింది. ఎట్లాగైనా ఈ మంత్రిపదవి పట్టుకొని కూర్చోవాలని కాదు. అధ్యక్షా, మొత్తం ఫైలు, లిస్టు - ఏమికావాలన్నా మీకు ఇస్తాను. గౌరవ ప్రతిపక్ష నాయకులందరూ దానిని చూడవచ్చు. ఎంక్వయిరీ జరుగుతున్నది. జనరల్ ఎడ్మినిస్ట్రేషను డిపార్టుమెంటును చీఫ్ మినిష్టరు గారు చూస్తున్నారు. ఏమైనా ఇన్ఫర్మేషను కావాలంటే మీరు వారిని అడిగితెలుసుకోవచ్చు నేను ఇప్పుడు కూడా పూర్తి వివరాలు పెట్టానా లేదా అనే అనుమానం నాకు ఉంది. ఏమైనా ఇంకా వివరాలు కావాలంటే ఇస్తాను. అవసరమైనప్పుడు మిత్రులతో చర్చించడానికి, మాట్లాడడానికి ఉన్నానని మనవిచేస్తూ సెలవు తీసుకొంటున్నాను.

( ఇంటర్రప్షన్సు )

శ్రీ బి. వెంకట్రామ్ :

It is not proper. After speak if there should be any further clarification to be sought it will be right to ask. It is not proper to continue the discussion like this. The members have got a more valuable time and more important work to look after.

SRI S. JAIPAL REDDY : And more collections to make...

SRI B. VENKATRAM : Collections, you go ahead. We are not wanting.

SRI M. VENKAIAH NAIDU : You have finished your target.

SRI B. VENKATRAM : You know at your heart what it is. అధ్యక్షా, గౌరవసభ్యులంతా ఈ రాష్ట్రంలో సిమెంటు పంపకం అనేది సక్రమంగా జరగాలనే ఆకాంక్షతో చాలా వివరాలు చెప్పారు. ఇందులో ఏమైనా పొరపాటు ఉంటే ఈ పొరపాటు నివృత్తి జరగాలనే ఉద్దేశంతో, క్లీన్ అడ్మినిస్ట్రేషను ఎన్స్యూర్ కావాలనే సదుద్దేశంతో మేము ఉన్నాము. అప్పుడప్పుడు, అక్కడక్కడ

గౌరవసభ్యులు శ్రీ వెంకయ్యనాయుడు గారు, జైపాల్ రెడ్డిగారు మామూలుగా, అలవాటుగా మిస్టర్ అన్‌క్లీన్ అని అవాక్కుగా మాట్లాడినా, చమత్కరించినా నేను ఒక విషయం మనవిచేయదలచుకున్నాను. శ్రీ బాగారెడ్డిగారు వివరాలు చాలావరకు ఇచ్చారు. ఈ విషయం పత్రికలలో వచ్చిన తరువాత మీరు ఏమి చెబుతారో అది ప్రజలకు తెలియజేయడం అవసరం, మీరు ఒక ప్రెస్ కాన్ఫరెన్సు పెట్టి మీ వైఖరి ఏమిటో, అసలు జరిగిన విషయం ఏమిటో క్లారిఫై చేయండని బాగారెడ్డిగారితో చెప్పాను. ఆయన చెప్పేప్పుడు అంతా సక్రమంగా చెప్పిన వివరాలలో ఇంకా కొన్ని వివరాలు పత్రికలకు చెప్పిఉంటే ఈ అపోహలొలగిపోయేదేమోనని ఆశించాను. 3వ తేదీనో 4వతేదీనో ఆయన ఇతరదేశాలకు వెళ్ళారని తిరిగి 17వ తేదీన వచ్చారని 18న ఆయన చూడవలసిన అవసరం లేకపోయినా ఆ నాగేశ్వరరావు అనే డెవలప్‌మెంటు ఆఫీసరు ఆ పేపరో ఫైలో-ఆ రెండూ కలిసో, కలియకనో తీసుకొని వెళ్ళి సీన్ అని సంతకం పెట్టించుకొన్నాడనే విషయం ఉంది. సీన్ అని ఆయన సంతకం పెట్టించుకున్నాడు కనుక ఆయనకు సంబంధంఉందా లేదా అనే విషయానికి ఎంతవరకు లింకు ఉంది? శ్రీ జైపాల్ రెడ్డిగారు మాట్లాడుతూ శంకర్‌లాల్‌కు ఇచ్చిన ఎలాట్‌మెంటు విషయము చాలాసార్లు చెప్పారు. శంకర్‌లాల్‌కు, ఇంకా కొంతమందికి రాంగ్‌గా ఎలాట్‌మెంటు చేస్తే దానిలో బాగారెడ్డిగారికి సంబంధం ఉందా లేదా, ఈ రాంగ్ ఎలాట్‌మెంటుకు ఎవరు కారకులు అనేది క్లించింగు ప్రూఫ్ బియాండు డౌట్ కావలసిన అవసరము ఎంతైనా ఉంది. ఈవేళ నేను ఫైలు చూసాను. తరువాత ఇది క్లోజ్ చేసారా లేదా అనే మీమాంసలోకి నేను దిగదలచుకోలేదు. ఆ ఫైలులో నాకు అర్థమైన భాష? నేను అర్థంచేసుకున్నంతవరకు ఫర్దర్ ప్రోబ్ అవసరమా కాదా అనే విషయంలో అభిప్రాయాలలో తేడా ఉండవచ్చు. పబ్లిక్ ఇంత క్రిటిసిజము ఈ విషయములో వచ్చింది కనుక దీని విషయం పూర్తిగా విచారణ జరిగి బాగారెడ్డిగారు సీన్ అని వ్రాసినా దానిలో ఆయనకు ఎంత వరకు సంబంధము ఉంది, రాంగ్ ఎలాట్‌మెంటులో ఆయనకు సంబంధం ఉందా లేదా అనేది - కమీషనర్‌కు సంబంధం ఉందా లేదా అనేది—నాగేశ్వరరావుగారికి సంబంధం ఉందా లేదా అనేది పిన్ పాయింటెడ్‌గా బియాండు డౌట్ ఎవరిది తప్పు అనే విషయము వివరంగా తెలియాలని, దీనికి బాధ్యులు ఎవరు అనేది క్లించ్ చేయాలని ఫర్దర్ ఎంక్వయిరీ చేయాలని, ఫర్దర్ ప్రోబ్ చేయాలని అడగడం జరిగింది.

శ్రీ ఎం. వెంకయ్యనాయుడు : ఎవరిని ?

How can A.C.B. enquiry be there against the Minister ?

SRI B. VENKATRAM : We have not interfered inspite of the fact that several members have raised several things, some

reasonable and some unreasonable. Let us complete our statement and if there should be a further clarification we will definitely here and the Hon Members should never interfere like this and it is not proper as good Legislators to behave like this. 1-20 p. m.

అధ్యక్షా, ఒకటేమాట చెబుతున్నాను. ఇప్పుడు ఓపిక పట్టాలి. దీనికి ఏదైనా గాని ఒకవేళ ఎవరైతే తప్పుచేశారో, వారు ప్రిలిమినరీ రిపోర్టు ఇచ్చినప్పుడు ప్రిలిమినరీ రిపోర్టులో ఇందులో ఏమైనా పొరపాటు జరిగినదా లేదా అనే విషయమే వస్తుంది. అసలు పొరబాటు జరగనేలేదు అంటే అసలు దానిగురించి ఆలోచించే ప్రశ్న ఉండదు? పొరబాటు జరిగినట్టుగా అనిపించినప్పుడు ఫరదరుగా ఎంక్వయిరీ చేస్తే, ఫరదరు ప్రోబు ఏదైనా, అసలు క్లించింగుప్రోబు తీసుకువస్తే, ఎవరు దీనికి బాధ్యులు అనేటటువంటిది నిర్ణయం అయితే వారిపైన తీసుకోవలసిన చర్యకూడా సరిఅయిన ఏర్పాటు జరుగుతుంది అనే ఉద్దేశంతో ఫరదరు ప్రోబు చేయమని చెప్పి అడగడం జరిగింది. ఏ ఎజన్సీని అయితే మనం మొట్టమొదట ప్రిలిమినరీ ఎంక్వయిరీ చేయమంటామో ఆ ఏజన్సీయే ఫరదరు ప్రోబు చేసిన తరువాత ఒకవేళ అది సరిగా జరగలేదు అనుకుంటే తరువాత చేయవలసిందేగాని అందుకు కంటిన్యుటీ అనేటటువంటిది మెంటెయిన్ చేయాలి. అందుకు ఎ.సి.బి.ని ఫరదరు ఎంక్వయిరీ చేయమని అనడం జరిగిందని మనవి చేస్తున్నాను. మరొక విషయంకూడా నేను మనవి చేస్తాను. బాగారెడ్డిగారు రాజీనామాచేసి ఉండవలసిందని అది ఇది అని చెప్పి మాట గౌరవసభ్యులు అన్నారు. బాగారెడ్డిగారు నాతో చెప్పినారు. I am prepared to resign అని చెప్పారు. నేను బాగారెడ్డిగారు రాజీనామా చేయవలసిన పరిస్థితి ఇప్పటికి కాగితాలమీద ఉన్నటువంటి దానినిబట్టి లేదు అని అక్కరలేదు ఫరదరు ఎంక్వయిరీ జరిగిన తరువాత ఒకవేళ కనుక అది నిర్ణయమయిన తరువాత అప్పుడు ఆలోచిద్దాముగాని ఇప్పుడు అక్కరలేదు అప్పటివరకు మీరు కంటిన్యూ కావచ్చును అని అన్న తరువాతనే నా రిక్వెస్టు పైననే ఆయన కంటిన్యూ అవుతున్నాడు అనేటటువంటి విషయంకూడా నేను మీకు మనవిచేస్తున్నాను. మరొక విషయం నేను విజ్ఞప్తి చేస్తున్నాను గౌరవ సభ్యులకు. ఈ విషయంలో ఏ విషయంకూడా దాచిపెట్టే అవసరం ప్రభుత్వానికి లేదు, లేదు, లేదు అనే మాట మనవిచేస్తున్నాను. ఈ నిమిషాన్ని నేను ఒకేఒక మాట చెబుతున్నాను. సుందరయ్యగారు ఒక సూచన చేశారు. ఈ ఫైలుని స్పీకరుగారికి ఇచ్చి వారిని చూడమని అనండి అని అన్నారు. నేను ఇంకో అడుగు ముందుకు పోతున్నాను, ఈ ఫైలు స్పీకరుగారి దగ్గర పెట్టడానికి సిద్ధముగా ఉంది ప్రభుత్వం. అంతేకాదు. అపోజిషన్ నాయకుల్ని, మా పార్టీకి సంబంధించిన చీఫ్ విప్ వీరంతాకూడా ఈ ఫైలు పరిశీలన చేయవచ్చు. ఆ తరువాత, ది కెన్, కం టు కన్‌క్లుజన్, ఈ ప్రభుత్వంలో ఎవరైనా ఎంత పెద్దవారు అయినా చిన్నవారుఅయినా

మా మంత్రివర్గంలో ఉండేవారుగాని మేముగాని ఎవరుగాని నాతో సహా అలాంటి ఏదైనా మేము తప్పు చేశాము అనేదానికి We are always subject to public scrutiny and we will not lag behind. For mere allegations and accusations we are not going to say that we are going to resign or anything. It should be proved. Let it be clinchingly proved and we are ready to take any action upon ourselves and we are subject to public scrutiny.

ఇది కావాలి అని అన్నప్పుడు నేను గౌరవసభ్యులు సుందరయ్యగారు చెప్పిన సూచన అంగీకరిస్తాను. ఈనాడు మా పార్టీలో ఉండే సభ్యులకు ఆలోచనలు ఉన్నాయి. మా పార్టీలో ఉన్న సభ్యులకుకూడా మేము సక్రమంగా ప్రభుత్వాన్ని నిర్వహిస్తున్నామా అనే ఉద్దేశం వారికి ఉంటుంది. మా పార్టీలో ఉన్న సభ్యులకుకూడా ఈ విషయాలు తెలుసుకోవాలని ఉంటుంది. క్రమశిక్షణకు బద్ధులు అయి ఉన్నారు కాబట్టి వారు ఉపన్యాసము చేయకపోయి ఉండవచ్చును. వీరికి అవకాశం ఉన్నది కాబట్టి వీరు ఆరోపణ చేయగలిగిఉండవచ్చును. కాని మా పార్టీ సభ్యులకుకూడా ఈ విషయం తెలపడం అవసరం కాబట్టి మా పార్టీకి సంబంధించి చీఫ్ విప్‌గారు మిగతా ఆపోజిషన్ పార్టీలో ఉండే లీడర్సు వారిముందు ఈ ఫైలు పెడతాము. మినిస్టరుగారు కూర్చుంటారు. నేను కూర్చుంటాను.

They can come to their conclusions but the enquiry will definitely be continued, because we want to come to certain conclusions. There is no question of this trying to shield anybody in this regard and we will never lag behind to maintain that honesty, sincerity and cleanliness of the Government.

( interruptions )

When I am going to keep the file and if there should be any questions, they can question only after they see the file where the Minister and myself also be present.

శ్రీ సి హెచ్. రాజేశ్వరరావు : ఈ సమస్యలు వారు అడుగు ముందుకు వేశారు. అడుగు ముందుకు వేసే శక్తి వారికి ఉన్నది. సంతోషం. నాకు అభ్యంతరంలేదు. ఫైలు చూడవలసినదే. ప్రతిపక్ష నాయకులు చీఫ్ విప్‌తో సహా చూడడానికి అవకాశం కలిగించిన ప్రభుత్వ నిర్ణయానికి హర్షిస్తున్నాను, నాకు అభ్యంతరములేదు. అయితే ఈ సమస్య ఆవిధంగా పొడుగించుకుంటూ, దాటవేసుకుంటూ పోవడంకాదు. ప్రతిపక్ష నాయకులు చూసిన తరువాత ఏమిటి ? నిర్ణయించేది ఎవ్వరు ? మీరు ఏమో ఎంక్వయిరీ కమిటీ వేస్తారా ? మాకు ఏమీ అధికారం లేదుకదా. దీనికి అంతం ఏవిధంగా చేస్తారు ?

SRI B. VENKATRAM: So far as that aspect is concerned first of all let them see the file. We will certainly state to this hon'ble House as to what action we would like to take. I hope there will be no further discussion in this matter, I hope that the hon'ble Members on the Opposite side will appreciate. 1-30 p. m.

SRI V. SHOBHANADREESWARA RAO: Before placing the we want certain information to be provided along with that file. 1) The Minister for Industries told that they have not reallotted the cement alloted to Irrigation and Power Department That was his reply. The information to be submitted to you is what is the total quantity of cement? It is quite relevent. We would like to know this information. What is the quantity utilised and what is done to the remaining balance. We want that information.

SRI B. VENKATRAM: The file which will be submitted will be relating to only the particular socalled scandal as alleged and nothing else, nothing more and everything about it.

SRI V. SHOBHANADREESWARA RAO: That is why I am seeking this clarification Now the Chief Minister is going back stating that they will not provide the information. If they provide the information as to what they have done with the cement allotted to Irrigation and Power Department.

SRI B. VENKATRAM: That is not proper. I would like to inform my hon'ble friend that there is a mike and let him not exert himself. It will not be good for health. I would like to tell him that there is no attempt on the part of the Government to tell him that there is no attempt on the part of the Government to conceal anything. He can ask them. If the information is not redy, it will be certainly given, because we are always subject for public scrutiny. There is no att mpt to conceal anything here. We want you to ask the questions. We want the public scrutiny of the people and as such we are allowing and I hope the hon'ble member will appreciate.

SRI S. JAIPAL REDDY: Both the minister and the Chief Minister have glossed over many points which I have referred. I have referred to G. O. Rt. 1244. He has not answered.

MR. DEPUTY SPEAKER: There will be a thorough probe

MR. M. VENKAIAH NAIDU: We have seen the list also, Without accepting for an enquiry what is that they want to show to us. What is this assurance? What assurance he has given? It has already come in the Press. When we demanded for a House Committee there is no reply.

శ్రీ పి. సుందరయ్య: మేము అడిగిందేమిటంటే దీనిలో ఏమి జరిగినదో ఆ వివరాలన్నీ ప్రజలకు నచ్చచెప్పడానికి హవుస్ కమిటీ వేయమనడం జరిగింది. ముఖ్యమంత్రిగారు. బాగారెడ్డిగారు ఆ కన్సరెన్స్ ఫైలు పెడతామని, అంగీకరించి ఆ ఫైలులో దీనికి సంబంధించిన విషయాలు యేమి కావాలో తమ ఆఫీసర్సునుంచి ఇస్తా

మని అన్నారు. ఆ విధంగా గవర్నమెంటు ముందుకు వచ్చినప్పుడు అంతకన్నా యేమి కావాలి. ఇటువంటి సాంప్రదాయం ముందు ముందుకూడా ఉంటే బాగుంటుందని మనవిచేస్తున్నాను.

( interruptions )

SRI M. VENKAIAH NAIDU : Sir, we reiterate our demand for a House Committee.

(INTERRUPTIONS) ... (BELL)

SRI M. VENKAIAH NAIDU : I have got every right as far as I am concerned to ask for a House Committee.

The papers which will be shown to us–they have already supplied to the press and came in the Press. It is not out of charity or mercy of the Chief Minister.

(INTERRUPTIONS)

MR. DY. SPEAKER : Please resume your seats. Now there is a message.

## MESSAGE FROM THE CHAIRMAN LEGSILATIVE COUNCIL

Mr. Deputy speaker: I have reecived the following message from the Chairman Legislative Council.

"In accordance with Rule 147 of the Rules of procedure and Conduct of Business in the Andhra Pradesh Legislative Council, I transmit a copy of the Andhra Pradesh Panchayat Samithis and Zilla Parishads (Amendment) Bill, 1982 (L. A. Bill of 1982) as passed and agreed to by the Legislative Council on the 19th March 1982 without any amendment and signed by me."

Yours faithfully,

Sd/– SYED. MUKASSIR SHAH
Chairman, Andhra Pradesh Legislative Council.

## ANNOUNCEMENT

re–cut motions

MR. DY. SPEAKER : I am to the House that the c motions for the Budget for 1982–83 (Vote on Account) will received upto 5–00 p.m., on Monday, the 22nd March 1982.

Now, the House stands adjounned to meet at 8–30 a. n on Monday the 22nd March 1982.

(The House than adjourned to meet again at 8–30 a. n on Monday the 22nd March 1982).